
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

27-10-78
75 పైసలు




ఉచితం
జెంటీల్ సబ్బులు
ఎలక్ట్రిక్ టాల్క్‌లతో పాటు
రెగ్యులర్ సైజు
జెంటీల్ సౌందర్యపు సబ్బు,
400 గ్రాముల
ఎలక్ట్రిక్ టాల్క్‌తో
MAX FACTOR
ELECTRIQUE
Talc
genteel
మిని
జెంటీల్ సౌందర్యపు సబ్బు,
100 గ్రాముల
ఎలక్ట్రిక్ టాల్క్‌తో
MAX FACTOR
ELECTRIQUE
Talc
genteel
జగత్ ప్రసిద్ధమైన సౌందర్య సాధనల నిర్మాతలు మాక్స్ ఫాక్టర్ వారి కానుక!

ఉత్తరాలు

ముఖచిత్రం

"శ్రీవిద్య" ముఖచిత్రంతో వెలువడిన "పత్రిక" సర్వాంగ సుందరంగా తయారై మా చేతికందినది. పత్రిక కవర్ పేజి అత్యంతా కర్షణీయంగా, స్వచ్ఛంగా ముద్రించబడుతోంది. ఏ పత్రికా చేయలేని ఈ సాహసాన్ని, మీరు ప్రతీ పత్రికలోను స్వచ్ఛమైన కవర్ ప్రింటింగ్‌తో మాకు అందిస్తున్నారు. ఇకపోతే

కథలు ఫర్వాలేదు. సినీ పేజీలలో "అనవసరమైన సొద" ఎక్కువైపోతోంది.

పెన్మెత్స సూరిబాబు, జంపన రవివర్మ, ఇందుకూరి సుబ్బరాజు, బి. మాధవ్, శ్రీను, కృష్ణ. (హైదరాబాద్)



"ఆంధ్ర సచిత్ర వారపత్రిక" చదివే పాఠకులలో నేనూ ఒకడ్ని. 13-10-78 "శ్రీవిద్య" నీలిమేఘాల వంటి అట్టపై నల్లని కురుల సవరించుకొని, తామరరేకులవంటి కనుబొమ్మలపై నా చూపు ఎంతగా ఆకర్షించిందో. ఇలాంటి ముఖచిత్రం ప్రచురించిన మీకు నా ధన్యవాదాలు।

ఎల్. రఘునాథ్, ఎల్.వి. రాము, కె. రఘునాధరెడ్డి. (బొమ్మిరెడ్డిపల్లి)

గాలిగుమ్మటం

ఈ వారం 6-10-78 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో జయసుధ, కృష్ణంరాజుల ముఖచిత్రం చాల అందంగా ఉన్నది. డిమెన్‌గారి లోకంపోకడ చాల బాగున్నది. గాలిగుమ్మటంలో సాహసయాత్ర బాగానే ఉన్నది. ప్రతిసారి ఇలానూతన విషయాలు పత్రికలో ప్రచురించవలసినదిగా కోరుచున్నాను. నూతన రచయితలను ప్రోత్సహిస్తున్నందుకు మిమ్మల్ని అభినందించుచున్నాను.

ఈదర సదాశివచౌదరి [తెనాలి]

కథలు

ఈ వారం ప్రచురించిన రెండుకథలు చాల బాగున్నాయి. "కొసమెరుపు" ఊహించని మలుపు తిరిగి ముగింపు ఎవరిని కష్టపెట్టకుండ సాగిపోయింది. "ఎలక్షన్లొస్తున్నాయి" కథ మొదటి ఊపులో ఊగిపోయి ముగింపు చదివేసరికి ఒక్కే నవ్వొచ్చింది.

సినిమా విశేషాలు, జి.వి.జి. పేజిబాగున్నాయి.

బెలూన్ గురించి వ్రాసిన వ్యాసంబాగుంది. సీరియల్ రాగద్వేషాలు ఇంటరెస్టింగ్‌గా సాగుతోంది. మీరు పత్రికలో మూడు కథలు ప్రచురించాలని విజ్ఞప్తి చేయుచున్నాము. నేడు ఏమైన ఆంధ్రుల పత్రికలకు అగ్ర తాంబులం దేనికివ్వాలయ్యా అని అడిగితే "ఆంధ్రపత్రిక"కే అని ఘంటా పథంగా చెబుతాం. వాస్తవం అంతేకదా।

కొమ్మూరి శివనాగేశ్వరరావు, కొమ్మూరి పద్మలత. [గుంటూరు-2.]

ఆదాచేసి ఆదాయం పొందండి!

మీకునచ్చే పథకములు

మంచి వడ్డీ,
బహుమతులు
పొందే అవకాశం.

ఉచిత
బహుమతులు
పొందే అవకాశం.

నేడే మీసమీపములో గల బ్రాంచీలందు
సంప్రదించండి!

ఆంధ్రప్రదేశ్ సేవింగ్ & ఫైనాన్స్

రాజమండ్రి - 533101.

ఫోన్: 4411. పి.బి.నెం. 47. గ్రాము: సేవింగ్.

రీజినల్ ఆఫీసులు:- స్టేషన్ రోడ్, నాంపల్లి. హైదరాబాద్.
రాఘువయ్య పార్కు ఎదురుగా. విజయవాడ

బ్రాంచీలు:-
కడప, కర్నూలు, అనంతపురం, ఖమ్మం, కాకినాడ, పాలకొల్లు
భీమవరం, కొత్తగూడెం, నల్లగొండ, కేసవరం, అనకాపల్లి, ఆదోని, రాజంపేట,
విజయవాడ, సికింద్రాబాద్, కోయిలకుంట్ల, మండపేట. నూజివీడు,
గుంటూరు. తిరుపతి, పెద్దాపురం. గిద్దలూరు, నందలూరు, మదనపల్లి,
దరువరం. ఏలూరు. కొయ్యలగూడెం, చిత్తూరు, బూర్గంపాడు.

ANU

పై వారమే!

దీపావళి ప్రత్యేక సంచిక!

ఉత్తరాలు

సినిమా

ఇటీవల పత్రికల్లో సినిమా నటి శ్రీమతి జమున చేసే ప్రకటనలను చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడంలేదు. ఎందుకంటే ఈ నటీమణికి "అమ్మ" పాత్రలు చేయడం ఇష్టంలేదట. ఇంకా గ్లామరస్ పాత్రలే ధరిస్తాననడం హాస్యాస్పదం. ఏం, అంజలీదేవి, సావిత్రిగార్ల కన్నా గొప్ప నటా? అసలు 45 ఏళ్ళ పై బడ్డ ఒక స్త్రీ నిజ జీవితంలో ఏ పాత్రకు సరిపోతుంది? అంతగా ఆవిడకి అమ్మ పాత్రలను ధరించడానికి ఇష్టంలేకపోతే పరిశ్రమకు గుడ్‌బై చెప్పొచ్చుగా! అసలు మన తెలుగు పరిశ్రమలో ముసలి హీరోలు చేసే సరసాలే చూడలేక పోతున్నాం. అది చాలదన్నట్లు ఇప్పుడీ పడదాక గోల.

పి. లింగయ్య, మునిరాబాద్ (రాయచూర్)

సామాన్యుని సణుగుడు

6-10-78 పత్రికలో "సామాన్యుని సణుగుడు" హైలైట్. నిజంగా వీరాజీగారు చెప్పినట్లు విద్యార్థులు రాజకీయ విషయాలలో దూరి, కులమత వైషమ్యాలకు లోనై, ప్రశాంతవాతావరణంలో సడువవలసిన వారు ఒక "సమిధ"గా మారి బలై పోతున్నారు. ఈ నిరంతర సమరంలో సామాన్యుని చదువులు కొండెక్కినట్టే. వాళ్ళపైనే ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల గతేమిటి. విద్యాలయాలలో మార్పు విద్యా విధానంలో మార్పు తప్పక రావాలి. అది వచ్చిననాడే అందరికీ మంచిది. ఈ పత్రికలో 'కొసమెరుపు' చిన్న కథయినా చక్కగావుంది. ఉద్యోగంకోసం సూర్యకుమారి, రాంబాబుల వంటి యువతీ యువకులు ఎన్ని పాట్లు పడుతున్నదీ, జీవితాంతము ఇంటర్వ్యూలకి వెళ్ళడంలోనే సరిపోయినవారు నిజ జీవితంలో చాల మంది వున్నారు. అసలు "ఇంటర్వ్యూ"ల పద్ధతి, అందులో రిజర్వేషన్సు మారితేగాని నిరుద్యోగ సమస్య తీరదు.

పై. లక్ష్మి (విజయవాడ)

సీరియల్

6-10-78 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కృష్ణంరాజు, జయసుధ - ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా బాగుంది. రాగద్వేషాలు సీరియల్ చాలా బాగుంది. కార్టూన్స్ కడుపుబ్బ నవ్విస్తున్నవి. కథల్లో ఎలక్షన్లొస్తున్నయ్ కథ చాలా బాగుంది.

రుద్రారం నరసింహాచారి [కోసిగి]

కథలు

నటి "శ్రీవిద్య" ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక చాలా హైలైట్. కథలు "దగుల్బాజీ", "ఆమెకథ", "సేల్స్‌మేన్" చాలా బాగున్నాయి. కార్టూన్లు చాల తక్కువ వస్తున్నాయి. ఎక్కువగా వేస్తారని ఆశిస్తున్నాను.

బి. కృష్ణమూర్తి, (ఏటికొప్పాక)


* * *

ఈ వారం పత్రికలో ప్రచురితమైన రెండు కథలూ చాలా బాగున్నాయి. ముఖ్యంగా ప్రతాప రవిశంకర్‌గారి "కొసమెరుపు" వాస్తవానికి చాల దగ్గరగా ఉంది.

లోకంపోకడ-ఊమెన్‌గారి కార్టూన్లు చూడగానే రాజకీయపు వ్యంగ్యాలన్నీ అర్థమైపోతున్నాయి.

"సైన్సులో సరదాలు" చాల విజ్ఞానదాయకంగా ఉంది, అయితే "ఈనాటి వనితాలోకం" లేకపోవడం తీరని లోటుగా కన్పించింది.

కుల్‌సుమ్‌బీ, సాధక్‌బీ, నూర్జహాన్ బేగమ్, ముంతాజ్, [అనంతపురం] ●



నెల్లూరులో జరిగిన అక్కినేని అభ్యుదయ సందర్భంగా సినీ సంగీత దర్శకుడు శ్రీ విజయా కృష్ణమూర్తిని సన్మానిస్తున్న నెల్లూరు అధ్యక్షుడు సుందరం మిట్టి.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 27-10-'78
కాళయుక్తినామ సం. ఆశ్వయుజ బ. ఏకాదశి
సంపుటము 72 : సంచిక 7
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

'కుమారరాజా'లో జయప్రద

సీరియల్

రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

18

శ్రీలత- శ్రీకర్ - ఇందిర - కలిసి చాలా సేపు చర్చించిన మీదట ఒక నిర్ణయానికి వచ్చారు. ఇందిర కంప్యూటర్ కోర్సులో చేరి- ఆ తరువాత నెమ్మదిగా ఉద్యోగంలో చేరేటట్టుగా అనుకున్నారు.

"అంతదాకా నేను మీకు భారంగా ఉండక తప్పదు" అంది ఇందిర నవ్వుతూ.

ముఖం కళ తప్పింది. ఉత్సాహమే లేదు. కళ్ళు గుంటలు పడ్డాయి. చాలా చిక్కి కృశించిపోయింది.

ఆమె గుండెలోని మంట చల్లారితేగాని ఆమె మళ్ళీ మామూలు మనిషి కాలేదని తెలుసు శ్రీకర్- శ్రీలతలకి. ఆ మంటని చల్లార్చడానికే శతవిధాల ప్రయత్నిస్తున్నారు వాళ్ళు!

"నేను పడుతున్న బాధకి రెట్టింపు బాధ ఆ దుర్మార్గుడు అనుభవించాలి. అప్పుడే- అప్పుడే నా కసి తీరేది. అంతదాకా నా మండే గుండెకి శాంతిలేదు. ప్రయత్నాలు వృథా లతా. నేనసలు మర్చిపోయే ప్రయత్నమే చెయ్యలేను... నా అవమానాగ్ని నన్నెంతగా దహిస్తోందో నీకు తెలీదు" అంటుంది శ్రీలతతో ఇందిర.

అప్పటికి టాపిక్ మార్చడం తప్ప ఏమీ చెయ్యలేకపోతున్నారు వాళ్ళు కూడా!

ఇప్పుడు "నేను మీకు భారం" అన్న ఇందిర మాటలకి—

"చూడు ఇందిరా. నువ్విట్లాంటి మాటలు మాట్లాడితే... మేము ఎంత బాధ పడతామో నీకు తెలీదూ? నువ్వు మాకు భారమేమిటి?..." అంది శ్రీలత.

ఇందిర వాళ్ళింటికి వచ్చి పదిహేను రోజులవుతోంది. ఇందిరకి వాళ్ళతోనూ —

(గత సంచిక తరువాయి)

వాళ్ళకి ఇందిరతోనూ బాగా చనువు ఏర్పడింది. మన్నింపులు మానేశారు.

ఇందిర మనసుని ఎంతో కుదుటపరుచుకుని ఆరోజే తండ్రికి ఉత్తరం రాసింది. లేకపోతే తండ్రి కంగారుపడతాడని!

తను క్షేమంగా వున్నట్లు తాను వేరే ఇల్లు మారడం వల్ల అడ్రసు మారినట్లు రాసింది. శ్రీకర్ అడ్రసు ఇస్తూ రాసింది ఉత్తరం. తండ్రికి అట్లా ఉత్తరం రాస్తుంటే ఆపుకోలేని ఏడుపు వచ్చింది ఇందిరకి. బల్లమీద తల ఆనించి వెక్కి వెక్కి ఏడిచింది. "నాన్నా నీ కూతురు దౌర్భాగ్యురాలు నాన్నా! నువ్వనుకుంటున్నట్లు భర్త అనురాగ డోలికల్లో ఊగడంలేదు — శాంతి సౌభాగ్యాలతో తుల తూగడంలేదు— నిలువ నీడ లేక, పరాయి పంచన తలదాచుకుంటోంది"

"ఏమిటిది ఇందూ? ఎందుకీ ఏడుపు? నాన్నకంతా రాసేయలేదు కదా?" శ్రీలత కంగారు పడింది.

"లేదమ్మా. రాస్తే నాకీ బాధ వుండేది కాదు. మొదటిసారిగా నాన్న దగ్గిర నా విషయాన్ని దాచాల్సి వచ్చినందుకు బాధ పడుతున్నాను లతా..."

"పోనీ రాసేస్తావా? నీ బాధ కొంతయినా తగ్గుతుందేమో? ఎప్పటికయినా తెలియాల్సిందే గదా? ఎన్నాళ్ళని

జరిగినకథ 12: లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు యిచ్చుటకు ఆమె అత్త మామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కల్గిస్తుంది. హనుమంతరావుగారు ఇందిరకి వేరే సంబంధాలు చూస్తుంటారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకు ఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు. కాపురానికి కావలసిన అన్ని వస్తువులూ ఇచ్చి, ఇందిరను అత్తవారింటికి పంపుతారు. దురదృష్టవశాత్తు తుఫాను భీభత్సంలో తల్లిదండ్రులను కోల్పోయిన అల్లుడ్నీ, కూతుర్నీ తనింటికి తెస్తారు రావుగారు. ఇందిర తండ్రిని ఒంటరిగా వదిలివేసి ఆనంద్‌తో అమెరికా వెళ్ళిపోతుంది. 'నాన్సీ' స్నేహితుని భార్య అని చెప్పి యిందిరను ఆమె యింటికి చేరుస్తాడు. నాన్సీ, ఆనంద్‌ల ప్రవర్తనను ఏవగించుకున్న ఇందిర, వేరే ఇల్లు చూపమని శ్రీకర్‌ని అర్థిస్తుంది. నాన్సీ తన భార్యేనని, ఇందిర ఆమెకు ఊడిగం చేయక తప్పదని చెప్పిన ఆనంద్‌ను ద్వేషించి బయటికివచ్చేస్తుంది ఇందిర. శ్రీకర్—ఇంటికి వచ్చిన ఇందిరకు, శ్రీలతతో తనకు ఎలా వివాహం జరిగిందీ వివరిస్తుంటాడు. అమెరికాలోని ఒక వ్యక్తి శ్రీలతను ప్రకటనద్వారా వివాహమాడి ఎట్లా మోసం చేసింది శ్రీకర్ ఇందిరకు చెప్తాడు.

దాస్తాం? చెప్పేది ఇప్పుడే చెబితే..." శ్రీలత మాట పూర్తి కాకుండానే కంగారు పడింది ఇందిర.

"వద్దు లతా వద్దు — నాన్న అసలే హార్టు పేషెంట్! ఆయనకీ విషయం అకస్మాత్తుగా తెలిస్తే... నేను ... నేను... దిక్కులేని దాన్నయిపోతాను..."

కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ అంది ఇందిర. శ్రీలతకి కూడా కళ్ళనీళ్ళు వచ్చేశాయి.

"ఆయన్ని కొన్నాళ్ళయినా నేను సుఖ పడుతున్నాననే భ్రమలో బతకనీ! నేనందుకే వెంటనే ఇండియా వెళ్ళిపోలేదు. నీకు తెలీదు లతా — మా నాన్నకి నేనే ప్రాణం — నేనే సర్వస్వం — నాకేదయినా అయితే ఆయన జీవించరు...కొన్నాళ్ళయ్యాక నేనే స్వయంగా వెళ్ళి — ఆయనకి నెమ్మదిగా తెలియజేస్తాను —"

కిటికీలోంచి బయటికి చూస్తూ అంది — నెమ్మదిగా ఇందిర.

అంతలో శ్రీకర్ వచ్చాడు.

"చూడు ... శ్రీకర్, ఆనంద్‌కి బుద్ధి చెప్పే ఉపాయం ఆలోచించావా?" వెనక్కి తిరిగి హఠాత్తుగా అడిగింది ఇందిర. రోజూ ఆ ప్రశ్న వేస్తూనే వుంటుంది ఇందిర — శ్రీకర్ని!

"చూడు ఇందిరా! మనం ఏంచేసినా — ఏం చెప్పినా ఆనంద్ లాంటి వాళ్ళకి బుద్ధి రాదు. అంతమాత్రాన జీవితాంతం అలాగే ఆటలాడుతూ కూడా ఉండలేడు. ఎప్పుడో ఒకప్పుడు వీటన్నిటి ఫలితం అనుభవించే తీరుతాడు. భగవంతుడే అట్లాంటి వాళ్ళకు తగినపాఠం నేర్పిస్తాడు" రోజూ చెప్పే జవాబే ఇప్పుడూ చెప్పాడు శ్రీకర్.

ఇందిర కంప్యూటర్ కోర్సులో చేరింది. వెళ్తూ వస్తూ వుంది. మనసుకి కాస్త తెరిపిగా ఉన్నట్లుంది!

ఆ రోజు ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళాలని తయారయింది. బయటకు వచ్చాక ఎందుకో కళ్ళు తిరిగాయి. గబగబా లోపలికి వచ్చి స్తంభం పట్టేసే నీరసం ఆవహించి కింద పడిపోయింది.

శ్రీలత లోపల్నుంచి పరుగెత్తుకుని వచ్చే సరికే ఆమెకి స్పృహ తప్పిపోయింది. నుదురు చిట్లి రక్తం కారుతోంది. ఏమీ

తోచలేదు శ్రీలతకి. కంగారేసింది. వెంటనే వెళ్ళి శ్రీకర్‌కి ఫోన్ చేసింది. అతడు కూడా అప్పుడే ఆఫీసుకి వెళ్ళాడు! 'ఇప్పుడే వస్తున్నాను' అని చెప్పాడు.

ఈలోపల మొహం మీద నీళ్ళు చల్లి ఆమెకు స్పృహ తెప్పించడానికి ప్రయత్నాలు చెయ్యసాగింది శ్రీలత.

ఇంతలో శ్రీకర్ డాక్టర్ని వెంట బెట్టుకుని వచ్చాడు. ఇందిరని మంచం మీదకు చేర్చారు.

డాక్టర్ ఏదో ఇంజక్షన్ చేసి— పది నిమిషాలు అక్కడే వెయిట్ చేసింది. ఆ డాక్టరు ఇండియన్ డాక్టరు. శ్రీకర్‌కి బాగా తెలిసినావిడ.

ఇందిరకి స్పృహ వచ్చింది.

ఆవిడ పరీక్ష చేసి "షి ఈజ్ కారీయింగ్" అని చెప్పింది. "చాలా వీక్‌గా వుంది. ఒక నెల రోజులు చాలా జాగ్రత్తగా వుండాలి. కొన్ని ఇంజక్షన్లు తీసుకోవాలి, ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా గర్భం పోవచ్చు. టానిక్స్ కొన్ని తీసుకోవాలి. పళ్ళూ అవీ బాగా తినాలి. మనసుకి కూడా విశ్రాంతి కావాలి" అని చెప్పింది.

శ్రీకర్— శ్రీలత అట్లాగే నిల్చుండి పోయారు.

ఇందిర ఏడవడం మొదలు పెట్టింది— పిచ్చి పట్టిన దానిలా పెద్దగా!

"వద్దు నాకీ గర్భం వద్దు. తీసేయండి డాక్టర్! వీల్లేదు— ఆ దుర్మార్గుడి బీజం నాలో పెరగడానికి వీలు లేదు. నేను భరించలేను—ఆ ఊహే భరించలేను. ఇంక—ఇంక అతడికీ—నాకూ—ఏ సంబంధంలేదు! ఈ బంధం అసలు వద్దు. డాక్టర్— ప్లీజ్ — డాక్టర్—నన్ను అర్థం చేసుకోండి! నాకు అబార్షన్ కావడానికి మందులు ఇవ్వండి — ఇంజక్షన్ చెయ్యండి—" అంటూ డాక్టర్ రెండు చేతులూ పట్టుకుని వెక్కి వెక్కి ఏడిచింది ఇందిర.

డాక్టరు ఆమెను ఓదారుస్తూనే— ధైర్యం చెబుతూనే నిద్రకి ఇంజక్షన్ ఇచ్చింది.

నిద్ర పట్టేదాకా అక్కడేవుండి కబుర్లు చెప్పింది!

ఇందిర నిద్రపోయాక— ఆమె కథంతా పూర్తిగా చెప్పాడు శ్రీకర్ ఆమెకి!

విన్న ఆమెకి కూడా ఇందిర మీద చాలా జాలికలిగింది.

అయోమయంగా ఇందిర దగ్గిర కూచున్న శ్రీలతతో డాక్టర్ చెప్పింది— "మీరు ఈమెని కంటికి రెప్పలాగా చూసుకోవాలి. ఇప్పుడీమె చాలా నీరసంగా వుంది. ఏబార్షన్ జరిగినా ప్రమాదమే — తట్టుకోలేదు. గర్భాన్ని నిలపడానికి మన ప్రయత్నం మనం చేద్దాం. ఆ పైన భగవంతుడి దయ —" అని! తలవూపింది శ్రీలత.


డాక్టర్ శ్రీకర్‌తో చెప్పి వెళ్ళిపోయింది.

"మాశారా — దేవుడు ఏట్లా చేశాడో? ఆమె బతుకు ఆమె బతకడానికి వీల్లేకుండా ఈ బంధాన్ని తగిలించాడు. పాపం — కష్టాలన్నీ కలిసి వస్తాయంటారు — ఇదే కాబోలు! ఈ గర్భం లేకుండా వుంటే ఆ విషయాన్ని ఎప్పటికయినా మర్చిపోవడానికి — అవకాశం వుండేది — ఆమెకి! ఇప్పుడు అనుక్షణం — ఆ బిడ్డని చూసినప్పుడల్లా — ఆనంద్ ఆమెకు గుర్తుకు రాకమానడు. ఏమిటో — విధి లిఖితం—" అంది నిట్టూరుస్తూ శ్రీలత.

"ఏమో దేవుడన్నీ మన మేలుకే చేస్తాడంటారు. బిడ్డని చూసి తన దుఃఖాన్ని మర్చిపోవచ్చునేమో ఇందిర? ఇదీ మన మంచికే నేమో ...!" అన్నాడు శ్రీకర్.

* * *

మూడు రోజులు నిద్రాహారాలు మాని



రాగద్వేషాలు

ఏడుస్తూ కూచుంది ఇందిర. ఆమె నోట ఇవే మాటలు– "నాకు వద్దు ఈ గర్భం– ఆనంద్ నీడ కూడా నేను భరించలేను. ఆ ద్రోహుడి మొలక– అతడి ప్రతిబింబం నాలో పెరగడాన్ని నేను సహించలేను. ఈ కడుపులోని వెధవ మరో ఆడదాని బతుకుని అధ్వాన్నం చేస్తాడు– నాశనం చేస్తాడు. దానికి నేను కారకురాల్ని కావడం మహా పాపం– నాకు కడుపు పోవాలి. నేను చచ్చిపోయినా సరే. నాకు అబార్షన్ కావాలి... అంతే!" ఈ మాట లంటూ నే ఏడుస్తూ వుంటోంది ఇందిర! కళ్ళూ- మొహం వాచి పోయాయి!

ఎన్ని విధాలుగానో నచ్చ చెప్తున్నారు శ్రీలత- శ్రీకర్ లు. "నీకు కాస్త బలం చేకూరాక అట్లాగే అబార్షన్ చేయించుకుందువుగానిలే! ఇప్పుడు చెయ్యకూడదట. అది నీకు మంచిది కాదుట. మీ నాన్నకోసం నువ్వు జీవించి వుండద్దూ? ఒక నెలయ్యాక ఆసంగతి ఆలోచిద్దాం. ముందు నువ్వు బాగా భోజనంచేసి మంచి విశ్రాంతి తీసుకోవాలి. దేన్ని గురించీ ఆలోచించకూడదు తెలిసిందా?"

"నేను భోజనం చెయ్యను. నా కడుపులోని వాడికి ఆహారాన్ని ఇవ్వడం నాకు ఇష్టంలేదు" మూర్ఖంగా, మొండిగా తయారయింది ఇందిర! ఆమెలో యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం కూడా పోయింది!

ఆమెను బలవంతం చేసి– రెండు ముద్ద లన్నం తినిపించేటప్పటికే ఎంతో కష్టం అనిపించేది వాళ్ళకి!

* * *

రోజులు గడుస్తున్న కొద్దీ పిచ్చిదానిలాగా తయారవుతోంది ఇందిర! అసలు ఎవ్వరితోనూ మాట్లాడడం మానేసింది. ఎప్పుడూ ఏడుస్తూనే వుండేది! గర్భం పోగొట్టుకోడానికి ఎన్నో ప్రయత్నాలు చేసింది. ఎన్నో మందులు మింగింది. ఎన్నో అవపథ్యాలు చేసింది. కానీ-విధి వైచిత్ర్యం గర్భం పోనేలేదు. పైగా నేవిళ్ళు, వాటితోబాటు జ్వరం కూడా వచ్చాయి. మానసికంగా – శారీరకంగా చిత్రహింసను పొందుతోంది ఇందిర. చాలా బలహీనంగా తయారయింది. ఒకప్పుడు ఛెంగున దూకుతూ – చలాకీగా – అల్లరిగా – చిలిపిగా, సౌందర్యఖనిలాగా తిరిగిన ఇందిర– ఇప్పుడు అతి దీనంగా–సర్వం కోల్పోయి– జీవితమంటే ఆసక్తి లేకుండా – కళ్ళల్లో ప్రాణాలతో – బతుకుతోంది! ఎందుకు బతుకుతోందో కూడా తెలియకుండా పోయింది.

ఈ మధ్య చెదరకుండా ఆమెని అంటి పెట్టుకున్న గాంభీర్యం ఇప్పుడు మచ్చుకైనా లేదు! వంటి రంగు బాగా తగ్గింది! చిక్కిపోయి ఎముకల గూడులాగా వుంది! ఒక రకమైన అచేతనావస్థలోకి జారి పోయింది! పదిమాటలకు ఒక సమాధానం చెప్తుంది. కానీ కోర్సుకి వెళ్ళడం మాత్రం మానలేదు.

శ్రీలత – శ్రీకర్ ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు ఇందిరని.

ఒకనాడు ఎందుకో హఠాత్తుగా ఇందిర అంది– "అత్తా–నేను వేరే ఇంట్లో ఉంటాను నాకో ఇల్లు చూడమను శ్రీకర్ని. ఇంకా ఎన్నాళ్ళుండను – ఇక్కడ? ఒక రూమైనా సరే నాకోసం చూసి పెట్టమను. ఇప్పటికే మీకు చాలా శ్రమకలిగించాను... "

ఇంకేదో అనబోతున్న ఇందిర నోటిని మృదువుగా చేత్తోమూస్తూ మందలించింది శ్రీలత.

"ఇందూ – ఈవిషయంలో మాత్రం నేను నీమాట వినను. నువ్వు మాదగ్గరుండి తీరాల్సిందే. నువ్వు మాకేవిధంగానూ బరువు కాదు నువ్వు మాత్రం వేరే ఉండడానికి వీలు లేదు. అందులో ఇప్పుడు హమేషా నీవెంట ఎవరో ఒకరు ఉండాల్సిందే! నువ్వు వట్టి మనిషివి కూడా కాదు ... ఎప్పుడేమవసర మొస్తుందో? ... అదీగాక నువ్వు భోజనం విషయంలో ఇంకా చిన్న పిల్లలి తంతే... నోట్లో పెడితేనేగాని తినవాయె... !"

ఆప్యాయంగా నవ్వింది.

కన్నీళ్ళు జలజలా రాలాయి ఇందిరకి!


ఒకసారి ఏవిధంగానయినా దెబ్బతిన్న మనసు–చిన్నవిషయాలకే ఆర్ద్రమవుతుంది!

ఆ మనిషికి కన్నీరు ఇట్టే వస్తుంది – కళ్ళల్లోకి! ఏడవడమంటే అసహ్యమున్న ఇందిర ఇప్పుడు – మాటి మాటికీ కన్నీరు నింపుతోంది!

తరువాత ఎన్నిసార్లు ఆ ప్రసక్తి తెచ్చినా దటవేసేవారు మాటని శ్రీలత– శ్రీకర్ లు.

శ్రీలత, శ్రీకర్ ఆదేశానుసారం– ప్రతి రోజూ ఇందిరతో కాసేపు మాట్లాడి పుట్టబోయే పాపమీద క్రమక్రమాలుగా ఆసక్తిని కలిగిస్తోంది.

పాప పుడితే వుండే మనశ్శాంతిని వర్ణిస్తోంది. "మీ నాన్నగారు కూడా ఆనంద్ ఇన్నింత మోసం చేశాడని విని విచారిస్తారు. ఆ దెబ్బకి తట్టుకోలేక పోతారు. కానీ– చూడు– మనవణ్ని చూసి ఆ బాధని నెమ్మదిగా మర్చిపోవచ్చు. మీకు భవిష్యత్తులో వాడు– ఆశ, ఆసరా అవుతాడు. మీ నాన్నగారు నీమీద ఆశతో బతకడం లేదూ! అట్లాగే నువ్వు వాడిమీద ఆశతో బతకమ్మ.



అదిగాక వాడు మీ నాన్నగారి అడుగుజాడల్లో నీ పెంపకంలో ఆనంద్‌లాగా కానేకాడు. మంచి ఆదర్శ పురుషుడవుతాడు. ధైర్యం తెచ్చుకో. వాడికి జన్మనియ్యి. వాడు ఆనంద్ బీజం అనే మాట మరిచిపో. రావుగారి మనవడు. ఇందిర కొడుకు... అంతే! అదే జ్ఞాపకం వుంచుకో. వాడు భగవంతుడు నీ కిచ్చిన వరం... ఒకవేళ పుట్టబోయేది అమ్మాయే అయినా ఫరవాలేదు..." ఇట్లా మాట్లాడేది వీలు దొరికినప్పుడల్లా. డాక్టర్ చేతగూడా చెప్పించేది.

ఇవన్నీ వింటూ మౌనంగా వుండిపోయేది

ఇందిర. ఆమెలో ఎక్కడో మనసు మూల మూలల్లో ఆశాలేశం కదలాడేది!

19

"ఇందూ — నీకోమాట చెప్పనా ? మనశ్శాంతి కో ఉపాయం చెప్తాను. నెమ్మదిగా నీ మనసు భగవంతుడి మీద లగ్నం చెయ్యి. రోజుకి పది నిమిషాలు నిర్మలమైన మనసుతో ఆ దేవుని ధ్యానించు. కొంత మనసుకి ఊరటగా ఉండవచ్చు —"

ఒకరోజు శ్రీలత అంది ఇందిరతో. పరధ్యానంగానే విన్నది ఇందిర.

శ్రీలత రోజూ దేవుడి విగ్రహం ముందు దీపం పెట్టి కొన్ని నిమిషాలు ప్రార్థన చేస్తుంది. ఇందిర కూడా నెమ్మదిగా శ్రీలత పక్కన వుండి ఆమె చేసేదంతా చూస్తూ వుండడం మొదలు పెట్టింది.

అత్తగారింట్లో పల్లెటూరులో తను చేసిన పూజా పునస్కారాలు గుర్తుకొచ్చాయి. క్రమక్రమంగా తనూ చేతులు జోడించి కళ్ళు మూసుకోవడం అలవాటు చేసుకుంది.

శ్రీలత చెప్పింది నిజమేననిపించింది. మనసును నిశ్చలంగా — ఏ ఆలోచనా లేకుండా పది నిమిషాలు వుంచుకోవడానికి ప్రయత్నం చెయ్యసాగింది. ఏదో తెలియని మనశ్శాంతి కలగసాగింది ఆ పదినిమిషాలూ ఇందిరకి.

కానీ రోజంతా ఆలోచనలు ఆమెని వదలడం లేదు. ఆలోచనల వలన మనసుకి బాధ — బాధ వున్నంత సేపూ ఆనంద్ గుర్తుకు రాక మానదు.

అతడిమీద ద్వేషం రోజు రోజుకీ ఎక్కువవుతోంది కూడా! దానికి తోడు కడుపులో జీవం పోసుకుంటున్న అతడి ప్రతిబింబం — తిరుగుతూ మనసుని మరీ మెలితిప్పేది బాధతో!

కడుపులోని ప్రాణి కదిలినప్పుడల్లా ఆనంద్ చేసిన అవమానం హేళనతో గూడిన మాటలు అన్నీ — అన్నీ గుర్తుకు వచ్చి మనసు వికలమయ్యేది. కసి పెరిగిపోయేది.

ఇందిరకి మనశ్శాంతి కలగడం కోసం సంతోషం కలిగించడం కోసం ఇందిరని తీసుకుని శ్రీలతా — శ్రీకర్‌లు పిక్‌నిక్‌లకి వాటికీ తీసికెళ్ళేవారు.

చూడని ప్రదేశాలు చూపించేవాళ్ళు. న్యూయార్క్‌లో కొన్ని ప్రదేశాలు చూపించారు. 'డ్రైవ్ ఇన్ థియేటర్'ని చూపించారు. చైనా టౌన్, బ్రాడ్ వే లాంటి కొన్ని లొకాలిటీస్ చూపించింది. కొన్ని ఐలెండ్స్‌కి కూడా తీసికెళ్ళారు. కొలంబియా యూనివర్సిటీకి కూడా వెళ్ళారు. అవన్నీ చూస్తూవుంటే ఆనంద్ తనకి షికాగో చూపించడం గుర్తుకి వచ్చింది. మనసు మళ్ళీ కలతబారేది.

ఒక్కొక్కసారి ఇంట్లోనే రాత్రి పూట కూర్చొని మంచి ఇండియన్ మ్యూజిక్ వినేవాళ్ళు. బాలమురళీకృష్ణ రామదాసు కీర్తనలు — జయదేవుడి అష్టపదులూ — ముఖ్యంగా ఘంటసాల పాడిన భగవద్గీత పదేపదే వినేది ఇందిర.

అవన్నీ వింటుంటే ఆనందంతో కన్నీళ్ళు గూడా వచ్చేవి ఇందిరకి. ఏదో అవ్యక్తమయిన అనుభూతి కలిగేది. ఎక్కువగా ఆకర్షించింది

ఆమెని భగవద్గీత! ఘంటసాల తన మృదు గంభీర కంఠంతో శ్రావ్యంగా గానం చేసిన భగవద్గీత శ్లోకాలు వింటుంటే మనసు ఏదో తెలియని లోకాల్లో విహరించేది!

అర్థం వింటుంటే హృదయం కరిగి పోయేది!

అందులో భగవద్గీతను ఘంటసాల తన జీవిత చరమాంకంలో గానం చేశారని విన్నప్పటి నించీ ఆమెకు అది మళ్ళీ—మళ్ళీ వినాలనే ఆకాంక్ష పెరిగింది!

వింటూంటే శ్రీలత చెప్తుండేది

"ఆయనకి మన తెలుగు రికార్డులన్నా — తెలుగు సాహిత్యమన్నా ప్రాణం ఇందూ! అందులో ఘంటసాల పాటలంటే తగని ఇష్టం. ఇక్కడివాళ్ళందరికీ ఈ రికార్డులు వినిపించి — మన ఘంటసాల గురించి గర్వంగా చెప్తుకుంటూ వుంటారు... !"

ఇందిర వింటూ వుండేది.

* * *

"లతా మొన్న పార్టీలో ఆనంద్ కనిపించాడు...నాన్సీతో..."

"ష్—నెమ్మది... ఇందిర వింటుంది !" శ్రీలత అంటోంది.

ఇందిర వింటూనే వుంది పక్కగది లోంచి!

"ఇందిర నీదగ్గిర వుందా అని అడిగాడు" నెమ్మదిగా చెప్తున్నాడు.

ఉలిక్కిపడింది వింటున్న ఇందిర. మొహం ఎఱ్ఱబడింది — పిడికిళ్ళు బిగుసుకున్నాయి కోపంతో - పెదవులు వణికాయి!

"మీరేమన్నారు ?" శ్రీలత అడిగింది.

"అవునని చెప్పాను"

"ఊఁ..."

"అదోలా నవ్వాడు — మంచిది చాలా మంచిది — అంటూ వెళ్ళిపోయాడు ఆవిడతో..."

"ఛీ దుర్మార్గుడు! మీరట్లా చెప్పకుండా వుండాల్సింది!"

"ఏం నాకేం భయమా ? నేను చేసింది తప్పుయితేగా భయపడడానికి? తప్పు చేసింది అతడు — సిగ్గుపడాల్సింది అతడు !"

"ఎందుకంత వక్రంగా ఆలోచిస్తారో?" శ్రీలత అంది.

"అంతే లతా ! కామెర్ల రోగికి ప్రపంచమంతా పచ్చగానే కనబడుతుంది..."

ఇందిర తటాలున వచ్చింది ఆ గదిలోకి. కంగారు పడ్డారు ఇద్దరూ!

"మీ దగ్గిర తుపాకి వుంటే షూట్ చెయ్యాల్సింది — దుర్మార్గుడు — కిల్ హిమ్...చంపెయ్యండి..." పెద్దగా అరిచింది ఆవేశంలో!

శ్రీలత — శ్రీకర్ బెల్లబోయారు!

అంతలో తమని తాము తెలుసుకుని ఇందిరని శాంత పరిచారు.

ఎంతో ప్రయత్నం చేస్తేగాని ఇందిర ఆ ఆవేశం నించి కోలుకోలేదు.

[ఇంకా ఉంది]

సాహిత్య ప్రపంచంలో సరికొత్త ప్రయోగం!

52 సంవత్సరాల సాహిత్యసేవలో నిష్ణాతులు శ్రీ **కొండపల్లి వీరవెంకయ్య** అండ్ **సన్స్** రాజమండ్రి వారి అభినందనలతో **లతా ఎంటర్‌ప్రైజెస్** వారి...

మీకో
స్వంత గ్రంథాలయ పథకం

గ్రంథాలయాలు... దేవాలయాలు... విశ్వవిద్యాలయాలు కూడా! అక్కడుండేవి కేవలం నిధి నిక్షేపాలు కావు. మహాత్ముల అనుభవ సారాలు... నిత్య సత్యాలు.

సాహిత్యాభిమానులకై మేము రూపొందించిన **స్వంత గ్రంథాలయ పథకం**లో మీరు రూ.**10**లు చెల్లించండి! వెంటనే రూ.**14**ల విలువైన మీ అభిమాన రచయితల, రచయిత్రుల/సినీరంగ ప్రముఖుల నవలలు **3** మరియు **1** ఉచిత నవలతో మొత్తం **4** పుస్తకాలు మీ యింటికి వస్తాయి. అంతేకాదు... మా డిస్ట్రిబ్యూషన్ కేటలాగులో గల ఏ పుస్తకం కొన్నా **20**% డిస్కౌంటు కూడా! ఈ మా స్వంత గ్రంథాలయ పథకంలో మొదటి నెల చందాకై మీకు వచ్చు **4** పుస్తకాలు కాక సభ్యత్వ రుసుము రూ.**4** లకై సాహిత్యాచార్య శ్రీ **K.V. నాగేశ్వరరావు** గారు సంకలనం చేసిన **సూక్తి ముక్తావళి** మీ సభ్యత్వ కార్డుతో బాటు అదనం! అనగా... మొదటి నెలలో మీరు చెల్లించే రూ.**10+4** = రూ.**14**లకు **5** పుస్తకాలన్నమాట! రెండవ నెల నుంచి నెల **1**కి చందా రూ.**10**లు మాత్రమే. అంటే... ఒక సంవత్సరానికి మీరు చెల్లించవలసింది రూ.**124**లు. సంవత్సరానికి చందా ఒకేసారి అయితే రూ.**114**లు మాత్రమే!

అర్ధ సంవత్సరపు చందా..... రూ.**60**లు.
మూడు నెలలకు చందా..... రూ.**30**లు.

ముందుగా M.O. లేదా డ్రాఫ్ట్ పంపించండి. లేదా V.P.P. సౌకర్యము కూడా కలదు. **12** నెలల మీ ఈ చందాకు మీరు పొందగలిగేవి అమూల్యమైన **49** పుస్తకాలు (అసలు విలువ రూ.**171-50** పై.లు.) మొదటి నెలలో మీకు అందే పుస్తకములు

డా॥ కొర్రపాటి గంగాధరరావు గారి అమృతమథనం	డా॥ సి. ఆనందారామం గారి పాంచజన్యం	శ్రీమతి మురుమళ్ల విజయలక్ష్మిగారి ఒకజంట కలిసిన తరుణాన	శ్రీ మునిమాణిక్యం నరసింహరావు గారి శరద్రాత్రులు
ఆబోతు లాంటి మగాడు.. పువ్వు లాంటి చిన్నది... ఒడుదుడుకులు. వంకలు జీవితాల్లో - చెప్పని సంఘటనలు - సంఘర్షణలతో గల బుద్ధి వికాసక నవల. జాతిని చైతన్యవంతం చేసిన ఆధునిక యువకుల గాథ!	హరిజన గిరిజన వర్గాల పట్ల ప్రభుత్వ సహకారం ఏ విధంగా మంటగలిసి-పోతున్నది నిరూపించే నవల! ఒక అనాథ బాలిక జీవిత చిత్రణ	బెల్ బాటం ప్యాంటుతో ఓ అమ్మాయి పెళ్లి చూపులకు కూర్చోవడం తప్పు కాదు. అది ఆధునిక తత్వం. అబ్బాయి స్త్రీ పాత్ర ధరించడం మాత్రం ఆడంగితనం ఈ వైవిధ్యాన్ని రచయిత్రి ఆద్యంతం పోషించారు.	పెళ్లయిన కొత్తలో అందరికీ వస్తాయి. (హనీమూన్ డేస్) శరద్రాత్రులు. తీయని దాంపత్యం శృంగారం పట్ల అందంగా చెప్పిన మునిమాణిక్యం పెళ్లయినవారికి ఆ తీయని రోజులు జ్ఞాపకం తెస్తాడు. పెళ్లికాని వారికి ఆ రోజులు ఎలా గడపాలో చెప్తాడు

వెంటనే సభ్యులుగా చేరండి! మీ యింటిని సాహిత్య నిలయంగా మలచండి!!

ఈ మా గ్రంథాలయ పథకంలో చెప్పబడిన **49** పుస్తకాల విలువ రూ.**171-50** పై.లు. మీరు ఉచితంగా కూడా పొందడానికి మరొక అద్భుత పథకం రూపొందించబడింది!

ఈ పథకం ద్వారా మీరు ఒక్క రూపాయి కూడా పెట్టుబడి లేకుండా మీరు మీ యింటిలో స్వంత గ్రంథాలయాన్ని నెలకొల్పవచ్చు! ప్రత్యేకంగా తయారు చేసిన ఈ ఉచిత గ్రంథాలయం యొక్క ఉచిత ప్రాస్పెక్టస్‌కై వెంటనే వ్రాయండి!

* డిస్ట్రిబ్యూటర్లు కావలయును!

లతా ఎంటర్‌ప్రైజెస్
బుక్ పబ్లిషర్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్
మెయిన్ రోడ్, రాజమండ్రి. బ్రాంచి: హైదరాబాద్.

DIMPLE LEP/1535/4 DESIGNERS

ఇంటర్వ్యూ



టి. జగన్నాథం

సిగరెట్ పైన సిగరెట్ కాలుస్తున్నాడు ప్రసాదరావు. ఒక రకమైన అనిశ్చిత స్థితిలో పడ్డట్టు కొట్టుమిట్టాడుతున్నాడు. తన సర్వీసులో ఎదురు కాని వింత పరిస్థితి తారసిల్లిందిన్నాళ్లకు. జీవితంలో కనీసావసరాలకు మించినసంపాదన, సమాజంలో కొంత గుర్తింపుతెచ్చే చక్కటి వుద్యోగము ఉంటే ప్రతివ్యక్తీ తనవంటూ కొన్ని ఆదర్శాల్ని కట్టుబాట్లను ఏర్పరచుకొంటాడు. వీలైనంతవరకు వాటి పరిధిని మీరకుండ జీవించాలని కాంక్షిస్తాడు. ఈ ప్రిన్సిపుల్సే ఆ మనిషిని నడిపించే, అజ్ఞాత శక్తులవి, అతడి వ్యక్తిత్వానికి వెన్నెముక లాటివని చెప్పవచ్చును. ఏ కారణాలవల్లనైన ఈ పరిధుల్ని మించి వడవాల్సొస్తే ఆత్మసాగర మథనం మొదలౌతుంది. అదుగో ప్రసాదరావుకు ప్రస్తుతం ఆ రకమైన సంకటమే మొదటిసారిగా సంప్రాప్తమైంది రెండు రోజుల్నుండి.

ప్రసాదరావు జితేంద్ర ఏండ్ జితేంద్ర ఆటోమొబైల్స్ కంపెనీలో ఒక సీనియర్ ఎగ్జిక్యూటివ్‌గాపని చేస్తున్నాడు. జితేంద్ర ఏండ్ కంపెనీకి దేశ వ్యాప్తంగానూ, విదేశాల్లోనూ బ్రాంచిలున్నాయ్. చాల పేరు పొందిన కార్ల తయారి కంపెనీ కావటంతో వుద్యోగులకు మంచి జీతాలు, వసతులేకాక, పబ్లిక్‌లో కూడ మంచి స్థానముంది. ప్రసాదరావు ఎం.బి.ఏ. చదివి ఈ కంపెనీలో "కవెనంటెడ్" హోదాలో ప్రవేశించి పదేళ్లకు కంపెనీ లోని పదిమంది సీనియర్ ఎక్సిక్యూటివ్స్‌లో ఒకడయ్యాడు. ముక్కుకు సూటిగా పోవటంవల్ల, వ్యాపార విషయాల్లో నైతేనేం, ఆఫీసు నిర్వహణలో నైతేనేం చాల నిక్కచ్చిగా నిజాయతీగా వుంటాడని పేరు పొందాడు. దొడ్డిదారి వ్యవహారాలు, చాటుమాటు కమిషన్ పద్ధతులు, లోపాయకారి, లాలూచి మార్గాలు అతడికి చాల దూరమని, వుద్యోగస్తులంతా అనుకొంటారు. ఈ ప్రసాదరావుకి రెండు రోజుల క్రితం సుదర్శనం మేష్టారు రూపంలో మొదలైందీ అసలు బాధంతా.

రెండు రోజుల క్రితం సుదర్శనం మాష్టారు వచ్చారు ప్రసాదరావు ఇంటికి. సుదర్శనం మాష్టారంటే ప్రసాదరావుకి చిన్నప్పుడు చదువు, బుద్ధులు చెప్పిన ఒక గురువేకాక పితృతుల్యుడని చెప్పాలి. చిన్నప్పుడే ప్రసాదరావు తండ్రి చనిపోవటంవల్ల, తల్లి పెద్దగా చదువుకోక పోవటంవల్ల సుదర్శనం మేష్టారే కాలేజీలో హాస్టల్లో చేర్పించారు. గ్రూపు సెలక్షన్ గురించి సలహా యిచ్చి ధైర్యం చెప్పటమేగాక, అప్పుడప్పుడు హాస్టలుకొచ్చి మంచి, చెడ్డా వివరించటము— ఇవన్నీ ప్రసాదరావుకి మాష్టారంటే గొప్ప గౌరవాభిమానాలు కలుగజేశాయి. పెద్ద ఆస్తిపాస్తులు లేకపోయినా తిండికి, బట్టకూ లోటులేకుండా జరిగేది ప్రసాదరావు చిన్నతనంలో. కాని

ఆప్కో

మీ పండుగల్లలో మరువరాని ఆనందం కలుగ చేస్తుంది



అందచందాల వస్త్రాలను సృష్టించే ఆప్కో, పండుగల సందర్భంగా ఇప్పుడు ప్రత్యేక రకాలను సమర్పిస్తోంది - ఆకర్షణీయమైన ప్రింటులు, ముచ్చట గొలిపే డిజైన్లు, ఇంపైన రంగులు, ఆహ్లాద కరమైన అనుభూతి, ఆప్కో వారి చేనేత వస్త్రాలతో మీ పండుగలను ఉత్సాహవంతంగా, సంతోషంగా గడుపుకోండి. ఆప్కో మీకు విస్మయం కలిగించే మరికొన్ని కానుకలు కూడా సమర్పిస్తోంది:

- 20% డిస్కౌంటు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు: ప్రభుత్వోద్యోగులు - పండుగల కోసం వస్త్రాలను ఏ ఆప్కో షోరూములోనైనా కొనుక్కొని సరి సమానమైన పది నెలసరి వాయిదాలలో చెల్లించవచ్చును.
- 30% డిస్కౌంటు. ఏకమొత్తంగా రు. 5000/- విలువైన వస్త్రాలను ఒకేసారికొంటే లభిస్తుంది. *ఈ సదుపాయం అక్టోబరు 16 వరకే వుంటుంది.*
- 30% డిస్కౌంటు విదేశాలకు ఎగుమతి అయ్యే రకాల రెడిమేడ్ దుస్తులపై పురుషులు, స్త్రీలకు సరిపోయే వస్త్రాలు. ఈ సౌకర్యం అక్టోబరు 16 వరకు పొడిగించ బడినది.

ఈ పండుగలను మీరు చిరస్మరణీయం చేసుకోడం కోసమే ఆప్కో ఇవన్నీ సమర్పిస్తోంది. ఈరోజునుంచే కొనుగోలు ప్రారంభించండి.

20% దీపావళి DISCOUNT అందిస్తుంది

From 28th Sept. to 30th Oct. 78

A. P. State Handloom Weavers' Co-operative Society Limited,
3-5-115, Weavers' House, Narayanguda,
HYDERABAD-500 029.

SA Apco



ఇంటర్వ్యూ

చదువు సంధ్యల విషయంలో సలహా ఇవ్వటానికి, ఏ విషయానికైనా నేనంటూ పెద్ద దిక్కుగా నిలవటానికి అసలాగా సుదర్శనం మాస్టారు గారు లేకుంటే ప్రసాదరావుకి ఈ చదువు అబ్బేది కాదని చెప్పాలి.

అటువంటి సుదర్శనం మాస్టారు రాక రాక వచ్చేసరికి ప్రసాదరావు ఆనందానికి అవధుల్లేక పోయినై. సకలోపచారాలు చేశాడు. సెలవు పెట్టి ఒక రోజంతా తన కారులో సిటీలో చూడవలసిన ప్రదేశాలన్నీ తిప్పి చూపాడు. మాస్టారుగారి కుటుంబాన్ని గురించి, మంచి చెడ్డలు ఆప్యాయంగా విచారించాడు. మాటల మధ్యలో సుదర్శనం గారు నెమ్మదిగా, సంకోచిస్తూనే తను వచ్చిన పని గురించి ప్రస్తావించారు.

"చూడు ప్రసాదూ, నేనో చిన్న పనిమీద నీ దగ్గర కొచ్చాను. నిజానికి నిన్ను కోరకూడని సహాయమే ననుకో. కాని చింతో మథనపడి సంకోచాన్ని బలవంతాన నెట్టేసి అవసరంకొద్దీ వచ్చానయ్యా!" అన్నాడు మెల్లగా.

ప్రసాదరావు నొచ్చుకొన్నాడు. ఇప్పుడు రాని మాస్టారు తన దగ్గర కెందుకొచ్చాడని తట్టనందుకూ, తనే ముందుగా ఆయన అంతర్యం గ్రహించి చొరవగా ఆయన అవసరాన్ని గురించి విచారించలేక పోయినం దుకూ. పైగా మాస్టారు తన సహాయం కోరడానికి పడుతున్న సంకోచం చూసి తనని మరింత నిందించుకొన్నాడు మనసులో.

"మాస్టారుగారు దయచేసి అలా అనకండి. నావల్ల అయ్యేదైతే ఏ పనైనా నా సరే తప్పక జరిగినట్టే అనుకోండి. మీ సంకోచాలో నన్ను మరింత చిన్నబుచ్చుకోనీకండి, ప్లీజ్, డో అన్. నన్ను ఆజ్ఞాపించాల్సిన మీరు ఇలా మాట్లాడ్డం బాగాలేదు" అన్నాడు ప్రసాదరావు హృదయపూర్వకంగా.

సుదర్శనంగారి ముఖం ప్రకాశవంతమైంది. ఒక్కసారి దీర్ఘంగా నిట్టూర్చి.


"నాకు తెలుసు ప్రసాదు నీ సంగతి. సరే ఇక అసలు సంగతి కొస్తాను బాబూ. నీకు తెలిసే వుంటుంది. మా రాముడు తెలుసుగా నీకు (వాడొక్కడే కదు నాయనా మాకీ చరమ దశలో ఆధారం) వాడు బి.కాం. పూర్తిచేసి రెండేళ్ళయింది. వుద్యోగాలకోసం ప్రయత్నాలు చేసి విఫలుడై వేసారిన వాడి చరిత్రంతా చెబితే పెరుగుతుంది. ఇప్పుడు మీ కంపెనీలో అకౌంటెంట్ పోస్టుకు అప్లై చేశాడు. ఇంటర్వ్యూ సరిగా పదిరోజుల్లో వుంది. నీవెలాగైనా ఈమారు వాడికా వుద్యోగం వచ్చేలా కాస్త సహాయం చెయ్యాలి. ఇదీ నా మనవి" అని తన బాధ్యత తీరినట్టు పక్కకు తిరిగారు.

గుండెలు గుభేలుమన్నాయి ప్రసాదరావుకి. అకౌంటెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నవి రెండు. వాటిలో ఒకటి అప్పుడే డిపార్టుమెంటులో పని చేస్తూ కనిసార్హతలున్న వారికివ్వాలి. మరొకటి బయటి నుండి రిక్రూట్ చేసి యివ్వాలి. ఆ పనంతా పర్సనల్ డిపార్టుమెంటు ఛీఫ్‌గా వున్న నాయర్ చూస్తాడు. తనకు దాంతో సంబంధంలేదు. నాయర్ తనకన్నా కొద్దిగా పై దర్జా ఆఫీసరు. తనకు బాగా కావలసినవాడే, మంచి స్నేహితుడు కూడ. కాని ఇంతకు మునుపే ఈ రిక్రూట్‌మెంటు కోసం తనకి వస్తున్న ప్రెషర్స్ గురించి.

ప్రసాదరావు దగ్గర గోడు వెళ్ళబోసుకొన్నాడు. ఇప్పుడు అన్నీ తెలిసి తనే నాయర్ దగ్గరకెళ్ళి ఏ ముఖం పెట్టుకొని, అడగాలి? పైగా ఇటువంటి వ్యవహారాలు తనకు బొత్తిగా గిట్టవు. సరిపోవు కూడా. ఇవతల చూస్తే సుదర్శనం మాస్టారుగారి "మనవి"నూ. ఏమైతేనేం సుదర్శనంగారి కోరికను తీసివేసే శక్తి తనకు లేదని పించింది.

"సరే మాస్టారూ, నాకు చేతనైనంతా నేను తప్పక చేస్తాను. మీ అబ్బాయిని గురించి పర్టిక్యులర్స్ ఇచ్చి వెళ్ళండి. నేను తరువాత చూస్తాను" అన్నాడు తన భావాలు పైకి తెలీనీకుండా. దానికే సుదర్శనంగారు పెద్ద బరువుదింపేసుకొన్నట్లుగా నిట్టూర్చారొక్కసారిగా. థాంక్స్ ప్రసాదు. నాకు తెలుసు నువ్వు నా కోరికను మన్నిస్తావని. నిజానికి నిన్ను కొంత ఇబ్బంది [illegible] పరిస్థితి తలాగార్చేంది. పైగా [illegible] హారం మనిద్దరి స్వభావాలకు [illegible] కాని ఏం చేయాలి? నాకు [illegible] కడుపు నింపినవ్వడు [illegible] దాపురించినప్పుడూ [illegible], పెద్దాంతా

(తరువాయి పేజీ చూడండి)



స్వవిషయములను చర్చించెదము.

నేడైనా, ఏనాడైనా ఏ ఐ.ఓ.బి. బ్రాంచికైనా వెంచేయండి. అచట మీకు సహాయపడుటకై వేచియున్న పొదుపు సలహాదారులను మీరు కనుగొందురు. వారు మీ కొరకై ఎల్లవేళలా కృషి చేయుదురు.

మీరు ఏమి తెలుసుకొనకోరుచున్నారు? దీర్ఘకాల ఆదాయ పథకమునకును (Permanent Income Plan) విశిష్ట Fixed Deposit నకు గల భేదమువంటి సామాన్య విషయమా?

మీ మూలధనమును రెండింతలు చేసుకొనుటవంటిది కఠిన విషయమా? లేక మీకు లభించెడి పన్ను సౌకర్యముల నెట్లు సద్వినియోగపరచుకొనుటవంటి విషయమా?

మీ ప్రత్యేకావసరములకు తగిన పొదుపు పథకము నేర్పరచుకొనుటవంటి మీ స్వవిషయమా? మీ ప్రశ్నలన్నింటిని తీసికొని రమ్ము. మా పొదుపు సలహాదారులు మీకు సరియైన సమాధానములు నిచ్చెదరు. వారు మీ కొరకై ఎల్లప్పుడు కృషి చేయుదురు.

ఐ.ఓ.బి.కి వెంచేయండి. మీకొరకు మావద్ద గొప్ప పథకములు గలవు

1969 నుండి జాతీయ బ్యాంకులన్నింటిలోను అత్యధికమైన 771% పెరుగుదల పొందిన ఐ.ఓ.బి. మీ పట్లగల సన్నిహితాశక్తిని వెల్లడించును.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

మీ ఔన్నత్యాన్ని కోరే ఉత్తమ మిత్రుడు

Sista's-IOB/52/78/Tel

సగంలో ముగింపు

ప్రయాగ రామకృష్ణ

(గత సంచిక తరువాయి)

ఎప్పుడు నిద్ర పట్టిందో ...

తీరాలేచి చూస్తే కిందంతా కురుక్షేత్రంలా వుంది.

పేకముక్కలు, కార్కుల్లేని సీసాలు, సిగరెట్ పీకలు, పగిలిన సోడాలు, విముకల ప్రోగులు... కిరణ్ లోపలి గదిలో నిద్ర పోతున్నాడు. వరండా తలుపు దగ్గర తేసుంది. రెండు మూడు స్కూటర్లు ఇంకా సన్‌షేడ్ కిందున్నాయి.

అ లి కి డి కి మెలుకువొచ్చినట్టుంది. యాదవ్‌లేచాడు. టైమ్ ఐదయింది. పాల సీసాలు తెమ్మంటే, వెళ్ళి పట్టుకొచ్చాడు పాలుకాచి-కాఫీ పెట్టి తను తాగి, యాదవ్ కిచ్చింది.

తొమ్మిదింటి కెప్పుడో నిద్ర లేచాడు కిరణ్.

ముభావంగా వున్నాడు.

తరువాత అ ర గం ట కి, ఆఫీసు టైమయిందని హడావిడి పడుతుంటే డైనింగ్ టేబుల్ మీద ప్లేట్లో అన్నం వడ్డించింది. ముక్తసరిగా వుంది తనకూడ. వచ్చి కూర్చున్నాడు.

'కృష్ణ' అన్నతనెవర్నో మొదట పెళ్ళి చేసుకుందాం అనుకున్నావుట కదూ! మీ అమ్మ ఒప్పుకోలేదా. 'ఏం విందుకు' ఇలా గుచ్చి గుచ్చి అడిగాడు.

'నిజమే చేసుకుందాం అనుకున్నాం. కాని అమ్మకెందుకో ఇష్టం లేకపోయింది. తను చూసిన సంబంధమే చేసుకోవాలంది. సరే నన్నాను' తొణక్కుండా కా దం బ రి సమాధానం చెప్పింది.

అతని భోజనం అయింది.

'ఇదంతా నాకు తెలుసు' అన్నట్టు చూసాడోసారి.

తమా అలాగే చెప్పింది, 'అతను నాకు మంచి ఫ్రెండ్ మాత్రమే. చిన్నప్పటి నుంచీ కలిసిమెలిసి తిరిగాం, ఒకే చోట చదువు కున్నాం. నా పూర్తి అంగీకారంతోనే మన వివాహం జరిగింది.'

అతనేం మాట్లాడలేదు,

స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళి పోయాడు.

. బిజినెస్‌టూర్‌ట మలేషియా వెళ్తున్నా నన్నాడు కిరణ్.


'ఎంతకాలం వుంటారక్కడ.'

'ఆర్నెల్లు.'

'మీ అల్లుడుగారు విదేశాలు వెళ్తున్నారు' అని అమ్మకు ఉత్తరంరాస్తే 'శుభాకాంక్షలు చెప్తూ అతను వెళ్ళబోయే ముందు నిన్ను పుట్టింట్లో దించివెళ్ళమను' అని ఉత్తరం రాసింది.

మలేషియా వెళ్ళే హడావిడిలో వున్నాడు కిరణ్. పాస్‌పోర్ట్ కూడ సిద్ధమైంది. రేపో మాపో వెళ్ళిపోతాడు. మళ్ళీ చాలా రోజులుదాకా రాడు. ఆర్నెల్లే పడుతుందో, సంవత్సరమే పడుతుందో...

'నన్నుకూడ మీ వెంట తీసుకువెళ్ళ కూడదూ' అని అడుగుదామనుకుంది.



పెద్ద కథ

ఊహు. ఆత్మాభిమానం అడ్డొచ్చింది. అతనినంది తనడగటమేమిటి ... మాట్లాడకుండా వూరుకుంది.

ఆరోజు! మార్నింగ్ ఫ్లయిట్‌లో ప్రయాణం. ఏరో్డ్రోమ్‌కు చాలామందొచ్చారు.

క్రిస్టీనా కూడ వుంది వాళ్ళలో.

విమానం ఎక్కబోయే ముందు కాదంబరితో కిరణ్. 'కంపెనీ వాళ్ళు నెల నెలా కొంత డబ్బు నీ పేరున ఎకవుంట్ క్రెడిట్ చేస్తారు. ఎంజాయ్ యువర్‌సెల్ఫ్ బీ హాపీ' అని గాలిలో చేయూపాడు

కాదంబరేం మాట్లాడలేదు.

క్రిస్టీనా పరుగెత్తుకుంటూ అతని చేతిని మృదువుగా నొక్కింది. పెదవుల వరకూ తీసుకు వెళ్ళి ముద్దుపెట్టుకుంది.

కన్నీళ్ళు తిరిగాయి.

మెల్లి మెల్లిగా విమానం మబ్బుల్లోకి దూసుకుపోయింది.

ఆ సాయంత్రమే కాదంబరి పుట్టింటికి ప్రయాణమైంది.

నెల. రెండు నెలలు. మూడు నెలలు.

కిరణ్ దగ్గర నుంచి ఉత్తరం లేదు.

ఎందుకని.

ఎందుకని ఇలా మారిపోయారు ఈయన.

ఏదో వెతి. అంతులేని దిగులు. మనసు అట్టడుగు పొరల్లో ఆవేదన.

ఆ రాత్రల్లా నిద్రపట్టలేదు సరిగా.

'కలవరపు నా బ్రతుకు కలతనిద్దరాయె'

కళ్ళముందు మెదిలాడు చాలసార్లు. మద్రాసు మెరీనా బీచిలోనూ, విశాఖపట్నం డాల్ఫిన్స్ నోస్ దగ్గర, హైదరాబాద్ నవబత్ పహాడ్ కొండల మీద క్రిస్టీనా – కిరణ్ ఇద్దరూ ఒకళ్ళ వెంట ఒకళ్ళు పరుగులు తీస్తున్నట్టు, ఒకరి కౌగిలిలో మరొకరు ఒదిగి పోతున్నట్టు, ఒకటే నవ్వులు ... ఒకటే గుసగుసలు...

'ఏమిటమ్మడూ నిద్రలో కలవరిస్తున్నావు' అని అమ్మంటే అప్పుడు మెలుకువచ్చి చూసింది తను. ఎదురుగా కిరణ్ లేదు. క్రిస్టీనా లేదు. హమ్మయ్య అనుకుంది మనసు తేలిక పడింది లేచి కూర్చుంది.

'మీ ఆయన గుర్తొచ్చాడా' అమ్మ అడిగింది.

'ఏంకాదు'

'మరి' నవ్వుతూ దగ్గరకొచ్చి కాళ్ళదగ్గరున్న రగ్గు తీసి గుండెల వరకూ కప్పింది అమ్మ.

జరిగిన కథ - 4 : చిన్నతనంలో ఆకతాయిగా తిరిగిన కాదంబరీ, ప్రక్కింటి వాళ్ళబ్బాయి కృష్ణ ప్రేమించుకుంటారు. తిరుపతి నుంచి వచ్చిన కృష్ణ, రిసెర్చి స్కాలర్ మూర్తిని సావిత్రి చేసుకోబోతున్నదని కాదంబరికి చెప్తాడు. నేపాల్‌లో ఉద్యోగం చేస్తున్న కిరణ్‌తో కాదంబరికి వివాహం జరుగుతుంది. దురలవాట్లకు లోనయిన కిరణ్‌ని వారిస్తుంది కాదంబరి.

'మీ ఆయన వుత్తరమే రాయలేదేమిటి వెళ్ళిన తరువాత'

'ఏమో'

'నువ్వయినా రేపో వుత్తరం రాయకూడదూ'

కాదంబరేం మాట్లాడలేదు.

అమ్మ పక్కకు తిరిగి పడుకుంది.

మరునాడు తను కిరణ్‌కు ఉత్తరం రాసింది. మలేషియాలో మీరు దిగీదిగంగానే 'లాండెడ్ సేఫ్లీ' అని నాకు మీ దగ్గరనుంచి కేబుల్ వస్తుందనుకున్నాను. రాలేదు.

'వివరంగా వుత్తరం రాస్తాడేమో' అంది అమ్మ.

కాబోలని మనసుకు సర్దిచెప్పుకున్నాను. అదీ రాలేదు. ప్లీజ్, కోపం వుంటే తరువాత చూసుకుందాం ఉత్తరం రాయండి వెంటనే. అసలు చాల్లేద్దురూ మీ బిజినెస్ టూరు. త్వరగా వచ్చేయండి.

రోజులు గడిచాయి.

సమాధానం రాలేదు.

కన్నీరు కదిలివచ్చింది.

'ఓ వుత్తరం ముక్క రాసి పడేయండి, మీకు పుణ్యముంటుంది' అని మళ్ళీ వుత్తరం రాసింది.

సమాధానం వచ్చింది ఈ తడవ. శిఖరం కూలింది.

'మరో నెల రోజుల్లో బయలుదేరి వస్తున్నాను. కాని ఇకమీదట నీకు నాకు ఎటువంటి సంబంధము వుండదు. వుండటానికి వీల్లేదు. బీ ప్రెపేర్డ్ ఫర్ దట్.'

కన్నీరు రాలేదు. అవికూడ ఇంకిపోయాయి ఎప్పుడో.

సీతా మహాసాధ్వి పుట్టిన ఈ పుణ్యభూమిలో కుళ్ళిన విత్తనం కళ్ళిప్పిన పిచ్చి మొక్క తను.

వుత్తరం వచ్చిన రోజున అమ్మ అడిగింది – విశేషాలేమిటని.

ఏమని చెప్తుంది తను.

'వచ్చే నెలలో వచ్చేస్తున్నార్ట' అని చెప్పి అమ్మ అటు వెళ్ళగానే తనిటు గుండెలు పగిలేలా ఏడ్చింది. ఏడ్చి ఏడ్చి మనసు తేలికపడింది. గుండె దిటవు చేసుకుంది. ఇక ఏ బంధాలూ లేవు.

ఎవరిని గురించిన ఆలోచనలు లేవు.

కృష్ణకి ఉత్తరం రాసింది : ఏదైనా ఉద్యోగం చూడమని.

నమ్మలేకపోయాడు కృష్ణ.

ఐనా, కాదంబరికి ఉద్యోగం చేయాల్సిన అవసరం ఏమిటి –

ఎక్కడో ఏదో అపశృతి...

సమాధానం రాయలేదు. తనే బయలుదేరి వెళ్ళాడు.

రెండు సంవత్సరాల తరువాత కాదంబరిని చూస్తున్నాడు మళ్ళీ తను. సన్నగా అలాగే వుంది. చిలిపితనం పోయింది. కళ్ళల్లో కాంతి కూడ తగ్గింది. జుట్టు భుజాల మీదనుంచి వెనకగా వేళ్ళాడుతోంది. తెల్ల వాయిలు చీర; మామిడి చిగురు రంగు అంచు. తెల్ల జాకెట్టు.

చిన్నగా నవ్వుతూ—'ఎన్నాళ్ళకు చూస్తున్నాను నిన్ను' అంది.

కుర్చీలో కూర్చున్నాడు కృష్ణ.

'బాగున్నావా' అన్నాడు.

'అది నువు చెప్పాలి'

కృష్ణేం మాట్లాడలేదు.

'ఏమిటో కృష్ణా! జీవితం నిండా రంగు రంగుల పూలు పూస్తాయనుకున్నాను. కాని, అవి పుటకలోనే వాడిపోతాయనుకోలేదు'

'ఏమైందిప్పుడు'

మగవాళ్ళ వ్యక్తిత్వాన్ని మొగుడి పెద్దరికాన్ని గౌరవిస్తాను నేను. అదేమని వెన్నెముకలేని మనిషిలా బతకమంటే మాత్రం బతకలేను. వ్యక్తిత్వానికి – హక్కుకి – స్వేఛ్ఛకి కిరణ్ అర్థం వొకటయితే నా అర్థం మరొకటై వుండచ్చు. నాకు నా భర్త లాలన కావాలి. ప్రేమ కావాలి. అతని ప్రేమలో కరిగిపోయి అనుక్షణం



సగంలో ముగింపు

నేను కొత్త జీవిగా రూపకల్పన కావాలి. ఇవేమీ అక్కర్లేదతనికి. పైగా ఆడదంటే అలుసు. తను — అతని స్నేహితులు — వెట్ పార్టీలు ఇవే ఎప్పుడూ. నాకు విసుగొచ్చేది. బిజినెస్ టూర్ మీద మలేషియా వెళ్ళారాయన. వెళ్ళబోయే ముందు ఇక్కడికి పంపారు నన్ను. వెళ్ళిన మూడు నెలలకు వుత్తరం — ఎవరి బతుకులు వాళ్ళు బతకటం మంచిదనుకుంటాను అని.

'మరి నీ విషయం'

మాట్లాడలేదు.

పేలవంగా నవ్వింది.

నిర్లిప్తత — నిశ్శబ్దం — నిరాశ.

కళ్ళల్లో నీళ్ళు — రెప్పొప్ప తోసుకుంటూ.

'ఏమిటిది కాదంబరీ'

'ఇంకేం మిగిలింది. ఏం మిగిల్చాడు కనుక'

'నువ్వేదో వొక వ్యక్తిత్వాన్ని కల్పించుకోవాలి మనస్సుకు తప్పదు కాదంబరీ'

'అందుకే వుద్యోగం అంటోంది.'

మరునాడు —

కృష్ణ, కాదంబరి ఇద్దరూ ప్రయాణమయ్యారు. బయలుదేరి వెళ్ళేముందు తల్లి దగ్గరకు వెళ్తే 'కడుపున పుట్టిన బిడ్డవు. నీ మీద ఎన్నో ఆశలుండేవి అవన్నీ అడియాశలయ్యాయి. ఎన్నో కలలుకన్నాను. అవన్నీ పగటి కలలయ్యాయి. నాకళ్ళెదుటే నీ జీవితం బండలైంది!' అని కన్నీళ్ళు పెట్టుకుంది.

కాదంబరేం మాట్లాడలేదు.

మౌనంగా నడిచొచ్చింది.

హైదరాబాద్ వెళ్ళిన తరువాత వెంటనే తనుంటున్న ఇంట్లోనే 'అప్‌స్టెయిర్స్'కు మారాడు కృష్ణ. పూర్వం తనుండే గదిలో కాదంబరి నుండమన్నాడు. ప్రైవేట్ కన్‌సర్న్స్ అన్నింటికీ అప్లయి చేయించాడు.

పదిహేను రోజులు గడిచాయి.

ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో కొత్తగా పెట్టిన ఫరమ్‌లో 'స్టెనో'గా ఉద్యోగం వచ్చింది కాదంబరికి. కృష్ణే ట్రై చేసాడు అదికూడ.

మనస్సుకి కొంచెం వూరట కలిగింది.

ఓ రోజు —

కాదంబరి, కృష్ణ ఇద్దరూ చార్మినార్‌కు వెళ్తున్నంటే మధ్యలో సావిత్రి కనిపించింది. 'హాయ్' అని అరిచింది కాదంబరి ఆటోలోంచే.

ఎన్నో యుగాలైనట్టనిపించింది. వెళ్ళి గట్టిగా కౌగలించుకుంది. సావిత్రి కూడ వుక్కిరిబిక్కిరి చేసింది తనను.

'వుత్త బుద్ధూవి. దొరుకుతావో దొరకవో ఫోన్లో అనుకుంటున్నాను. లక్కీగా దొరికావు' అంది కృష్ణ వైపు తిరిగి.

నవ్వుతూ 'ఇంతకీ నువ్వెప్పుడొచ్చావు' అన్నాడు.

'ఎప్పుడొచ్చావు కాదు ఎప్పుడొచ్చారు' అనాలి.

'ఐయాం సారీ... ఎప్పుడొచ్చారు.'

'మార్నింగ్ ఫ్లయిట్‌లో మూర్తి, నేను ఇద్దరం వచ్చాం. ఇక్కడ మీ యూనివర్శిటీ వాళ్ళేదో అడల్ట్ ఎడ్యుకేషన్ మీద సెమినార్ అరేంజ్ చేస్తున్నార్ట. మమ్మల్నొచ్చి గీతాబోధ చెయ్యమన్నారు.'

'గుడ్'

'అవును కాదంబరీ! ఉదయం నాగార్జున హోటల్ దగ్గర కార్లో కిరణ్ణి చూసాను. నువుకూడ వున్నావేమిటి పక్కన.'

'ఏమిటీ కిరణ్ణి చూసావా ఇక్కడ' ఆశ్చర్యంగా అడిగింది కాదంబరి

'నీకు తెలీదా'

'తెలుసుకోవల్సిన అవసరం లేదు.'

'అదేమిటి'

'అంతే. తరువాత చెప్తాను. ఇంతకీ అతను నాగార్జునాలో వుంటున్నాడా.'

'వుండుండాలి. నేను, మూర్తి ఉదయం ఆటో కోసం వెతుకుతుంటే అతని కారు పోర్టికో లోంచి బయటకు పోతోంది. పక్కనింకెవరో వున్నారు. బయలుదేరిన కారును ఆపడం ఇష్టంలేక పలకరించలేదు.'

'ఎక్స్‌క్యూజ్ మి...'

క్షణం కూడ ఆలస్యం చెయ్యలేదు. టాక్సీ పిలిచి ఎక్కి కూర్చుంది. 'బషీర్‌బాగ్ నాగార్జున హోటల్ దగ్గరకు పోనివ్వు.'

దూసుకుపోయింది టాక్సీ.

వెనక సావిత్రి, కృష్ణ ఇద్దర్నూ వెళ్ళారు.

వాళ్ళు వెళ్ళేటప్పటికి రిసెప్షన్ దగ్గర ఎంక్వయిరీలో అడుగుతోంది కాదంబరి 'కిరణ్ ఫ్రం ఢిల్లీ' ఎవరైనా వచ్చి హోటల్లో వున్నారా అని.

భయం. ఆందోళన. దుఃఖం.

గొంతు పెగుల్చుకుని మాట రావడం లేదు.

'యస్. రూమ్ నెంబర్ 204. మిస్టర్ కిరణ్. మార్కెటింగ్ ఆఫీసర్. ఢిల్లీ'

లిఫ్ట్ కోసం కూడ చూడలేదు.

గబగబ మెట్లెక్కి పైకి వెళ్ళింది.

గదిబయట నిలబడి బజర్ నొక్కింది.

తలుపు తెరుచుకుంది.

ఎదురుగా క్రిస్టీనా —

తడబడింది కొంచెం.

'కిరణ్' వున్నారా అని అడిగింది కాదంబరి.

'వున్నారు. కూర్చోండి పిలుస్తాను' లోపలికి వెళ్ళింది.

ఇంతలో బాయ్ వచ్చాడు. మూడు కాఫీ పట్టుకొచ్చాడు.

ఐదు నిముషాల తరువాత కిరణ్ వచ్చాడు లోపల్నుంచి. వస్తూనే 'హలో' అన్నాడు. కాదంబరేం మాట్లాడలేదు. అతనే పలకరించాడు మళ్ళీ 'బాగున్నావా' అని.

దానికీ సమాధానం చెప్పలేదు

'కాఫీ తీసుకోండి. ఇటీజ్ గెట్టింగ్ కోల్డ్' అని ట్రే ముందుకు తోసాడు.

తీసుకోలేదు.

తరువాత అతనూ యేం మాట్లాడలేదు టీపాయ్ మీది పేపర్ చేతుల్లోకి తీసుకు కూర్చున్నాడు

కాదంబరి అతని కళ్ళల్లోకి చూసి...


'మనం, ఎవరి బ్రతుకులు వాళ్ళు బతకడానికే ఇష్టపడుతున్నారా' — అంది


'వూఁ'

'ఏమిటి మీకు నేను చేసిన అన్యాయం'

'కొన్ని ప్రశ్నలకు సమాధానాలుండవు'

'పోన్లెండి. ఐనా దీనికింత రాద్ధాంతం అనవసరం. పరస్పరం ఎలాంటి అనురాగం, అన్యోన్యత లేకుండా కృత్రిమమైన నీతులు భయాలుతో ఏ అందము, ఆనందమూ లేకుండా చదువు, సంస్కారం, మర్యాద, సంఘం, భయం, నీతి ఇలా ఏవేవో అనుకుని వెధవ హిపోక్రసీలో బతికేబదులు హాయిగా విడిపోవడం నయం' కాదంబరి కళ్ళల్లో సన్నటి నీటిపొర వొకటి కదిలింది. హాండ్‌బాగ్ లోంచి కాగితం తీసి—




ఈ ౮ కారణాలకోసం...
వెలుపలనుండి మూయు మూతవల్ల ఎక్కువండే చోటు.
భద్రతకు అతి సులభముగా ఉపయోగించుటకు తయారు చేయబడింది.
భద్రతకై సాటిలేని సేఫ్టీవాల్వు.
ఎక్కువకాలం మన్నికకు గట్టిగా దళసరిగాఉన్న అడుగు భాగం.
IST
Prestige
ఐ. ఎస్. ఐ. గుర్తు నాణ్యతకు హామీ
అహారములోని పోషక పదార్థములను మరియు సువాసనను కాపాడుతుంది.
దేశం నలుమూలల్లోను సర్వీసు కేంద్రాలు.
4 లీటర నుండి 12 లీటర్ల వరకు వివిధ సైజులు.
భారతపు ప్రప్రథమ మరియు విరివిగా ఉపయోగింపబడుతున్న ప్రెషర్ కుక్కర్
Prestige
ప్రెస్టీజ్
టి టి. (ప్రైవేట్) లి.,
బెంగళూరు–560016

MCA-TT-50 R

‘తీసుకోండి’ అంది.

‘ఏమిటది’

‘బోల్డు అసంతృప్తిని ఆవేదనను అనుభవిస్తూ కక్కలేక మింగలేక జీవితాంతం కాపరం చేయడం కన్నా మీరన్నట్టు ఎవరి బ్రతుకులు వాళ్ళు బతకడం మంచిది. అందుకు నా యిష్టపూర్వకంగా రాసిస్తున్న కాగితం ఇది. ప్లీజ్. తీసుకోండి...’

‘థాంక్స్’ అని కొంచెంసేపూరుకుని —

‘మనిద్దరం విడిపోవడం మంచిది కాదంబరీ... చాల ఆలోచించే ఈ నిర్ణయానికొచ్చాను. ఐతే నీకు ఏ యిబ్బంది కలగకుండా కొన్ని ఏర్పాట్లు కూడ చేసాను. ప్రతి నెల నువ్వెక్కడుంటే అక్కడకు నీ పేరున రెండు వందల రూపాయల చెక్ వస్తుంది. సరిపోతుందనుకుంటాను; సుఖంగా నువు బతకడానికి. కావాలంటే నువు మళ్ళీ పెళ్లి చేసుకో. నాకేం అభ్యంతరంలేదు.’

గుండె మండింది. కళ్ళతో తీక్షణంగా చూసింది. చూసి, ‘టీపాయ్’ని విసురుగా ముందుకు తోసింది లేచి నిలబడింది భుజాలనిండా పమిట కప్పుకొంది.

‘ఎవరికి కావాలి మీ సుష్టి రెండొందలు. దానం చేద్దాం అనుకుంటున్నారా. మీ ధర్మంతో బతికే బిచ్చగత్తె ననుకుంటున్నారా... మీరు కాగా సంపాదిస్తున్నారు డబ్బు... దయగల ప్రభువులు. ప్రతి నెల డబ్బు పంపిస్తార్ట. దాంతో సుఖంగా బతకాలట. సుఖానికి బతుక్కి అర్థం తెలుసా మీకు. తెలీదు. తెలిస్తే ఇట్లా మాట్లాడరు. బతకటానికి తిండీ బట్టా ఒకటే చాలన్నట్టు

సగంలో ముగింపు

రెండు వందల రూపాయలిచ్చి మనిద్దరిమధ్య వున్న అనుబంధాన్ని పుటుక్కున తెంచేసుకుందామనుకుంటున్నారు. మీరు మనుషులు కాదు. మీకు మనసు లేదు. మీకు ప్రేమ లేదు. కారుణ్యం లేదు. అనురాగం లేదు. అన్యోన్యత లేదు. అర్థం చేసుకునే హృదయం లేదు. రాతిమనుషులు మీరు. మీరు, మీ నీడన నడచిన ఆడదాన్ని ఇంత గొప్పగా సత్కరిస్తున్నారు. కృతజ్ఞులం మీకేం తెలుసండి: ఆడదంటే ఆనందాన్ని పంచిపెట్టే ఆట బొమ్మనుకుంటున్నారు. మనసు మమత లేని కీలుబొమ్మనుకుంటున్నారు. నిజం చెప్పండి వొక్కసారి. వొక్కసారంటే వొక్కసారైనా నన్ను అనురాగంతో అల్లుకోవాలని, నాతో కలిసి అద్భుతమైన గాఢ సుషుప్తిలోకి జారిపోవాలని, మనబతుకు పూల పందిరిలా పరిమళించాలని ... ఎప్పుడైనా అనుకున్నారా...ఎన్నినాళ్ళకి పండని బ్రతుకు కల. మీరు మలేషియా వెళ్ళబోయే ముందు రాత్రిని జ్ఞాపకం చేసుకోండి. రక్తం మండుతోంది నాకు. మీరు మీ క్రిస్టీనా ఇంకా ఎవరెవరో స్నేహితులు ... అర్ధరాత్రి వొంటిగంట వరకూ ... వొంటి మీద స్పృహ లేకుండా గడిపారు. నేను ఏడ్చాను. నాతో పాటు యాదవ్ ఏడ్చాడు. మీకాపాటి సానుభూతి కూడ లేకపోయింది. మీకు తెలిసిందల్లా వొక్కటే— అవసరానికి మీకు ఆడది కావాలి. ఆ ఆపద సమయంలో క్రిస్టీనాకు కాదంబరికీ తేడా చూడరు మీరు. పాపం విశాల హృదయం మీది. నాకాపాటి హృదయ వైశాల్యం లేదు. సంకుచిత స్వభావం అనండి. స్వార్థం అనండి. సహజంగా ఆడదానికి మరో ఆడదాని మీదుండే అసూయనండి. ఏమన్నా ఫరవాలేదు. నేనీ నరకం భరించలేను. చేతులెత్తి మొక్కుతాను నన్ను వెళ్ళిపోనివ్వండి. నా మార్గానికి మాత్రం అడ్డు రాకండి. మీరొద్దు, మీ డబ్బొద్దు. చేతనైతే నా పాతికేళ్ళ జీవితాన్ని నాకు తిరిగివ్వండి సంతోషిస్తాను. అమ్ముకుంటానో, ఆర్చుకుంటానో, కోరిన వాళ్ళందరికీ ఆనందాన్ని పంచి పెడ్తానో, వయస్సుని బజార్లో వెలకు పెడ్తానో నా ఇష్టం. మళ్ళీ పెళ్ళిచేసుకోమని నాకేం సలహా ఇవ్వక్కర్లేదు మీరు...’

మాటల ఉప్పెనలో మునిగిపోయాడు కిరణ్.

నోట మాట రాలేదు. ‘దభీ’ మని తలుపు తీసుకుని వెళ్ళిపోయింది.

ఒకటి...

రెండు...

మూడు...

చూస్తుండగానే మెట్లన్నీ దిగి కిందకు వెళ్ళింది. వెళ్తూ వెళ్తూ చివరిసారిగా ఆఖరి మెట్టు మీద నిలబడి అన్నమాట —

జీవితం వొక వర్ష బిందువు. అది ముత్యపు చిప్పలో పడితే ముత్యం అవుతుంది. నళినీ దళం మీద నిలిస్తే వకొక్తిక భ్రాంతి కలిగిస్తుంది. చెత్తకుండీలో రాలితే ఇదిగో ఇలాగే వ్యర్థం అవుతుంది.

(అయిపోయింది)



'తాయారమ్మ—బంగారయ్య'లో...

జి. వి. జి. పేజీ

''వియ్యాలవారి కయ్యాలు''లో భర్తల గుర్తింపులు

శేఖర్ (కృష్ణ) తండ్రి మాధవరావు (రావు గోపాలరావు), తల్లి భాగ్యలక్ష్మి (ఎస్. వరలక్ష్మి). వీళ్ళ ఇంటికి హరిప్రసాదరావు (నాగభూషణం), సాంబయ్య (మాడా)తో వచ్చాడు.

భాగ్య : మీ పేరు ?

హరి : అమ్మా నాన్నా పెట్టిన పేరు మర్చిపోయానమ్మా. మా ఊళ్ళో అంతా నన్ను దుర్గమ్మ మొగుడంటారు.

మాధ : ఏమిటి ? మీ ఊళ్ళోనూ కూడా నా ! నన్నూ ఇక్కడ భాగ్యలక్ష్మి భర్త అనే గౌరవిస్తారు. అసలు నా పేరు కూడా మాధవ్‌రావ్ భాగ్యలక్ష్మి. ఏమిటలా చూస్తున్నారు ? మామూలుగా భార్యలు గుర్తింపు కోసం 'సుజాతా సుబ్బారావ్' అనీ, 'అనితా ఆనందరావ్' అనీ భర్త పేరు తమ పేరు చివర్లో తగిలించుకుంటారు. నా అదృష్టం — నేను 'మాధవ్‌రావ్ భాగ్యలక్ష్మి' అని భార్య పేరు నా పేరుకు కలుపుకుంటేనేగాని గుర్తింపు రావడం లేదు. పేర్ల విషయంమీద ఓ ఫైటిస్తాను మీకు—చూస్తూండురుగాని.

సాంబ : మా అయ్యగారిది చాలా సాంప్రదాయమైన కుటుంబం. ఓసారి మీ అబ్బాయిగారు మా ఇంటికొచ్చి పిల్లను చూసుకుంటే —

[మాటల్లోనే శేఖర్ వచ్చాడు. అతన్ని చూసి హరిప్రసాదరావు, సాంబయ్య నిర్ఘాంతపోయారు.]

హరి : ఇదేమిటండీ గోల ! ఇతనికి పెళ్ళయిందట. ముగ్గురు పిల్లలు **కూడానూ**. స్వయంగా అతనే కాలేజీ దగ్గర చెప్పాడు. కావాలంటే అడగండి.

మాధ : మావాడు ప్రాక్టికల్ జోక్స్ ఇలాంటివి వేస్తూంటాడులెండి వాడి జోక్‌ల మీద ఓ ఫైటిస్తాను. చూస్తూండురుగాని.

శేఖ : వాళ్ళమ్మాయినిచ్చి పెళ్ళి చేస్తామంటూంటే — తప్పించుకోడానికి ఏదో చెప్పాను, నాన్నా !

భాగ్య : అదేమిట్రా ? పిల్లని చూడకుండానే ఇష్టంలేదంటున్నావ్ ?

శేఖ : పిల్లని చూడాలా ? పిల్ల తండ్రిని చూశాం — చాలు.

మాధ : నువ్వు అదృష్టవంతుడివిరా శేఖర్ ! తండ్రిని చూసి పిల్లను ఊహించుకోగలిగావ్. నా పెళ్ళి విషయంలో అది న్యాయపల్లకాలేదు.

సాంబ : మా అమ్మాయిగారు ఇంటర్‌దాకా చదువుకున్నారు, సార్ ! అందమూ, తెలివీ, చురుకుదనం—అయ్యగారి పోలికలేవీ రాలేదనుకోండి.

హరి : దూకుడొద్దురా, సాంబా ! నా పోలిక ఒక్కటీ రాలేదంటే అపార్థం చేసుకుంటార్రా ! ఊరుకో !

భాగ్య : శేఖర్ ! ఓసారిలా రా !

[పక్క గదికేసి నడిచిన భాగ్యలక్ష్మిని శేఖర్, మాధవరావు అనుసరించారు.]

''సముద్రపు ఉప్పుకు, అడవిలోని ఉసిరి కాయకు జత కలిపి, వివాహం అనేది దైవ నిర్ణయం — అనే కదా పెద్దలు అంటారు ?'' అన్నారు ఆ షాట్ ఓ—కే చేశాక డైరెక్టర్ కట్టా సుబ్బారావు నా వంక నవ్వుతూ చూసి.

జాగర్లమూడి రాధాకృష్ణయ్య, నూలి రంగయ్య ఆర్వో కలర్‌లో నిర్మించే విష్ణుప్రియా ఆర్ట్ పిక్చర్స్ ''వియ్యాలవారి కయ్యాలు'' చిత్రంలో జయప్రద నాయిక. జయమాలిని, సారథి, కాకరాల, సూర్యకాంతం ఇతర పాత్రధారులు. రచన, సంగీతం, ఛాయ, శిల్పం, కూర్పు, శాఖలను జంధ్యాల, సత్యం, వెంకట్, బి. ఎస్. కృష్ణ, ఉమానాథరావు నిర్వహిస్తున్నారు. ఎం. వి. సుబ్బారావు, శ్రీమన్నారాయణ సహ నిర్మాతలు.

"కటకటాల రుద్రయ్య"లో ఉన్న నిజాలు

''డాక్టర్ గారూ ! నాకో సహాయం చేసి పెట్టండి. విూకతను ఎక్కడుండేదీ తెలుసంటున్నారుగా ? నా కోసం వెళ్లండి వెళ్లి — బాబూ, నువ్వు చంపబోయేది ఎవర్నో కాదయ్యా; మీ తమ్ముడ్నే — అని చెప్పండి. అతను తప్పకుండా వింటాడు. నా బాబును వదిలేస్తాడు.''

''నే చెబితే ఎక్కడ వింటాడమ్మా ? అతను వినాలీ అంటే — నువ్వే చెప్పాలి ''

''నేనేం మాట్లాడగలను, డాక్టర్ గారూ ?''

''ఉన్న నిజాలు.''

''నిజాలా !''మాలతి ఒక్కసారికలవరపడింది.

''ఆ నిజాలు ఎలా చెబుతుంది ? ఏమని చెబుతుంది ? ఎవరి**తో** చెబుతుంది ? ఈ ఫీలింగ్ ఇద్దరిలోనూ కనబడాలి !'' అని సూచనలిచ్చారు డైరెక్టర్ దాసరి నారాయణరావు విజయ మాధవీ పిక్చర్స్ ''కటకటాల రుద్రయ్య'' స్కోప్ కలర్ చిత్రం సెట్‌లో. కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు **కూడా** ఆయనే రాశారు. కృష్ణంరాజు, రామకృష్ణ, జయసుధ, జయచిత్ర ప్రధాన పాత్రధారులు. జె. వి. రాఘవులు సంగీత దర్శకుడు. నందం హరిశ్చంద్రరావు, రమణబాబు సహకార దర్శకులు. ఛాయ, కూర్పు, శిల్పం శాఖలను మణి, జి. జి. కృష్ణారావు, భాస్కరరాజు నిర్వహిస్తున్నారు. నిర్మాణ నిర్వహణ : వడ్డే రమేష్. నిర్మాత : వడ్డే శోభనాద్రి. చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో జ్యోతిలక్ష్మి కనిపిస్తుంది.

అడుగుజాడల్లో....

సులక్షణా పండిట్ ఇద్దరు చెల్లెళ్ళు విజయత (గాయని కూడా), రసిక త్వరలోనే హీరోయిన్‌లుగా పరిచయం గావింపబడుతున్నారు.

''కృష్ణ సుధామ'' హిందీ చిత్రంలో నటి మాలాసిన్హా కూతురు బేబీ డింకీ బాలకృష్ణుడుగా నటిస్తోంది.

'రామబాణం'లో నాగేష్



* జి. వి. జి. పేజీ *

రామబాణంలో పచ్చిమిరపకాయ గౌరి

"పచ్చిమిరపకాయ బజ్జీలు...
శుచిలో .. రుచిలో ... సమవుజ్జీలు!"

— అని పాడుకుంటూ పిక్కలదాకా చుక్కల లంగా కట్టిన గౌరీ పార్కు మధ్యలో బండి నిలిపి, పచ్చిమిరపకాయబజ్జీలు తయారుచేస్తూ వుంది. ఆమెకు అల్లంతదూరంలో సర్వసాక్షి పడరానిపాట్లు పడుతూ, ఆమె అందచందాలను 'వ్యూఫైండర్' ద్వారా సునిశితంగా పరిశీలిస్తున్నాడు. బండి నెట్టుకుంటూ మరోచోటికి బయలుదేరింది గౌరి. సర్వసాక్షి అవస్థ మరింత హెచ్చింది. వ్యూఫైండర్ మెడలో వ్రేలాడదీసుకుని, పరుగు పరుగున ఆమెను సమీపించాడు. బొటనవేలు — చూపుడు వేలు కన్నంలా పెట్టి, దానిగుండా చూస్తూ, "కవ్వించే కళ్ళు...కసిరేపే ఒళ్ళు...పిక్కబలం—రెక్కబలం... ఎవ్విరి థింగ్ — ఓకే!" అంటూ చేతులు పక్కకు బార్లాచాచాడు.

"ఆగిపోయావేం? కానీ ... చేతికి పని తగిలి శాన్నాళ్ళయింది," అంది గౌరి.

"చేతికేం ఖర్మ. నువ్వు ఓ—కే అంటే, నీ బాడీలో ప్రతి పార్టుకూ పని కల్పిస్తాను. వన్నవర్ షూటింగ్ — ఒళ్ళంతా గోల్డ్ కవరింగ్!" అంటూ దగ్గరగా వచ్చి, గౌరి చెవిలో రహస్యంగా ఏదో చెప్పాడు. గౌరి తోకతొక్కిన త్రాచులా "ఏం కూశావ్, బాడ్కావ్ నాయాలా! బట్టలిప్పేసి యాక్టు చేస్తే, పదివేలిస్తావా? కాలి చెప్పు చేతికి తీసుకుంటేగాని, నీ రోగం కుదరదు," అంటూ పాదరక్షను ప్రయోగించేసరికి సాక్షి "యూ కంట్రీరట్! సొగరుబోతుగిత్తల మదం ఎలా అణవాలో నాకు బాగా తెలుసే! నిన్నూ..." అంటూ ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

ఆ సమయానికి ఆ దారిన పోతున్న కె. కె. జీపు ఆపి, పైప్ వెలిగించి, వెళ్ళి ఆమెను రక్షించమని తన కుక్క బుల్లెట్‌కు సైగ చేశాడు. అంతే. బుల్లెట్ అమాంతంగా సాక్షి మీదికి దూకింది. అతన్ని నానాగడ్డి కరిపించింది చివరి కతను కాలికి బుద్ధిచెప్పక తప్పిందికాదు.

తేరుకున్న గౌరి "సమయానికి ఆదుకున్నావ్, ఇందా. బజ్జీలు తిను." అంది ఆ కుక్కతో.

"బాగుంది వరస. ఎనకటికో ఇల్లాలు — వరమిచ్చిన దేవుణ్ణొదిలిపెట్టి, పూజారికి పడి పడి మొక్కిందట," అన్నాడు కె. కె.

"అయితే, ఈ కుక్క....?"

"ఇప్పటివరకు నాది. ఇకమీద మనది."

"ఊఁ. ఇది చాలాసందికున్న జబ్బే. ఆపదలో వున్న ఆడపిల్లకు సాయం చేసినట్టు నటించి, వెంటనే మాటలు కలవడం."

"ఇలా ముక్కుకు సూటిగా మాట్లాడే ఆడపిల్లంటే నాకు చాలా యిష్టం."

"నాకు నీలాంటి డబ్బున్నవాళ్ళంటే అసహ్యం."

"ఏమిటీ! నేను డబ్బున్నవాడ్నా? నయం... కుమారరాజా — అన్నావుకాదు."

"మరి, ఆ జీపు?"

"తోలేది నేనే ... నువ్వు కొనిస్తే ఓనరే ఔతాను."

"ఒక మంచిరోజు చూసి అలాగే-కొనిస్తాను. ఇంతకీ, మనదే ఊరేంటి?"

"ప్రస్తుతానికి ఊరే."

"పెళ్ళాం పిల్లలూ ఇక్కడే వున్నారా?"

"ముందు మీఆయన ఉద్యోగమేమిటో చెప్తే, తరువాత మాఆవిడ అడ్రసు చెపుతాను."

"ఏడ్చినట్టుంది. కన్నెపిల్లకు — ఇల్లాలుకు తేడా తెలియకపోతే ఖర్మ"

"ఆడ నీడైనా పడని మగవాడ్ని పట్టుకొని, నీకు పెళ్ళాం పిల్లలున్నారా అనడం ఖర్మకాదూ?"

'మనవూరి పాండవులు'లో హలం



"ఊఁ. గుర్తుంచుకోదగ్గోడివే. మళ్ళీ కలుద్దాం!" అంటూ కె. కె. వైపు ఒక చిలిపి చూపు విసిరి, వయ్యారంగా బండి నెట్టుకొని సాగిపోయింది గౌరి.

శోభన్‌బాబుతో ఎం. ఎస్. రెడ్డి నిర్మించే కౌముదీ పిక్చర్స్ "రామబాణం" సువర్ణ చిత్రంలో కె. కె. (కృష్ణకిశోర్)గా కృష్ణంరాజు, సర్వసాక్షిగా మోహన్‌బాబు, గౌరిగా లత పాల్గొన్నారు. జయప్రద, రంగనాథ్, జమున, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, నాగేష్, పద్మాంజలి, జయమాలిని, బేబీ దుర్గ ఇతర నటవర్గం. భీశెట్టి, జయంపు కృష్ణ రాసిన కథకు చిత్రానువాదం, సంభాషణలు, గీతాలు మల్లెమాల రాశారు. సత్యం సంగీత దర్శకుడు. పి. ఎస్. ప్రకాష్ ఛాయాగ్రాహకుడు. సి. ఎస్ రెడ్డి సహదర్శకుడు. శిల్పం: బి. చలం. నిర్వహణ: జి. కృష్ణమూర్తి, బి. జి. నాయుడు. దర్శకత్వం: ఈశ్వరరెడ్డి.

హిచ్‌కాక్‌లా దేవర్

గూడకట్టు పంచ, మెడచుట్టూ కండువా, నుదుట విభూతిరేఖలు, విశాలమైన ఛాతీకి గంధం పూసుకొని, నోటినిండా "మురుగా!" అని సదా పిలుస్తూ, సుబ్రహ్మణ్యస్వామిని స్మరించే కే. శే. దేవర్ తను నిర్మించే ప్రతి చిత్రంలోనూ ఎక్కడో ఒకచోట 'సస్పెన్స్ కింగ్' ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్‌లా కనిపించడం మామూలు. ఆయన చివరి సినిమా డైలాగు "ఆట్టుకారి అలిమేలు" (పొట్టేలు పున్నమ్మ — తమిళం)లో "ఈవేళ షష్ఠి. నాకు ఉపవాసం"

ఆల్‌ఫ్రెడ్ హిచ్‌కాక్ దర్శకత్వం వహించిన "లైఫ్ బోట్" చిత్రం తొమ్మండుగురు పాత్రధారులచుట్టూ అల్లబడిన కథ. అందులో మరొకరికి స్థానం లేదు. హిచ్‌కాక్ ఎక్కడ, ఎలా కనిపించగలడని బుర్రలు వేడెక్కించుకున్న ఆ యూనిట్‌లోని వారందర్నీ చకితుల్ని చేశాడాయన. ఆ తొమ్మిదిమంది పాత్రధారులలో ఒకడు ఒక సీన్‌లో దినపత్రిక చదువుతుంటాడు. ఆ పత్రిక వెనుక (ప్రేక్షకులకు కనిపించేవైపు) ఒక "తప్పిపోయాడు" అనే ప్రకటన వుంటుంది. అందులో హిచ్‌కాక్ ఫోటో ముద్రించబడివుంది!

మరో తమాషా ... మధుర జిల్లాలో చిన్నమనూరు అనే గ్రామంలో తెలుగు తెలిసినవాళ్ళు చాలామంది వున్నారు. అంచేత, అక్కడున్న రెండు థియేటర్లలో ఒకదానిలో "పొట్టేలు పున్నమ్మ", మరొకదానిలో "ఆట్టుకారు అలిమేలు" తమిళ చిత్రాన్ని కూడా విడుదల చేశారిటీవల. ఆ చిత్రంలో పాల్గొన్న పొట్టేలు మేట్నీ షో సమయంలో రెండు థియేటర్లకు వస్తుందని ఆ థియేటర్లవారు ప్రకటనలు చేశారు. తమాషా ఏమిటంటే — ఆ సమయానికి ఆ రెండు థియేటర్లలో ఒక్కోదానికి ఒక్కో పొట్టేలు చొప్పున రెండు పొట్టేళ్ళు తీసుకురాబడ్డాయట. అసలు ఆ రెండు భాషల చిత్రాలలోనే కాక "మేరే రక్షక్" హిందీ చిత్రంలోనూ పాల్గొన్నది "రాము" అనే పొట్టేలు ఒక్కటే!

సర్వం కృష్ణమయం

కృష్ణాష్టమి రోజున ప్రారంభించబడిన "యోగేశ్వర కృష్ణ" హిందీ — ఆంగ్ల సినిమా స్కోప్ (స్టీరియో ఫోనిక్ సౌండ్) వర్ణ చిత్రానికి సమాచార ఆకాశవాణి శాఖామాత్యులు శ్రీ లాల్ 'కృష్ణ' అద్వానీ ప్రారంభోత్సవం చేశారు. ఈ చిత్రానికి స్క్రిప్టు పూర్తిచేసినవారిలో 'కృష్ణ' కాంత్ శుక్ల, రాజేంద్ర 'కృష్ణ' ముఖ్యులు.

నష్టం మీద నష్టం

"ది గ్రేట్ గాంబ్లర్" చిత్రాన్ని సి. వి. కె. శాస్త్రి ఏ ముహూర్తంలో ప్రారంభించాడోగాని అడుగడుగునా అవాంతరాలే. మొదట అమ్జద్‌ఖాన్ కారు ప్రమాదానికి లోనయినందున కొన్ని మాసాల పాటు షూటింగ్ స్తంభించిపోవడంతో కొంత నష్టం వాటిల్లింది. ఆ తర్వాత షూటింగ్‌లో మూవీ కెమెరా ప్రమాదవశాత్తు సముద్రంలో పడిపోయింది. ఎంత ప్రయత్నించినా దొరకలేదు. దానివల్ల మరికొంత నష్టం.

తొలిసారిగా విదేశంలో నిర్మించబడ్డ
తెలుగు చిత్రం!

తిరుపతి పిక్చర్స్

సాహసవంతుడు

టాడెవో ఈస్ట్మన్ కలర్

నిర్మాత: కె. విద్యాసాగర్ M.com., దర్శకత్వం: కె. బాపయ్య





'మా భూమి'లో హంస, సాయిచంద్



జి. వి. జి. పేజీ

"మనిషిలో మనిషి"లో సామాజిక బాధ్యతలు

"అరటి పండు తిన్న తర్వాత తొక్కను రోడ్డు మీద పడేస్తాం. ఇది యధాలాపంగానే జరగవచ్చు. కాని ఇందువల్ల వీధిన వెళ్ళేవారు జారి పడతారని, తద్వారా కాళ్ళూ చేతులూ విరుగుతాయనే ప్రాథమిక విజ్ఞానం ఎంత మందికి ఉంది ? ఇలాంటి విషయాలు చాలా చిన్నవిగా, సామాన్యమైనవిగా కనిపించవచ్చు. కానీ, వీటిని

'కరుణామయుడు'లో రాజబాబు




నివారించాలనే ధ్యేయం వెనుక ఎంతటి సామాజిక స్పృహ ఉందో కాస్త ఆగి ఆలోచిస్తే బోధపడుతుంది," అన్నారు మాధవి ఎంటర్ ప్రైజెస్ పతాకంలో "మనిషిలో మనిషి" చిత్రాన్ని నిర్మించిన పి. చిన్నపరెడ్డి, ఆ చిత్ర కథ గురించి ముచ్చటిస్తూ. కథ, స్క్రీన్‌ప్లే కూడా ఆయనే రాశారు. "రాజు ఒక ఫాక్టరీలో కార్మికుడు. అపురూపంగా చూసుకునే భార్యతో హాయిగా కాలం గడుపుతుంటాడు. ఆమె గర్భవతి. ప్రసవించే సమయంలో హఠాత్తుగా మరణిస్తుంది. ఒక ఇంజెక్షన్ ఆమె మృతికి కారణం. రాజు జీవితం అంధకారబంధురమై పోతుంది ... ఆమె మృతి వెనుక – సామాజిక బాధ్యతలు గుర్తించకుండా, కేవలం లక్షలు గడించాలనే ఒక దురాశాపరుని ఆగడం ఉందని బయటపడుతుంది. దాంతో మందులు అమ్మిన షాపు మేనేజర్‌ను రాజు చావ తంతాడు. ఐతే, అసలు దొంగ అతను కాదు. అతను కేవలం గుమాస్తా మాత్రమే. ఆవేశంలో తన్నిన ఫలితంగా రాజుకు జైలు శిక్ష విధించబడుతుంది. తర్వాత విడుదలవుతాడు. తన భార్య చావుకు కారణమైన కల్తీ మందులు తయారు చేసే వ్యక్తి కోసం అన్వేషిస్తాడు. ఈఅన్వేషణలో ఎందరో దొంగలు, బ్లాక్ మార్కెటీర్లు, ఖూనీకోర్లు, అవినీతిపరులు ఎదురౌతారు. వారి నిజ స్వరూపాలను బహిర్గతం చేయడమే కాకుండా చివరికి వారు తగు శిక్ష అనుభవించేలా చూస్తాడు రాజు, రంగడనే మిత్రునితో కలిసి. జీవితంలో పెచ్చు పెరిగిపోయిన అన్యాయాలు, అక్రమాలు, గుండాయిజంలకు విరుగుడుగా ప్రజలు ఎలాంటి కర్తవ్య నిర్వహణకు తయారుకావాలో – నేటి దేశ ప్రజల జీవితానికి దర్పణంగా తయారు చేశామీ చిత్రాన్ని," అన్నారు లోగడ తమ సోదర సంస్థ ఉషఃశ్రీ ప్రొడక్షన్స్ పతాకంలో "మానవుడు – దానవుడు" లాంటి ప్రయోజనాత్మక చిత్రాలను రూపొందించిన చిన్నపరెడ్డి. జయప్రద, రంగనాథ్ నాయికా నాయకులు. శ్రీకాంత్ సంభాషణల కర్త. పాటలను కొసరాజు రాశారు. సుఖదేవ్ ఛాయాగ్రాహకుడు. పి. సుబ్రహ్మణ్యం దర్శకుడు. ఈ చిత్రానికి తొలిసారిగా సంగీత దర్శకత్వం నెఱపిన రామసుబ్బు సుప్రసిద్ధ వయొలిన్ విద్వాంసుడు. లోగడ ఆకాశవాణిలో పని చేశారు. అనంతరం కీ. శే. అశ్వత్థామ సహాయకుడుగా ఉషఃశ్రీ ప్రొడక్షన్స్ వారి చిత్రాలన్నిటికీ పని చేశారు.

'సీతాపతి సంసారం'లో చంద్రమోహన్, శర్మ



సినిమా విశేషాలు



'రామబాణం'లో రంగనాథ్, శోభన్

రిక్షా రాజీకి ప్రెస్ ప్రశంసలు

సెప్టెంబర్ 17వ తేదీ రాజ్యలక్ష్మి థియేటర్లో "రిక్షా రాజీ" ప్రెస్ షో ఏర్పాటు చేసారు నిర్మాత శ్రీ జి. వి. యస్. రాజు. ఎలాంటి విసుగులేకుండా ఆద్యాంతం చిత్రాన్ని వుత్సాహంగా చూసారు పాత్రికేయులు. ఆ చిత్రాన్ని గూర్చి కొందరు పాత్రికేయులు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఈ క్రింద పొందుపరుస్తున్నాను.

"చక్కటి కథకు, అతిచక్కటి ట్రీట్‌మెంట్ ఇచ్చారు దర్శకుడు శ్రీ డి. యస్. ప్రకాశరావు. చివరిదాకా చిత్రంలో "టెంపోను" మెయిన్‌టేన్ చేసారు. సస్పెన్స్‌ను కూడా బహుచక్కగా మేనేజ్ చేసారు. నటీనటుల్ని వుపయోగించుకోవడంలో కృతకృత్యులయ్యారు"—ఒకపాత్రికేయుడికామెంట్.

"చిత్రంలో అన్ని మసాలాలు వున్నాయి. సెంటిమెంట్ వుంది కామెడీ (మోతాదుమించని) వుంది. మహిళలను ఆకర్షించే పెక్కు అంశాలున్నాయి. హాలం డాన్స్, జయమాలిని డాన్స్ మాస్‌ను వుత్తేజపరుస్తాయి," — మరొక పాత్రికేయుని అభిప్రాయం.

"చిత్రం చాలా బాగొచ్చింది. ఎన్ని చిత్రాలు పోటీపడ్డా, 10 వారాలు ఖచ్చితంగా ఆడుతుంది. పోటీ లేకుంటే, 100 రోజులు గ్యారంటీ" — ఇంకొక పాత్రికేయుని స్వాభిప్రాయం.

"జయచిత్ర నటన సుపర్బ్. కోర్టు సీనులో క్లాప్స్ తప్పవు. ఒక ఆడది రిక్షా త్రొక్కడం (పరిస్థితులదృష్ట్యా) తప్పుకాదు అనే దర్శకుని వాదాన్ని, తన నటనాపాటవంతో వాస్తవం చేసింది జయచిత్ర అంటే అతిశయోక్తికాదేమో. చంద్రమోహన్ చురుగ్గా నటించాడు. అల్లు రామలింగయ్య హాస్యం కొద్దిసేపే అయినా హాయిగా వుంది. నిర్మల, రోజారమణి, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, సారథి, హరిబాబు తమ తమ పాత్రలను క్షుణ్ణంగా అర్థంచేసుకుని నటించారు. సక్సెస్‌ఫుల్ చిత్రాల లిస్టులో నిస్సందేహంగా చేర్చుకోవచ్చు 'రిక్షారాజీ' చిత్రాన్ని" — వేరొక పాత్రికేయుని అంచనా.

నేను శాకాహారిని

అంటుంది కుమారి జయచిత్ర. మరి మాంసాహారమే ముట్టుకోరా అని ప్రశ్నించాను. "భలేవారండీ! నిక్షేపంగా తింటాను. కానీ వారంలో ఒక్క రోజు, నెలలో నాల్గు రోజులు, సంవత్సరంలో నలభై ఎనిమిది రోజులు మాత్రం శాకాహారమే తీసుకుంటాను. ప్రతి శనివారం శాకాహారం తీసుకోవడం నా ముఖ్యమైన అలవాట్లలో ఒకటి. ఆరోజు ఇష్టదైవత్వప్రార్థం మాంసాహారానికి దూరంగా వుంటాను" అంటుంది కళాజ్యోతి జయచిత్ర.

దీపావళికి రాముడు-రంగడు

చిత్రాన్ని విడుదల చేయ నిశ్చయించినట్లు నిర్మాత శ్రీ రఘు చెప్పారు. సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో బాలెన్స్ సాంగ్ ఒకటి షూట్ చేసారు అక్టోబరు 9 నాటికి ఫస్టు కాపీ వస్తుంది. అక్టోబర్ చివరన విడుదలౌతుంది.

"ఇద్దరు ప్రాణ స్నేహితుల స్నేహానికి దర్పణమే మా 'రాముడు — రంగడు' చిత్రం. కృష్ణంరాజుగారు, శ్రీధర్‌గారు చాలా బాగా నటించి మాకు తమ ఫుల్ కోపరేషన్ ఇచ్చారు" అన్నారు నిర్మాత రఘు.

శరత్‌బాబు, రంగారావు, సారథి, అర్జా జనార్దనరావు, గరగ, కాశీనాథ్ తాతా, ప్రభ, సంగీత, చంద్రకళ, నిర్మల, అనిత తదితర ముఖ్య పాత్రలను పోషించిన ఈ చిత్రానికి శ్రీ పి. సి. రెడ్డి దర్శకుడు, శ్రీ తమ్మా రంగారెడ్డి సమర్పకుడు. తారకరామా విడుదల.


రామతారకం చిత్రం ఎప్పుడు ?

"స్వర్గం — నరకం" చిత్రాన్ని నిర్మించిన నిర్మాతల్లో ఒకరైన బి. రామతారకంగారు త్వరలో ఓ బడ్జెట్ చిత్రాన్ని నిర్మించే ఆలోచనలో వున్నారు. "నా చిత్రంలో స్కోప్‌లు, కలర్‌లు వుండవు. పెద్ద ఆర్టిస్టులు వుండరు. ఏడువేలు లోపు డబ్బు తీసుకునే వ్యక్తే నా చిత్రానికి దర్శకుడు" అని మనసులోని మాటను ఖచ్చితంగా చెప్పారు రామతారకంగారు. "దేవుడు చేసిన బొమ్మలు" చిత్రంలో కూడా వీరు భాగస్తులే.





'కే.డీ. నెం. 1' లో ఒక దృశ్యం



'రావణుడే రాముడైతే'లో అక్కినేని నాగేశ్వరరావు

చక్రవర్తికి ఋణపడివున్న వర్ధమాన గాయకుడు

స్వర్గీయ, కోదండపాణికి, బాలు ఎంత ఋణపడి వున్నారో ... చక్రవర్తికి వర్ధమాన గాయకుడు ఆనంద్ అంతకన్నా ఎక్కువే ఋణపడి వుండాలి.

అన్నపూర్ణా సినీ ఎంటర్‌ప్రైజస్ నిర్మించిన ''కల్పన'' చిత్రంలో ... ఆనంద్‌కు చక్కటి అవకాశాన్ని చక్రవర్తి యివ్వబట్టే, అతగాడికి నేడు సినిమా రంగంలో సుస్థిరమైన స్థానం ఏర్పడింది.

సంగీత రంగంలో, మగ గాయకులలో బాలు అద్వితీయుడు ఆయన దొరకకపోతే ... సంగీత దర్శకులు చెప్పే రెండవ పేరు ఆనంద్ గావడం... గమనార్హం.

ఆనంద్ పెరగడానికి కారణం...సంగీత దర్శకుల ప్రోత్సాహమే గాక ... శ్రోతల ఆదరణ కూడా ప్రధాన కారణం అని చెప్పాలి.

సినిమా

ఎలాంటి పాట నయినా, కృషి చేసి రక్తి కట్టించడానికి ఆనంద్ ప్రయత్నిస్తాడు అని సంగీత దర్శకు లందరు అంటున్నారు గాబట్టి ... అతడికి బంగారు భవిష్యత్తు తథ్యము అనిపిస్తుంది.

ఈ మధ్య ఆనంద్ పాడిన ఎన్నో పాటలు... ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించాయి. వాటిలో కొన్నిటిని మాత్రం తెలుపుతున్నాను.

''సింహగర్జన...రాముడు రంగడు.. ప్రాణం ఖరీదు...తాయారమ్మ బంగారయ్య...మన వూరి పాండవులు...మరో సీత కథ...సీతాపతి సంసారం... శివ కేశవులు'' వంటి అనేక చిత్రాలలో ఆనంద్ పాప్యులర్ సంగీత దర్శకుల శిక్షణలో ఆశాజనకంగా పాడారు.

ఒక వైపు సినిమాలలో పాడుతూ ... మరో వైపు తన ఆర్కెస్ట్రాతో పెక్కుచోట్ల సంగీత కచ్చేరీలు యిస్తూ ... కృషితో పైకిరావడానికి ఆనంద్ చేస్తున్న ప్రయత్నానికి దైవానుగ్రహం తప్పక లభించాలని యీ కలం ఆశిస్తున్నది.

అమరుడైన మా తండ్రి ఆశలను అమలుపరచడమే మా ఆశయం

''అనుకోని విధంగా మా తండ్రి గారు మరణించినప్పటికీ, అమరులైన వారి ఆశలను మాత్రము ఎప్పటికీ నిరాశలు కానివ్వము. వారి కలలను నిజం చేయడమే మా ఆశయం. వారి అడుగుజాడల్లో నడవడమే మా కర్తవ్యంగా భావిస్తున్నాము. ఏ చిత్ర నిర్మాణాన్ని ఆపటం లేదు. ''కొండరాముడు'' చిత్రం షూటింగును అక్టోబర్ నుంచి కొనసాగించాలనుకుంటున్నాము'' అన్నారు మంచిమనిషి కీ. శే. శ్రీ దేవర్ పుత్రుడు శ్రీ దండపాణి.

దేవర్ నిజాయితీకి త్రివిక్రమరావు చెప్పిన ఉదంతం

''పొట్టేలు పున్నమ్మ'' చిత్రం అవుట్‌డోర్ షూటింగ్‌లో పాల్గొని, మరుసటిరోజు మద్రాస్‌లో వుండాలనే అవసరంలో శ్రీ దేవర్‌కు కూడా తెలియ చేసే టైమ్ లేక తన స్వంత ఖర్చులతో ఫ్లయిట్‌లో మద్రాసొచ్చారట శ్రీ ప్రభాకరరెడ్డి. ఈ విషయం శ్రీ దేవర్‌కు తర్వాత తెల్సిందట. వెంటనే తన డ్రయివర్‌తో చెప్పి ఫ్లయిట్ ఫేర్ వెంటనే ఇంటికి ఇచ్చి పంపించారట. నిజానికి ఇలా జరుగుతుందని ప్రభాకరరెడ్డి గారు వూహించలేదట. దేవర్ గారి నిజాయితీని చూచి నిశ్చేష్టుడయ్యారట'' అంటూ అమరజీవి శ్రీ దేవర్ నిజాయితీని గూర్చి ప్రస్తావిస్తూ పై వుదంతాన్ని వుదాహరణంగా పేర్కొన్నారు విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ త్రివిక్రమరావు.

మరచిపోలేను ఆ అభిమానం

శ్రీ దేవర్ మరణించారన్న వార్తవిని మీదు మిక్కిలి మథనపడ్డ వాళ్లల్లో శ్రీ మోహన్‌బాబు కూడా ఒకరు. అందుకు బలమైన కారణం వుందంటారు శ్రీ మోహన్‌బాబు. ''దేవర్‌గారితో, నేను పనిచేసిన చిత్రం ఒక్కటే (''పొట్టేలు పున్నమ్మ'') అయినా, మా ఇద్దరి మధ్యా ఎన్నో సంవత్సరాల అనుబంధం వున్నట్టనిపించేది. వారి సొంత కొడుకులా ట్రీట్ చేసేవారు నన్ను. ఎంతో చనువుగా రేయ్! ఇల్లు కొనుక్కోరా తొందరగా. డబ్బు కావాలా! ఎంత కావాలో తీసుకో. మొహమాటపడకు'' అంటూ ఎంతో ఆత్మీయతతో భుజం చరచి చెప్పేవారు. కల్మషం లేని, కపటం తెలియని అలాంటి మంచి మనిషి పోయాడంటే భూకంపమ్ వచ్చినంతగా కంపించి పోయాను నేను. ఆ అభిమానం మరచిపోలేను'' అంటారు బిజీ స్టార్ మోహన్‌బాబు.

'అంగడిబొమ్మ'లో సీమ





'నాయాల తాతయ్య'లో మాధవి, రంగనాథ్

క్లైమాక్స్‌కి 5 లక్షలు !

''దాదాపు అయిదు లక్షలు ఖర్చయింది ఒక్క క్లైమాక్స్ పాటకుమాత్రం. మద్రాసుకుసమీపంలో వున్న వండలూరు కొండల్లో రెండువేలమంది జూనియర్ ఆర్టిస్టులతో, క్లైమాక్స్‌ను చిత్రీకరించాము'' అన్నారు యస్. వి. యస్. ఫిల్మ్స్ అధినేతలు చంద్రకుమార్, వెంకటరమణ కుమార్, విజయకుమార్, జీవన్‌కుమార్ ''మూడుపువ్వులు – ఆరుకాయలు'' చిత్రం గూర్చి చెబుతూ.

శ్రీమతి విజయనిర్మల దర్శకత్వంలో హీరో కృష్ణ నాయకత్వంలో రూపురేఖలు దిద్దుకుంటున్న ఈ స్కోప్ వర్ణ చిత్రంలో 40 అడుగుల ''ఆంజనేయుడి'' విగ్రహానికి సంబంధించిన ఓ సన్నివేశం హైలైట్‌గా వుంటుందని నిర్మాతలు తెలియచేసారు.

మోదుకూరి జాన్సన్, రమేష్‌నాయుడు, యస్. యస్. లాల్, డా. సి. నారాయణరెడ్డి, తోట హేమచందర్ వరుసగా మాటలు, సంగీతం, ఛాయాగ్రహణం, పాటలు, కళ సమకూరుస్తున్నారీ భారీ వర్ణ చిత్రానికి. సెప్టెంబర్‌లో జరిగిన షెడ్యూల్‌తో ఈ చిత్రం పూర్తయినట్లే.

విడుదలకు ముస్తాబవుతూంది విశ్వనాధ్

''జూలైలో ప్రారంభించాము. సెప్టెంబర్‌లో లాస్ట్ షెడ్యూల్ పూర్తిచేసాము. తర్వాతి తతంగాలను (రీరికార్డింగ్, డబ్బింగ్) గూర్చే తొందరపడాలి ఇక'' అన్నారు ''లాయర్ విశ్వనాధ్'' చిత్ర నిర్మాత వై. వి. రావు, దర్శకుడు యస్. డి. లాల్.

లాయర్ విశ్వనాధ్‌గా నటరత్న ఎన్. టి. రామారావుగారు నటిస్తున్న ఈ వర్ణ చిత్రంలో జయసుధ, రంగనాథ్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, కాంతారావు, శరత్‌బాబు, రాజనాల, త్యాగరాజు, సాక్షిరంగారావు, విజయకుమార్, జగ్గారావు, కవిత, పండరీబాయి, విజయభాను, విజయలక్ష్మి, సుజాత, జయవాణి ముఖ్య పాత్రలను పోషిస్తున్నారు. గొల్లపూడి, సత్యం, దేవరావు, చలం, రాజగోపాల్, సాంకేతికబలం ఈ చిత్రానికి.

"ఓ మంజూ" ప్రోగెస్

''ఓ మంజూ''గా వెండితెరకు పరిచయం చేసారు కవిత అనే ఓ అమ్మాయిని దర్శకుడు శ్రీధర్. శ్రీధర్ హస్తవాసి మహత్యం, ఆ అమ్మాయి బోలెడన్ని తమిళ చిత్రాల్లో నటించింది. ''సీత గీత దాటితే'' చిత్రంలో హీరోయిన్‌గా నటించి నప్పటికీ తెలుగులో ఆశాజనకమైన స్థానం ఏర్పడలేదు కవితకు. ప్రస్తుతం తెలుగులో బిజీ స్టార్ అయింది. ప్రముఖ దర్శకుడు శ్రీ కె. విశ్వనాధ్ దర్శకత్వంలో శ్రీ డి. వి. యస్. రాజు నిర్మిస్తున్న చిత్రంలో హీరోయిన్‌గా బుక్ అయింది కవిత. సారథీవారి ''ఇద్దరూ అసాధ్యులే'' చిత్రంలో ఒక ముఖ్య పాత్రను, వై. వి. రావుగారి ''లాయర్ విశ్వనాధ్'' చిత్రంలో ఒక ప్రధాన భూమికను, ''శభాష్ గోపి'' చిత్రంలో ఓ చక్కటి పాత్రను, ''పవిత్ర ప్రేమ'' అనే చిత్రంలో కథానాయికగానూ నటిస్తూంది కవిత.

''అక్టోబర్ 1 నుంచి జనవరిదాకా కాల్‌షీట్లు ఖాళీ లేవండి. మొన్ననే ఓ మళయాళ చిత్రంలో నటించడానికి ఒప్పుకున్నాను. తమిళ చిత్రాల్లో కన్పించకపోవడానికి ప్రత్యేక కారణాలు ఏమీ లేవు. బహుశా జనవరి నుంచి తమిళంలో నటించే అవకాశాలు కన్పిస్తున్నాయి. విష్ణువర్ధన్ కాల్‌షీట్స్ ఓ. కే. అయితే కె. యస్ ఆర్. దాస్‌గారి దర్శకత్వంలో కన్నడంలో రెండు చిత్రాల్లో నటించే అవకాశం వుంది'' అంది సెప్టెంబర్ 29వ తేదీ తన మూడవ జన్మదినోత్సవాన్ని (పరిశ్రమ కొచ్చాక) జరుపుకున్న కవిత.

జగపతికి జనవరి నుంచి

'' నటసామ్రాట్ '' నాగేశ్వరరావుగారు ... జగపతి అధినేత శ్రీ రాజేంద్రప్రసాద్‌కు జనవరి నుంచి ... కాల్‌షీట్లు యిచ్చినట్లు తెలిసింది.

'' రామకృష్ణులు '' వంటి చిత్రాన్ని ప్రేక్షకులు ... జగపతి నుంచి ఎదురుచూడలేదని... వేలమంది, దర్శక...నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్‌కు ఉత్తరాలు వ్రాసారని తెలిసింది.

జనం కోరే విశిష్ట కథాబలం వున్న కుటుంబ గాధా చిత్రాన్ని రూపొందించడానికి, జగపతి అధినేత నిర్ణయించారు. ఒక పటుత్వం గల కథను ఆయన సృష్టించారు.

జనవరి ... ఫిబ్రవరి ... మార్చి మాసాలలో శ్రీ అక్కినేని యిచ్చిన కాల్‌షీట్లకు అనుగుణంగా, చిత్రీకరణ అన్నపూర్ణా స్టుడియోస్‌లో జరపడానికి, శ్రీ రాజేంద్రప్రసాద్ నిర్ణయించారు.


మల్లికార్జునరావు కొచ్చిన కొత్త చిత్రం

దర్శకుడు యం. మల్లికార్జునరావు ఒక కొత్త చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఆ చిత్రాన్ని నిర్మిస్తున్న సంస్థ పేరు జయా ఆర్ట్స్. ఆ సంస్థ అధినేత పేరు కె. నారాయణ మూర్తి. చంద్రమోహన్, సుమిత్ర, నరసింహరాజు, మాధవి, జి. నిర్మల, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, మోహన్‌రావు, శివరామిరెడ్డి చిత్రం లోని ముఖ్య పాత్రధారులు. నవంబర్ నుంచి సెట్స్‌కు వెళ్లే ఈ చిత్రానికి మహర్షి (కథ), సత్యానంద్ (మాటలు), కళాకర్ (కళ), కె. గోపాలరావు (కూర్పు) రాయప్రోలు గోపి (సహకార దర్శకత్వం) సాంకేతిక నిపుణులు.

– జనప్రియ ★

'జీవనలీల'లో కె.కె. శర్మ, సుధ





అపుత్రస్య....

ఉషాకిరణ్ * ఆరతీమూర్తి

'ఛీ ఛీ.... ఈసారికూడా ఆడపిల్లేనా... అపున్లే దరిద్రుడు డు తల కడగబోతే వడగళ్ళవాన కురిసిందని... నాలాంటివాడికి ఎంతమంది పుట్టినా అందరూ ఆడదెయ్యాలేగానీ ఒక్క మగవెధవా పుట్టడు.

పోనీ ఈసారైనా ఒక్కడు... ఒక్కడంటే ఒక్క మగనలుసు పుట్టగూడదూ! మేమేదో తిని ఏడుస్తున్నామని తనూ తినాలని పుట్టింది మరో మహమ్మారి ఆడగుంట. అసహనంగా అటూ యిటూ వరండాలో తిరుగుతూ ఆలోచించసాగేడు మధు. అతని చేతిలో అప్పుడే వచ్చిన టెలిగ్రామ్ వుంది.

ఆ అచార్లు పదిరూపాయలు దక్షిణా కొట్టేసి, "ఈసారి తప్పకుండా వంశోద్ధారకుడేనోయ్ పుట్టేది" – అని చెప్పినపుడు తనెంత సంతోషించాడు? వాగు పదిరూపాయలకోసం ఎన్ని మీనమేషాలు లెక్కబెట్టేడు? వెధవశాస్త్రం యెందుకు? తగలెయ్యనా? వంశోద్ధారకుడుకాదు వంశోద్ధారకురాలు పుట్టింది.

ఆ కోయసన్నాసి మాత్రం తక్కువతిన్నాడా? చేయి అటు తిప్పి, యిటు తిప్పి అరగంట చూసి, "పోతుకూనే దొరా... ఈ సారి తప్పదు ఈ కొండదొర వాక్కు... పుంజే పుట్టబోయేది." అంటే నిజమేననుకొని సంబరపడిపోయి వాడి చేతిలో ఐదురూపాయలు పెట్టడమేగాకుండా గట్టి చిరుగుల్లేని చొక్కా కూడా యిచ్చాడే తను. దరిద్రపు వెధవలు... భుక్తికోసం యెన్ని అబద్ధాలయినా చెబుతారు.

అయినా ఒకళ్ళననుకొని ఏం లాభం? తన ప్రారబ్ధం యిలా వుంటే! యెవడుమాత్రం ఏం చెయ్యగలడు? యెవడి పొట్టతిప్పలు వాడివి.

ఇంతకీ ఆ టెలిగ్రామ్‌లో సంగతి నిజమేనా? నిజంగా తనకు ఆడపిల్లేనా పుట్టింది? కొంపతీసి తనను ఏడిపించడానికి బావమరిదిగాని అలా యివ్వలేదుకదా? అబ్బే తనతో ఈ విషయంలో పరసాలాడే ధైర్యం వాళ్ళకెక్కడిది?

అందులోనూ సావిత్రిని పురిటికని పుట్టింటికి పంపేనాడే ఖచ్చితంగా చెప్పేడు తను. "ఈసారి తప్పకుండా మొగపిల్లవాడినే కనాలి. ఆడపిల్లను కన్నావో నీ ముఖంగానీ, దాని ముఖంగానీ ఛస్తే చూడను. ఇక మీరు అక్కడ చావాల్సిందే. ఇక్కడకు తీసుకువచ్చే ప్రసక్తేలేదు." – అని.

ఆ మాటలకు సావిత్రి హడిలిపోయింది. దాని కళ్ళల్లో నీళ్ళు సుళ్ళుతిరగడం తను చూడకపోలేదు. భార్య అంటే తనకు ప్రేమ లేకకాదు...భార్యను ఏడిపించడం తనకు ముచ్చటాకాదు. తనేం చేయగలడు? తన పరిస్థితి అలాంటిది.

తన తాతకు తండ్రి ఒక్కడే సంతానం. తన తల్లితండ్రులకు తానొక్కడే వంశోద్ధారకుడు. ఇక తనకు ఒక్క మగపురుగైనా పుట్టకపోతే తమ వంశం తనతో అంతరించిపోవల్సిందే.

సావిత్రి మొదట నీళ్ళు పోసుకున్నప్పుడే మొగపిల్లాడనుకొన్నాడు తను. ఆడబిడ్డ పుట్టింది. మొదట ఆడబిడ్డ శ్రీమహాలక్ష్మి అన్నారందరూ. పోనీలే ఈసారైనా మొగవెధవ పుట్టకపోడు అనుకొన్నాడు. రెండు, మూడు కాన్పులు కూడా ఆడముండలే పుట్టేరు.

కనీసం నాలుగో సారన్నా మొగసన్నాసి పుడ్తాడనుకొని ఆశతో వుంటే చావుకబురు చల్లగా వచ్చింది. మళ్ళీ ఆడపిల్ల... మధు మనసంతా వికలమైపోయింది.

ఇంతలో అతని తండ్రి రంగనాథంగారొచ్చారు. వస్తూనే, "ఏమిట్రా అలాగున్నావు? ఆ చేతిలో ఏమిటి టెలిగ్రామ్‌లాగుంది. కోడలుగానీ ప్రసవించిందా?" – అన్నాడాయన ఆతురతగా.

"ఆ... ఆఁ... ప్రసవించింది. గొప్ప నిర్వాకం చేసింది. చదివి ఆనందించండి." – తన అక్కసువంతా వెళ్ళబోసుకొంటూ టెలిగ్రామ్ తండ్రి చేతిలో కుక్కేడు.

కళ్ళజోడు సవరించుకొని కాగితం మడతలు విప్పి చదివారాయన.

"బ్లెస్సెడ్ విత్ డాటర్. మదర్ అండ్ బేబీ సేఫ్" – అని వుంది అందులో. ఆయన ముఖంలో రంగులు మారేయి.

"అయిందీ... ఈసారీ ఆడపిల్లే... ఏం ఖర్మరా యిది? ఒరేయ్ మధూ... ఇక నీకు మొగపిల్లలు పుట్టే యోగం లేదేమోరా! నాకు నువ్వొక్కడివే. నీతో ఈ వంశం...ప్చ్...ఏం చేస్తాం? ఏ జన్మలో చేసుకొన్న పాపమో..." – అన్నారాయన బాధపడుతూ.

ఈ మాటలు వింటూనే లోపలినుండి దూసుకువచ్చింది తల్లి శాంతమ్మ. "నాయనా యింకా ఎంతమందిని కనివా అంతా ఆడముండల్నే కనేటట్టుందిరా నీ పెళ్ళాం... అయినా చేసుకొన్నోళ్ళకు చేసుకొన్నంత మహదేవా అని. ఊరికే అన్నారా? తక్కువ నోములునోచి ఎక్కువ ఫలం కావాలంటే ఎక్కడనుండొస్తుందిరా? ఈ యింట్లో ఒక్క మగముండావాడు బుడి బుడి నడకలు నడిచే యోగం లేదురా" – అంది శాంతమ్మగారు. ఆ మాటలకు మధు అసహనంతో వూగిపోయాడు.

"అమ్మా... నా ఖర్మ ఎలా వుంటే అలా జరుగుతుంది. ఊరికే మీరు బాధపడి నన్ను బాధపెట్టకండి" – కసురుకొన్నట్లు అన్నాడు. కొడుకు అంత కోపంగా అనేసరికి ఆవిడ తెల్లబోయింది.

"ఇదేం చోద్యంరా నాయనా... ఆడపిల్లను కన్నది నీ పెళ్ళాం... దానిమీద విసుక్కోవాలిగానీ, కన్నతల్లిని నేనేం చేశానురా నిన్ను? అప్పుడే అందుకనే అన్నారు పెళ్ళాంబెల్లం తల్లి అల్లం అనేది. దానిమీద ఈగ కూడా వాలనీయవు. అయినా ఇంతకీ నేను కానిమాటేమన్నాను?" – అందావిడ కొంచెం స్వరం పెంచి సాగదీసినట్టు.

"అమ్మా నీకొక దణ్ణం. అసలే నా మనసు బాగోలేక నేనేడుస్తున్నాను. దానికితోడు ఈ గొడవొకటి. నన్ను సుఖంగా బ్రతకనిచ్చేటట్టు లేరు మీరు." – విసుక్కొంటూ బయటకు నడిచాడు మధు.

"అప్పుడే అది అట్లా వందమంది ఆడముండల్ని కంటుంది. వీడు వాళ్ళను నెత్తినెక్కించుకొని వూరేగుతాడు నాకెందుకు? ఏదో వీడి తర్వాత ఈ వంశం తెగుంబడిపోతుందన్న దుగ్ధ తప్పించి." – సణుక్కోసాగింది శాంతమ్మ.

ఆరోజంతా మనసు మనసులోలేదు మధుకి. తిండి కూడా సహించలేదు. రాత్రి పడుకొన్న తర్వాత సావిత్రి జ్ఞాపకం వచ్చింది. పురిటికి పంపేటప్పుడు తను అన్న మాటలకు యెంత బాధపడిందో... దానికితగ్గట్టు ఆడపిల్ల పుట్టడం వలన తను ఏమంటాడో అని భయపడుతూ వుండివుంటుంది.

పోనీ ఒక్కసారి వెళ్ళి చూసివస్తే... "నువ్వేం బాధపడకు సావిత్రీ. ఆడో మొగో ఏదో ఒకటి... ఆడపిల్లయితేమాత్రమేం?... మనకేం వయసయి పోలేదుగా యింకా పిల్లలు పుట్టరనుకోడానికి. ముందు ముందు మగపిల్లవాడు పుట్టొచ్చు." – అని ఓదార్చివస్తే మంచిదని నిర్ణయించుకొన్నాడు మధు.

మరునాడు ఉదయాన్నే బయలుదేరి అత్తవారింటికి వెళ్ళేడు. అతను అనుకొన్నట్టే సావిత్రి బిడ్డను ఒళ్ళోపెట్టుకొని కంటికీమంటికీ ఏకధారగా ఏడుస్తూ కూర్చొంది.

సముదాయించేసరికి తల ప్రాణం తోకకొచ్చింది మధుకి. ఆ రోజు సాయంత్రమే మధుతో అంది సావిత్రి "మీతోనే ఈ వంశం అంతరించి పోవడం నాకు సుతరామూ యిష్టంలేదండీ... మీ సహధర్మచారిణిగా మీ క్షేమం... మీ వంశ క్షేమం కోరడం నా ధర్మం... మీరు ఏమీ అనుకోకపోతే ఒక మాట చెబుతాను" – అని కళ్ళనీళ్ళు పెట్టుకొంది.

మధు మౌనంగా వుండిపోయాడు. తన భార్య ఏ విషయం చెప్పబోతోందో అతని వూహకు అందలేదు.

మళ్ళీ సావిత్రే అంది. "మీరు మరో పెళ్లి



చేసుకోండి... ఆమెద్వారానయినా పండంటి మగబిడ్డడిని కని వంశాన్ని నిలబెట్టండి''. ఆ మాటలు అంటున్నప్పుడు ఆమె స్వరం గద్గదికమయింది.

మధుకు ఆ మాటలు పిచ్చెత్తించినట్లయింది. సావిత్రిమీద విరుచుకుపడ్డాడు. ''అటువంటి మాటలనడానికి నీకు నోరెలా వచ్చింది ? నువ్వింకా బ్రతికేవున్నావుగా... నా కింకో పెళ్ళి ఎందుకు ? నేనేనాడన్నా నీతో అన్నానా రెండో పెళ్ళి చేసుకొంటానని ? అంతదాకా ఎందుకు ? పరాయి ఆడదానివంక ఎన్నడయినా కన్నెత్తి చూసి ఎరుగున్నానా ? యింకెప్పుడూ యిటువంటి మాటలనకు'' — అన్నాడు హెచ్చరిస్తున్నట్లుగా.

''అదికాదండీ... మిమ్మల్ని నొప్పించాలని నా వుద్దేశ్యం కాదు. మీతోనే ఈ వంశం నిర్వంశం అయితే ఆ పాపం నన్ను కట్టి కుడుపుతుంది. నేనా పాపం కట్టుకోలేనండీ... లేకపోతే ఏ భార్య తన భర్తను మరొక పెళ్ళి చేసుకొమ్మని చెబుతుందండీ !''—అంది సావిత్రి బావురుమంటూ.

మధు కళ్ళల్లో నీళ్ళు సుళ్ళు తిరిగేయి. ''భగవంతుడా అందరిలా నాకూ ఒక మగ నలుసు నిచ్చినట్లయితే యిన్ని తిప్పలు, యిన్ని బాధలూ వచ్చేవి కాదుకదరా !'' -- అనుకొన్నాడు.

ఆ రోజు రాత్రే బయలుదేరి వూరొచ్చేశాడు. ఇంటికి వచ్చిన దగ్గరనుండి తల్లీ తండ్రీ పోరు పెట్టడం ప్రారంభించారు మళ్ళీ పెళ్ళి చేసుకొమ్మని.

''ఛస్తే చేసుకోను'' — అని ఖండితంగా చెప్పేడు మధు.

''ఒరేయ్ యిది నీ ఒక్కడి సమస్య కాదురా నువ్వే నిర్ణయించుకోడానికి. యిది మన వంశానికి సంబంధించిన సమస్య. అందులోనూ కోడలు కూడా యిష్టపడిందాయె. ఇంకెందుకురా నీకీ మొండి పట్టు ? పెళ్ళాం రెండో పెళ్ళి చేసుకొమ్మని అంటే యింకో మగాడయితే ఎగిరి గంతేసి మహారాజులా పెళ్ళి చేసుకొంటాడు. నువ్వేమో నాకు రెండో పెళ్ళి వద్దు... మొదటి పెళ్ళామే కావాలి అని మంకుపట్టు పట్టడం ఏమీ బాగోలేదు. అయినా సావిత్రి ఎక్కడకు పోతుంది ? యింట్లోనుండి గెంటివేయడం లేదుకదా ! ఆ పిల్లా యింట్లోనే వుంటుంది. హాయిగా యిద్దరు పెళ్ళాలతో కాపురం చెయ్యొచ్చు'' — అంటూ పీడించసాగేడు తండ్రి. తల్లి అయనకు వంత పాడడం మధుకు మనశ్శాంతి లేకుండా చేసింది.

''నాన్నా నేను చేస్తున్నది గవర్నమెంట్ వుద్యోగం అన్నమాట మరిచిపోవద్దు. రెండో పెళ్ళి చేసుకొంటే వున్న వుద్యోగం వూడడమే గాకుండా కటకటాల వెనక్కి తోస్తారు తెలుసా ?'' — అన్నాడు మధు.

''ఆపరా నీ తెలివితేటలు. నేను వకీలును కనుక్కొని వచ్చేను. మొదటి పెళ్ళానికి యిష్టమైతే రెండో పెళ్ళి చేసుకొన్నా ఫరవాలేదని చెప్పేడు. ఇంకేం అభ్యంతరపెట్టకు. కుందనపు బొమ్మలాంటి చక్కని పిల్లను వెదికి పెళ్ళి చేస్తాను'' — అన్నాడు తండ్రి.

''నాన్నా నువ్వు వెయ్యి చెప్పు, లక్ష చెప్పు. నేను మరో పెళ్ళి చేసుకోను'' — అన్నాడు మధు.

నెల రోజులు గిర్రున తిరిగేయి. రెండో నెలలో భార్యను యింటికి తీసుకువచ్చాడు. అంతవరకూ తల్లీ తండ్రీ పోరుతో సతమతమవుతున్న మధు సావిత్రి పోరుకూడా భరించవల్సవచ్చింది. నాలుగు వైపులా తాకిడికి తట్టుకోలేక పునర్వివాహానికి తన అంగీకారాన్ని తెలిపేడు మధు.

ఎన్నో సంబంధాలు చూశారు. ఆఖరికి ఒక సంబంధాన్ని స్థిరపరచుకొని, నిశ్చయ తాంబూలాలు పుచ్చుకొన్నారు. ఆనాటినుండి తను భార్యకు ఏదో ద్రోహం చేస్తున్నానన్న భావం మధు మనసులో ముద్ర వేసుకుంది. కానీ, సావిత్రే అతన్ని అంతగా ప్రోత్సహించడంవలన కొంతవరకూ ఆ భావాన్ని చంపుకోగలిగేడు.

సావిత్రితో పెళ్ళయిన తర్వాత, మొదటి రాత్రి అతననుకోలేదు తన జీవితంలో మరో మొదటి రాత్రంటూ వుంటుందని. కానీ విధి చిత్రమైనది.

కాలం గిర్రున తిరిగింది. మధు రెండో భార్య వసుంధర కూడా కలుపుగోలు మనిషి కావడం వలన ఆ యింట్లో ఎవరికీ అసౌకర్యం కలుగలేదు. సావిత్రి, వసుంధర సొంత అక్కా చెల్లెళ్ళలాగా మసలుకొనేవాళ్ళు.

వసుంధరకు నెల తప్పింది. ఈ వార్త ఆ యింట్లో అందరినీ ఆనందంలో ముంచెత్తింది. అందర్లోకి ఎక్కువ సంతోషించింది సావిత్రి.

ఆనాటి నుండి వసుంధరను కాలు కూడా కింద పెట్టనివ్వకుండా అపురూపంగా చూడసాగేరు అందరూ.

వసుంధరకు వాళ్ళ ప్రవర్తన యెంతో అసౌకర్యం కల్గించినా, తప్పక వాళ్ళు చెప్పినట్టు వినవలసివచ్చింది.

నెలలు నిండుతున్నకొలదీ ఆమెను అద్దాల బీరువాలోని గాజుబొమ్మలాగా చూడసాగేరు. ''అమ్మాయ్ వారానికొకసారైనా వెళ్ళి డాక్టరుకు చూపించుకో తల్లీ ... అందులోనూ యిది మొదటి కానుపాయె ... ఆడదానికి పురుడు మరో జన్మ లాంటిదంటారు. బద్ధకించకుండా మందులు జాగ్రత్తగా డాక్టరు చెప్పినట్లు వాడు.'' — అత్తగారు రోజుకు నాలుగుసార్లన్నా చెప్పేది.

''వసుంధరా ... పండంటి మగపిల్లవాడిని కని మా వంశం నిలబెట్టు తల్లీ.'' — అంటుండేవారు మామగారు.

''చెల్లాయ్! నీకు మగపిల్లడే పుడ్తాడు తప్పకుండా. అలా పుట్టాలని రోజూ భగవంతుడిని ప్రార్థిస్తున్నా'' — అనేది సావిత్రి.

''వసూ ... నాలాంటి ... పోనీ నీలాంటి మగబిడ్డను కన్నావంటే చాలు, నిన్ను ఈ జన్మలో యింకేమీ అడగను.'' — అనేవాడు మధు.

వాళ్ల మాటలకు సిగ్గుతో చిమిడిపోయేది వసుంధర. లోలోపల ఆమెకు బెదురుకూడా లేకపోలేదు.

పురిటికి పుట్టింటికి తీసుకెళ్తామని వసుంధర తల్లితండ్రులు వొచ్చినా ''ఆ ముద్దూముచ్చటా మా యింట జరగల్సిందేనని'' — పట్టుబట్టారు మధు తల్లితండ్రులు. మధుకు కూడా పంపడానికి యిష్టంలేకపోయింది.

వసుంధరకు నెలలు నిండాయి. ఓ శుభ ముహూర్తాన ప్రసవించింది. అందరూ మెటర్నిటీ రూమ్‌లో నుండి ఎటువంటి వార్త వస్తుందోనని ఆతురతతో ఎదురుచూడసాగేరు.

మధు కాలుకాలిన పిల్లిలా హాస్పిటల్ వరండాలో పచార్లు చేయసాగేడు. మెటర్నిటీ రూం తలుపులు తెరచుకొన్నాయి. డాక్టరు చేతులు తుడుచుకొంటూ బయటకు వచ్చింది.

వస్తూనే ''కంగ్రాట్స్ మిస్టర్ మధూ ! యు ఆర్ బ్లెస్సెడ్ విత్ ఫిమేల్ ఛైల్డ్'' — అంది నవ్వుతూ.

నెత్తిన పిడుగు పడ్డట్టయింది మధు పరిస్థితి. మూలిగే నక్కమీద తాటిపండు పడ్డట్టు మరో ఆడపిల్లా ... అతని మనసు బాధతో నిండిపోయింది.

సావిత్రికి నోట మాట రాలేదు. మధు తల్లితండ్రులు ఎంతో విచారించారు. ''దరిద్రుడికి ఏ రేవు కెళ్ళినా ముళ్ళపరిగెలే పడ్డాయట. అట్లా వుంది వీడి పరిస్థితి. మళ్ళీ ఆడదెయ్యమే పుట్టింది. అంతా మన ఖర్మ.'' — అంది తల్లి.

తండ్రి కూడా ఆదోరకంగా మాట్లాడేడు. మధు పరిస్థితి అగమ్యగోచరంగా తయారయ్యింది. వసుంధరను హాస్పిటల్ నుండి ఇంటికి తీసుకొచ్చారు. ఇంట్లో తల్లీ తండ్రీ సూటిపోటీ మాటలనడం మధు గమనించకపోలేదు.

కానీ తనేం చెయ్యగలడు ?

రోజులు గడుస్తున్నాయి. సావిత్రికి నెల తప్పింది. అందరి గుండెల్లోనూ రాయి పడింది, సావిత్రికి కూడా అదే నమ్మకం.

ఒకరోజు భర్తతో అంది ''ఎలాగూ నాకు ఆడపిల్లే పుడుతుందండీ, మనకేం పిల్లలు తక్కువ గనుకనా, నేను అబార్షన్ చేయించుకొంటాను.'' —

ఎక్కడినుండి విన్నదో శాంతమ్మ బాణంలా దూసుకువచ్చింది. ''అటువంటి ఆలోచనలు

[34 వ పేజీ చూడండి]

హైద్రాబాద్ సినిమా

శివ కేశవులు

'సూర్యచంద్రులు', 'రామకృష్ణులు' మాదిరిగా ఇదికూడా ఇప్పుడు చకచకా తయారవుతున్న ఒక తెలుగు చిత్రం పేరు. అడుసుమిల్లి లక్ష్మికుమార్ మారుతీ ప్రొడక్షన్స్ ఆరవ చిత్రం ఇది. ఈ చిత్రం ప్రారంభోత్సవం సెప్టెంబరు 20న ఇక్కడి భాగ్యనగర్ స్టూడియోస్‌లో జరిగింది. న్యాయశాఖామంత్రి నాదెండ్ల భాస్కరరావు కామెరా స్విచ్ ఆన్ చేయగా ముఖ్యమంత్రి డా. మర్రి చెన్నారెడ్డి క్లాప్ కొట్టారు. తొలి షాట్ శివ పాత్రధారి మురళీమోహన్‌పై తీశారు.

ఒకానొకప్పుడు కృష్ణాజిల్లా రాజకీయాలకే పరిమితమై వుండిన అడుసుమిల్లి వంశస్తుల ప్రాభవం ఇప్పుడు రాష్ట్రం అంతటా వివిధ రంగాలకు విస్తరించివున్నందున ప్రారంభోత్సవానికి ఆయా రంగాలలో హేమాహేమీలైన వారెందరో వచ్చారు. తండ్రి విశ్వేశ్వరరావు, సోదరుడు గోపాలకృష్ణ, లక్ష్మికుమార్‌కి ఆసటబాసటగా నిలిచి వారందరికీ ఆదరపూర్వకమైన స్వాగతోపచారాలు చేశారు.

జి. సి శేఖర్ దర్శకత్వం వహించే ఈ చిత్రం ఫ్యూజీ కలర్‌లో వుంటుంది. కథ, మాటలు — సత్యానంద్. కామెరా — కన్నప్ప. పాటలు — వేటూరి సుందరరామమూర్తి. సంగీతం—చక్రవర్తి, కళ — రాజేంద్రకుమార్, కూర్పు కోటగిరి గోపాలరావు.

మిగతా తారాగణం — చంద్రమోహన్, సత్యనారాయణ, రావుగోపాలరావు, రాజబాబు, ప్రభ, జయమాలిని, పండరీబాయి, విజయలక్ష్మి.

అంతులేని వింత కధ

తెలుగు ఫిలిం రంగంలో జగజ్జెట్టి అనిపించుకున్న కె. రాఘవ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ ఆరవ చిత్రం పేరు యిది. సెప్టెంబరు 27 న భాగ్యనగర్ స్టూడియోస్‌లోనే ప్రారంభమయింది. ముఖ్యమంత్రి చెన్నారెడ్డి కామెరా స్విచ్ ఆన్‌చేయగా తెలుగు ఫిలిం నిర్మాతల మండలి అధ్యక్షుడు డి. వి. ఎస్. రాజు క్లాప్ కొట్టారు. లక్ష పాతికవేల రూపాయలు పెట్టి వేసిన బ్రహ్మాండమైన భవంతి సెట్టులోని డ్రాయింగురూములో శ్రీవిద్య, సత్యనారాయణలపై తొలి షాట్ తీశారు.

దాసరి నారాయణరావు ప్రభృతి పలువురు యువకులకు అవకాశమిచ్చి, ప్రోత్సహించి రచయితలుగా, దర్శకులుగా రూపొందించిన రాఘవ ఈ చిత్రంలో మరొక యువకుడు మోహన్‌దాస్‌కి ఈ చిత్రం కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం అప్పగించారు. కామెరా కె. ఎస్. రామకృష్ణారావు. పాటలు — సి. నారాయణరెడ్డి. సంగీతం — రమేష్‌నాయుడు. కళ — కె. ఎల్. ధర్. కూర్పు — బాలు.

ఈస్ట్‌మన్ కలర్‌లో తీసే ఈ చిత్రంలో ఇతర ప్రధాన పాత్రధారులు — నరసింహరాజు, మాధవి, జయంతి.

దెయ్యం దొరికింది

నాకుకాదుసుమండీ. పెనుమత్స భాస్కరరాజు, కృష్ణంరాజు సోదరులకు. ఎట్లాగో ఏమిటో ఆ కధా, కమామిషూ అంతా వారి సుచిత్ర ఎంటర్‌ప్రయిజెస్ రెండవ బాలల చిత్రం తెలుపుతుంది.

వారి తొలి బాలల చిత్రం 'ది నాటీ షెయిర్' (పెంకె పిల్లలు) పలు ప్రశంసలు పొందిన సంగతి తెలిసిందేగదా. అందులో నటించిన బేబీ సుచిత్ర, మాస్టర్ శశాంక్ రెండవ చిత్రంలో కూడా ప్రధాన పాత్రలు పోషిస్తారు. ఆ ఇంగ్లీషు చిత్రానికి కథ, మాటలు, పాటలు సమకూర్చి దర్శకత్వం నిర్వహించే కృష్ణంరాజే ఈసారి తెలుగు, హిందీ, ఇంగ్లీషు — మూడు — భాషలలో — రంగులలో — తీసే చిత్రానికి కూడా ఆ అన్ని బాధ్యతలూ నిర్వహిస్తారు. ఇంగ్లీషులో 'ది ఘోస్ట్' అని పేరు పెట్టారు. మన దేశంలో పూర్తి బాలల చిత్రాన్ని ఒకేసారి మూడు భాషలలో నిర్మించటం ఇదే ప్రథమం అంటున్నారు.

— ఎం. ఎస్. శర్మ

'లాయర్ విశ్వనాధ్'లో జయసుధ






దీపావళి

కాంతుల తోరణాలకు, ప్రకాశవంతమైన మెరుపులకు
సంపూర్ణ ఆనందానికి అది పండగ. ఈ పర్వ దినానే
క్రొత్త ఆశలు వెలిగించు కొనేది. పాత వాటికి ప్రాణం
పోసేదీ. కానుక లివ్వటానికి ఇది మంచి తరుణం.
ఈ దీపావళికి ఒక హెచ్ ఎమ్ టి వాచ్‌ని కానుకగా ఇవ్వండి.
మగ ధీరులకు దీటైన పలు క్రొత్త రకాలు. స్త్రీలకు సొగసైన
17 జ్యూయల్సు కల్గిన విశిష్టమైన తయారీల్లో వాచీల పంక్తులు.
కోమలమైన అతివల హస్తాలకు అందాలు.
అన్నీ అత్యుత్తమమైన హెచ్ ఎమ్ టి వారి
సాంప్రదాయకమైన మేటి తయారీలోవే.
మీకు ప్రియమైన వారికి ఒకటి కానుకగా ఇవ్వండి.

హెచ్ ఎమ్ టి వాచీలు
ఈ పర్వదినానికి కానుకలు



మార్కెటింగ్ డివిజన్

రాష్ట్రమునకు
టైమును సూచించువారు.

అపుత్రస్య...

[31వ పేజీ తరువాయి]

పెట్టుకోవద్దు." – అంటూ తిట్టింది. ఇక ఆ ఊహకు స్వస్తిచెప్పక తప్పలేదు.

నెలలు నిండాయి సావిత్రికి. ప్రసవమయ్యే సమయం దగ్గరకొచ్చింది. ఈసారి యెవ్వరూ ఏవిధమైన ఆర్భాటమూ చెయ్యలేదు. మధు కూడా పెద్దగా ఏమీ పట్టించుకోలేదు. నొప్పులు వచ్చే సమయంలో వసుంధరే సావిత్రిని హాస్పిటల్‌కు తీసుకెళ్ళి జాయిన్ చేసింది.

ఆరోజు సాయంత్రమే సావిత్రి ప్రసవించింది. సావిత్రికి దబ్బపండులాంటి మగ పిల్లవాడు పుట్టేడు. 'ఇంకానయం అబార్షన్ చేయించుకొన్నానుకాదు' – అనుకొంది సావిత్రి.

"ఇదంతా నా ప్రజ్ఞే. ఆరోజు నేను తిట్టకపోతే ఈ మనవడు నాకు దక్కేవాడా" – అంది శాంతమ్మ మురిసిపోతూ. ●

వారఫలం

27-10-1978 శుక్రవారం మొదలు
2-11-1978 గురువారం వరకు

మేషం :- వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. మీ అంచనాలు తారుమారు కాగలవు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం జరుగుతుంది.

వృషభం :- ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిధునం :- రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. మీ మంచి తనమే మీకు యిబ్బందిని కలిగించగలదు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం :- మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు—సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం :- మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. రావలసిన డబ్బు అందగలదు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :- ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల :- వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం :- అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు. స్త్రీలకు—దైవ కార్యాలు నెరవేరతాయి. బంధువులకు చికాకులు యేర్పడతాయి.

ధనుస్సు :- మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. మిత్రుల సహాయం లభిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

మకరం :- మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో నూతన వ్యవహారాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కుంభం :- ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ప్రయాసకు గురికాగలరు. సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

మీనం :- మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

—మహేష్

ఇంటర్వ్యూ

(16వ పేజీ తరువాయి)

లకు బలం లేకుండా పోతుంది. "జీవన్ భద్రాణి పశ్యతి" అనికదా అన్నారు. "బయలాజికల్ నీడ్స్. మానసిక ఔన్నత్యానికి ఎప్పుడూ పై మెట్లులోనే వుంటాయి. అందుకే ఇలాంటి బలహీనతలు తప్పవు బాబూ" అని కూడ అన్వయించారు సుదర్శనంగారు. ఆ రోజే ఆయన తమ వూరికి తిరిగి పోయారు.

రెండు రోజులుగా నాయర్‌ని ఎలా కదిలించాలా అని ఆలోచించి చివరకు ఓ చిన్న వుత్తరం రాసి పంపాడు ప్రసాదరావు. తన అవసరాన్ని గురించి, ఆరోజు మధ్యాహ్నం సెక్రటేరియట్‌కి వెళ్ళాలని బయలుదేరుతుంటే అప్పుడే కారు దిగుతూ కనపడ్డాడు నాయర్. "నీవు కూడా నా బ్రూటస్" అన్న సీజర్ చూపులు చూసినట్లనిపించింది నాయర్ తనకేసి చూడగానే కాని నాయర్ మామూలుగా చిరునవ్వునవ్వి "ప్రసాదరావు నీ చిట్ చూశాను. ఓ కే. దానికో పరిష్కార మాలోచించాను. రేపు తెలుస్తుంది నీకు. గెటలాంగ్ బాయ్" అన్నాడు ఆఫీసులో కెళ్తూ "థాంక్స్ నాయర్" అన్నాడు పేలవంగా ప్రసాదరావు.

పరిష్కార మాలోచించానంటూ దేమిటి ఇస్తాననక, కొంపతీసి మొండిచెయ్యి చూపుతాడో ఏమో? కాని తనింక చెయ్యగలిగిందేమిలేదు. "ఇచ్చినా, లేదన్నా నాయరే గతి" అనుకొన్నాడు ప్రసాదరావు. సుదర్శనంగారు వూరెళుతూనే వుత్తరం కూడా రాశారు. మరోసారి తమ అవసరాన్ని గుర్తుచేస్తే సహాయాన్నర్థిస్తూ, చాల ఆశలు పెట్టుకొన్నట్లుగా వుంది ఆ వుత్తరం చూస్తే.

మరుసటి రోజు ఆఫీసులో ఏదో పని చూసుకొంటుంటే, పర్సనల్ డిపార్టుమెంటు నుండి ఫోన్‌కాల్ వచ్చింది. ఆ డిపార్టుమెంటులో పని చేసే అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు సలీంమాట్లాడాడు. "నమస్కారం ప్రసాదరావుగారు. గుడ్ న్యూస్. మేము అకౌంటెంట్ పోస్టుకి వచ్చేవారం ఇదేరోజు ఓపన్ రిక్రూట్‌మెంటుకోసం ఇంటర్వ్యూ జరుపుతున్నాం. మీకు తెలిసే వుంటుంది. ఇంటర్వ్యూ కమిటీలో నేనుకాక మరిద్దరుంటారు ఛైర్మన్‌తో సహా. ఈ కమిటీకి

మిమ్మల్ని ఛేర్‌మెన్‌గా ఎన్నుకొన్నారు. అప్లికేషన్లన్నీ ప్రాథమికంగా పరిశీలించబడి ఒక్కో అభ్యర్థి వివరాలు రాసిన ఫైలు తీసుకొని మీవద్దకొస్తాను. మరో అరగంటలో మీరు రెడీగా వుండగలరా?'' అని అడిగాడు. ప్రసాదరావుకి ఆశ్చర్యము ఆనందమూ ఒక్కసారి కలిగాయి.

''ష్యూర్— థాంక్యూ ఫర్ ది న్యూస్. త్వరకరండి. మీకోసం ఎదురు చూస్తుంటాను'' అన్నాడు బదులుగా. ఐతే నాయర్ ఆలోచించిన పరిష్కారం ఇదన్నమాట. ఎంత సహృదయుడు పాపం అనుకొన్నాడు ప్రసాదరావు. ఇంటర్వ్యూ కమిటీ ఛేర్మన్‌దే చివరి నిర్ణయం. అభ్యర్థుల్ని ముగ్గురూ ప్రశ్నలువేసి మార్కులు వేసినా ఛేర్మన్ మరే కారణాలు చూపాల్సినవసరం లేకుండా అభ్యర్థుల్ని సెలక్షన్ చెయ్యవచ్చు. సెలక్షన్ల గురించి మానేజింగ్ డైరక్టర్‌కి నేరుగా లిస్టు పంపుతాడు ఛేర్మన్. ఏ పరిస్థితుల్లోనూ పై అధికారులకుగాని, పర్సనల్ డిపార్టుమెంట్ వాళ్ళకుగాని ఈ లిస్టును మార్చే అధికార ముండదు. ఇకనేం సుదర్శనంగారి అబ్బాయికి ఇచ్చేసేపోలా ఈ ఒక్కసారికి అనుకొని తృప్తి చెందాడు ప్రసాదరావు.

పదినిముషాల్లోపలే ఫైల్స్ తీసుకొని సలీం వచ్చాడు ప్రసాదరావు ఛేంబర్‌లోకి. కనీసార్హతలున్నవారు అరవైమంది దరఖాస్తులు పంపుకొన్నారు. పాతికమందిని మొదటి వడపోతలోనే తీసివేయడమూ, మరో ముప్ఫైఐదుగురికి ఇంటర్వ్యూకి రమ్మని కోరడమూ అంతా అప్పుడే జరిగిపోయింది. వాళ్ళ గురించిన విశేషాలని క్రోడీకరించి రాసిన ఫైలుని జాగ్రత్తగా చదివాడు ప్రసాదరావు. అప్పుడే మొదలైంది అతడికి పెద్ద డైలమా. సుదర్శనంగారి అబ్బాయి, కేవలం ఎం. కాం. సెకండు క్లాస్ అన్నది తప్ప మరే అర్హతలు లేవు. ముందు అనుభవమున్న అభ్యర్థులు పదిమందున్నారు. సి. ఏ. లూ, ఐ. సి. డబ్ల్యు.డి, లు వగైరా ఎక్కువ క్వాలిఫికేషన్లున్నవారు పన్నెండు మంది వున్నారు. ఏ రకంగా తను సుదర్శనంగారి అబ్బాయికి సెలక్షనివ్వాలో తెలీలేదు. ఇవ్వదలచుకుంటే తప్పక ఇంటర్వ్యూలో మిగతా అభ్యర్థుల్ని ఏరిపారేసేలా ప్రశ్నించాలి. ఇదంతా చాల అన్యాయంగా తోచింది. తప్పదు మరి అనుకొన్నాడు. తన అంతరాత్మకు వ్యతిరేకంగానే అరగంట బ్రీఫింగ్ తరువాత ఫైళ్ళు ప్రసాదరావు దగ్గర వదిలేసి సలీం సెలవు తీసుకొన్నారు.

చెయ్యాల్సిన పాపం తన చేతుల మీదుగా చెయ్యలేక నాయర్ ఈ పన్నాగం ఆలోచించాడనిపించింది ప్రసాదరావుకు. లంచవర్లో మామూలుగా తన కార్లో ప్యాట్టీకెళ్ళటం అలవాటు ప్రసాదరావుకు. ఆ రోజు కు ఫ్లాస్కులో కాఫీ తెప్పించుకొని బిస్కెట్లు తింటూ కూర్చున్నాడు బైటికెళ్ళకుండా. లంచ్ బ్రేక్ పూర్తి కావస్తుండగా శర్మ వచ్చాడు ప్రసాదరావు గదిలోకి.

''రా శర్మా'' అని ఆహ్వానించాడు అతన్ని. శర్మ సేల్సు; పర్చేజెస్ సెక్షన్‌కు అధికారి. ప్రసాదరావుకు ప్రాణస్నేహితుడు. వయసులో కాస్త పెద్దవాడే కానీ, ఇద్దరూ ఒకే వూరివాళ్ళు కావడంవల్ల మంచి స్నేహితులయ్యారు. ఒకప్పుడు ప్రసాదరావు భార్యకు గొప్ప సుస్తీ చేసి ఇంట్లో చేసే దిక్కులేనప్పుడు శర్మ తన యింటికి తీసుకుపోయి ఆమెకు సొంత కూతుర్లా ఇంట్లో చేయటమేకాక నెలరోజులు ప్రసాదరావుని హోటల్లో ఒక్కపూట కూడ భోజనం చెయ్యనివ్వలేదు. ప్రసాదరావు కతన్ని చూస్తే చాల అభిమానం కూడానూ.

''ప్రసాదరావ్! నిన్ను సెలక్షన్ కమిటీకి ఛేర్మన్‌గా వేశారటకదూ! కంగ్రాట్స్. నా కిందాకే తెలిసింది. అయాం వెరీ హాపీ. ఎందుకో తెలుసా?'' అన్నాడు నవ్వుతూ శర్మ. ప్రసాదరావు అంత సంతోషించలేకపోయాడు.

''ఆఁ ఏం ఛేర్మన్‌షిప్‌లెద్దూ. గొడవగా వుంది వ్యవహారమంతా'' అన్నాడు చిరునవ్వుతోనే.

''ఇలాంటి ఛాన్స్ వచ్చాక అనాల్సిందంతేలే. పోనీలే నాకెందుకదీ'' అన్నాడు శర్మ కాస్త ముఖం ముడుచుకొని.

''అబ్బే! శర్మా ఏమిటసలు సంగతి? నేనేమన్నా నిప్పుడూ? అంత కోపమెందుకూ?'' అని అనునయించాడు ప్రసాదరావు. చివరకు తేలింది అసలు విషయం. శర్మ బావమరది కూడా అకౌంటెంట్ పోస్టుకి అప్లయి చేశాడు. చాల అవసరంగా ఆ అబ్బాయి కివ్వాలి వుద్యోగం. నాయర్ చాల నిర్మొహమాటమైన వ్యక్తి. నాయర్ దగ్గరకైతే శర్మ అసలు వెళ్ళేవాడే కాదు. ప్రసాదరావు కనుక తప్పక చేస్తాడన్న ధైర్యంకొద్దీ అడిగాడు. చెయ్యక తప్పదు. పైగా యిది ప్రసాదరావుని శర్మ మిసెస్ కోరిన ఒకే ఒక వరం. చేసి తీరాలట. అదీ శర్మ మాటల సారాంశం. ప్రసాదరావుకి గుండెలు గుభేలుమన్నాయి. ఐనా తమాయించుకొని వుద్యోగాలకోసం వచ్చిన అభ్యర్థుల్ని గూర్చి టూకీగా చెప్పాడు శర్మకు. ''నాకు తెలుసులేవోయ్ అవన్నీ నా సెక్షన్‌లో ప్రతియేడు ఎంతమందిని సేల్సు వైపు నేను రిక్రూట్ చెయ్యటంలేదు. కమిటీ ఛేర్మన్ అంటే ఏమిటో నీకు మొదటిసారి కాబట్టి తెలీకపోవచ్చుకాని. సలీంని పిలిపించి రూల్స్ అన్నీ తెలుసుకో. నేను చెప్పింది గుర్తుంచుకో. ఈ చీటీలో మావాడి డిటైల్స్ ఇచ్చాను. జాగ్రత్త. అడ్వాన్స్‌గానీ, నా శ్రీమతివి కృతజ్ఞతలు కూడా తెలియజేస్తున్నాను. మరి వస్తానుండని'' వెళ్ళిపోయాడు శర్మ.

ఉన్న ఒక్క పోస్టుకు ముప్ఫైఐదు మంది ఇంటర్వ్యూ కొస్తున్నారు. దానితో ఏమాత్రం పనికిరాని ఇద్దరు; చివరకు మిగిలేలా వుంది. అసలే నిజమైన అర్హత ఉన్న వాళ్ళనెలా పక్కకు నెట్టాలా అని

చాలా పెద్ద కోడిగుడ్డు



ఈ గుడ్డు బరువు 150 గ్రాములు. తెనాలికి దగ్గరలో వున్న వల్లభాపురం గ్రామంలో, ఒక 'లెగ్‌హార్న్' కోడి పెట్టిన యీ 'గుడ్డు' వెడల్పు 9 సెం. మీ. వుంది. 'కోడి'కి శస్త్రచికిత్సచేసి గుడ్డును బయటికి తీశారట !

[ఫొటో : బోసేపల్లి మురళి]

అగ్ని పర్వతాల నుంచి విద్యుచ్ఛక్తి!

హవాయిలో కిలాయువా అని ఒక బ్రహ్మాండమైన అగ్ని పర్వతం ఉన్నది. భూగర్భంలో వేడి ఈ అగ్నిపర్వతానికి ఇంధనం. ఈ అగ్ని పర్వతం సజీవంగానే ఉంటుంది. ఈ వేడిని బయటికి తీయగలిగితే, దాన్ని చౌక ఇంధనంగా మానవుడు ఉపయోగించుకోవచ్చు

అమెరికా ప్రభుత్వ సహకారంతో హవాయి ఇంజనీర్లు 69 లక్షల డాలర్ల ఖర్చుతో మూడు మెగావాట్ల ప్రయోగాత్మక విద్యుదుత్పాదన కేంద్రం ఒకదాన్ని కిలాయువా పర్వతం అంచులలో నిర్మించారు ఇక్కడ 1965 మీటర్ల అడుగున ఒక వేడి నీటి బుగ్గని కనుగొన్నారు. ఈ నీటి నుంచి అధికోష్ణ, అధిక పీడన ఆవిరి సేకరించి దానితో ఎలెక్ట్రికల్ జనరేటర్ ని నడపటానికి యత్నిస్తున్నారు.

ఇక్కడి భూగర్భ జలం వేడి 358 సెంటీగ్రేడ్ డిగ్రీలు ఉంటుంది. 500 మెగావాట్ల విద్యుత్తును జనింపచేయటానికి ఈ నీటిలోని శక్తి ఉపయోగపడి 5 లక్షల మంది ప్రజల అవసరాలకు ఉపయోగపడుతుంది.

కిలాయువా అగ్ని పర్వతం బద్దలైనప్పుడు విడుదలైన శక్తి తాకిడికి ఏర్పడిన ఒకలోయ ప్రాంతంలో హవాయి యంత్రాన్ని నెలకొల్పారు అక్కడ భూగర్భాన్ని తొలిచి వేడినీటి బుగ్గని కనుగొన్నారు.

ఇకముందు కిలాయువా ప్రాంతంలో మొత్తంలో భూగర్భ ఉష్ణం ఎంత ఉంటుందో అంచనా వేయటానికి శాస్త్రజ్ఞులు ప్రయత్నిస్తున్నారు. హవాయి దీవుల పరంపర అగ్నిపర్వతాల ప్రేలుళ్ల ద్వారానే ఏర్పడిందని సిద్ధాంతీకరించారు గనుక ఈ దీవులలో ఇలాంటి ప్రదేశాలు ఇంకెన్నో ఉండవచ్చు

ఈ 3 మెగావాట్ల విద్యుదుత్పాదక యంత్రం 1980 లో పని ప్రారంభిస్తుంది. తరువాత ఇంకా పెద్ద పెద్ద యంత్రాలను నిర్మించాలను కొంటున్నారు. 23 మెగావాట్లు మొదలు 500 మెగావాట్ల దాకా విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగల యంత్రాలను నిర్మించాలని యోచన.

ఇటలీ, జపాన్, న్యూజిలెండ్, ఎల్ సాల్వడార్ ఐస్‌లెండ్, ఫ్రాన్సు, జర్మనీలలో కూడా అమెరికా ఎనర్జీ విభాగం సహకారంతో భూగర్భస్థ వేడిమి శక్తి ద్వారా విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు కృషి జరుగుతున్నది.

[ఎవర్లీ డిస్పాచ్]

ఆలోచిస్తుంటే పులి మీద పుట్ర అన్నట్టు శర్మ బావమరిదొకడు తయారు. వీటిమధ్య తను పని చేస్తున్న కంపెనీకి, తనను నమ్మి అంత బాధ్యత తనమీద వేసిన ఆర్గనైజేషన్‌కు తను తలపెడుతున్న ద్రోహం మాటేమిటి. ఈ రకంగా రెండు రోజులు మథన పడాల్సొచ్చింది ప్రసాదరావు.

చివరకు శర్మ బావమరిదికే యిస్తే సోలా అనుకొన్నాడు లాభనష్టాలు బేరీజు వేసుకొని. నిజానికి అతడికి శర్మ బావమరిదన్నది తప్ప మరే అర్హతలూ లేవు. కాని తనలాంటి వవట సెలక్షన్ కమిటీ ఛేర్మన్ అయితే ఆ అర్హత చాలదూ మరి అనుకొన్నాడు కసిగా. ఇంతలో సుదర్శనంగారి దీనవదనం గుర్తుకొచ్చింది. పోని తన పలుకుబడి నుపయోగించి వాళ్లబ్బాయికి మరేదైన వుద్యోగం వేయిద్దాం అనుకొన్నాడు. పైగా తను ఛేర్మన్ అయిన సంగతి ఆయన కెలాగూ తెలియదు కదా. కాని శర్మతో పేచి పెద్దది మరి. శర్మని కాదని ఆఫీసులో కాలం గడపటం కష్టమే. ఇలా సరిపుచ్చుకొనే ఆలోచనలో నుదురు పట్టుకు కూర్చొన్నాడు ప్రసాదరావు. టెలిఫోన్

ఇంటర్వ్యూ

గింగుర్మెత్తేలా మ్రోగేసరికి ఈ లోకంలో కొచ్చి ఫోను తీసుకొన్నాడు.

"మే ఐస్పీక్ టు మిస్టర్ ప్రసాదరావు ఛీఫ్ ఆఫ్ ఆర్గనైజేషన్ ఎండ్ మెథడ్స్ డివిజన్ ఆఫ్ జితేంద్ర ఎండ్ జితేంద్ర కంపెనీ ప్లీజ్" అన్న తియ్యని కంఠం వినబడింది.

"ఎస్, యా ఆర్.అస్, దిసీజ్ ప్రసాదరావు" అన్నాడు.

"మార్నింగ్ సర్, అయాం లీనా కనీట్కర్. ప్రైవేట్ సెక్రటరి టు మిస్టర్ జె.వి హెచ్ భల్లా హివుడ్ స్పీక్‌టుయూనా ప్లీజ్ హోల్డ్" అన్నది. ఒక్కసారి గుండె లయతప్పినట్లైంది ప్రసాదరావుకు. జై వీర హనుమాన్! భల్లా జితేంద్ర ఎండ్ జితేంద్ర కంపెనీలో మేజర్ షేర్‌హోల్డర్ ఇలాటివే వీటిని మించినవీ వేరే రంగాల్లో ఎక్కువ పరిశ్రమల కధిపతి ఆయన. దేశంలోనే గొప్ప పారిశ్రామిక వేత్తల్లో ఒకడు. తమ ఎం. డి. ఆయన తమ్ముడి కొడుకే.

"నమస్కారం ప్రసాదరావుగారు మీకు నేను గుర్తున్నానను కొంటాను. కులాసానా తమరు ?" మెత్తగా మర్యాదగా వుంది.

భల్లా కంఠస్వరం. స్వచ్ఛమైన తెలుగు మాట్లాడగా రాయన.

"ఎంత మాట? మీకు నేను గుర్తుండటమే నా అదృష్టం. మీరు నన్ను గుర్తుంచుకొని ఫోన్ చేశారంటే అది మీ గొప్పతనమూ నా అదృష్టమూనూ. చెప్పండి" అన్నాడు వినయంగా.

"అది మీ సహృదయత. సరే, మీతో ఓ చిన్న పనుండి ఫోన్ చేశాను. మరేంలేదు. జితేంద్ర ఎండ్ జితేంద్రాలో అకౌంటెంట్‌ని రిక్రూట్ చేస్తున్నారు. తమరు దానికి ఛేర్మన్ కదూ! మా అబ్బాయొకడు ఇంటర్వ్యూ కొస్తున్నాడు. కాస్త కనిపెట్టాలి. నా సెక్రటరి మీ దగ్గరకు వివరాలు తీసుకొని వస్తుంది. మీ ఎం.డీ.నే అడగొచ్చనుకోండి. కాని నా స్నేహితులు మీరుండగా, చేసేవారు మీరుకాగా పైవాళ్లనెందు కడగటమనుకొన్నాను, ఉంటాను నమస్తే" అని ఫోన్ పెట్టేశారు భల్లాగారు. పడింది మరో పిడుగనుకొన్నాడు ప్రసాదరావు. ముచ్చెమటలు పట్టాయి. భల్లాను కాదను కొంటే తనకు పుట్టగతులుండవు. అయినా

హార్లిక్స్

మీకు ఎక్కువగా అవసరమయినప్పుడు శక్తినిచ్చే కీలకపోషక పదార్థం.







గర్భవతిగా ఉన్న కాలంలో

గర్భిణీ స్త్రీకి మంచి సమతూకంలో ఉండి, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారం అవసరం. అందువల్లనే గర్భిణీగా ఉన్నప్పుడు హార్లిక్స్ ఆదర్శప్రాయమయిన ఆహారం. ఇది తల్లికి, పిల్లకి కూడా శరీర నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, కార్బోహైడ్రేట్లు సరిఅయిన సమతూకంలో సమకూరుస్తుంది. రాత్రిళ్ళు సేవించిన మలబద్ధకం ఉండదు ఉదయమే నిస్సత్తువగా ఉండటం పోతుంది.

అస్వస్థత / అస్వస్థనుంచి కోలుకునే కాలంలో


జబ్బు చేసినప్పుడు మీ శరీరం ఎంతో విలువయిన మాంసకృత్తులు, పోషక పదార్థాలు కోల్పోతుంది. దీనివల్ల నిస్సత్తువ ఏర్పడుతుంది. ఈ నష్టాలని భర్తీ చేసేందుకు హార్లిక్స్ తేలిగ్గా జీర్ణమయ్యే రూపంలో శరీర కణాల నిర్మాణానికి కావలసిన మాంస కృత్తులు, శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లు ఖనిజాలు సమకూరుస్తుంది. దీనివల్ల మీరు త్వరగా కోలుకొంటారు. మళ్ళీ జబ్బు పడకుండా తట్టుకునే శక్తి ఏర్పడుతుంది.

ప్రపంచమంతటా డాక్టర్లు సిఫార్సు చేశారు
హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్

HX-4569 Tel

ధర్మ పథం



బుడుగు వేంకట రమణయ్య

మూడు విధాల స్వభావాలు

భర్తృహరి సుభాషితాలు చదువుకున్నప్పుడు ఉత్తమ, మధ్యమ, అధమ, అధమాధముల స్వభావాలను తెలిపే పద్యం అందరూ గ్రహిస్తారు. తమ పని మానుకుని ఇతరుల పనిని చేసేవారు ఉత్తములనీ, తమ పని చేసుకుంటూ, ఇతరుల పని చేసేవారు మధ్యములనీ, తమపని కోసం ఇతరుల పనిని చెడగొట్టేవారు అధములనీ, తమపని లేకపోయినా ఇతరుల పనిని పాడు చేసేవారు అధమాధములనీ, వారి వారి స్వభావాలను దానివల్ల గ్రహించవచ్చు.

దీనివల్ల సన్మార్గు లెవరో, దుర్మార్గు లెవరో తెలుస్తున్నది. ఈ విధంగానే కాకుండా చెడ్డతనంలేని వాళ్లలోనే మూడు రకాల స్వభావాలు కలవారు ఉన్నారు.

(1) తాము ఎవ్వరి జోలికీ పోకుండా ఉన్నప్పటికీ ఇతరులు తమకు అపకారం చేస్తారనుకోండి. దానిని సహించక, తమకు హాని కలిగించిన వారికి అపకారం తలపెట్టడం కొందరి స్వభావం. అట్టివారిని చెడ్డవారని చెప్పలేము. కుటిలుల విషయంలో కుటిలంగానే ప్రవర్తించవచ్చుననే నీతి ఉన్నది. అందువల్ల అలా చెయ్యడం సరి కాదని చెప్పలేము.

కొందరు తమకు ఉపకారం చేసినవారికి ప్రత్యుపకారం చేస్తారు. అది కొంత ప్రేమకు, గౌరవానికి చిహ్నం. కృతజ్ఞత చూపినట్లు అవుతుంది. అంతేకాదు. చేసిన మేలు మరచిపోతే కృతఘ్నత అవుతుంది. కాబట్టి ఉపకారికి ప్రత్యుపకారం చెయ్యడం న్యాయమని అందరూ అంగీకరిస్తారు.

ఈ రెండు పద్ధతుల కంటే ఉత్తమమైన పద్ధతి మూడవది. తనకు అపకారం చేసినవారికి—ఆ అపకారం సంగతి మరచిపోయి ఉపకారం చెయ్యడం! తనను ఒకరు కొట్టినా, మరే అపకారంచేసినా సహించడం కొంత కష్టమే! అయినా, ఎటువంటి ఉద్రేకానికీ లోనుకాకుండా శాంతం వహిస్తారు. అంతేకాకుండా ఎదుటివారిని మంచి మార్గంలో పెట్టడానికి సర్వవిధాలా యత్నిస్తారు. ఆ యత్నమే అపకారికి ఉపకారం చెయ్యడం. అదే అతనిలో ఉండే నేర్పరితనం! ఈ ఉపకారంతో ఎటువంటి వాడున్నా తప్పక లొంగిపోతాడు. అతని మనస్సు పూర్తిగా మారిపోతుంది. ఈ రీతిని ఉపకారంచేసే వాడికి శత్రువులు ఉండనే ఉండరు అందరూ మిత్రులే!

ఇంటర్వ్యూ

తన కంసర్న్‌లో ఎక్కడైనా పెద్ద ఉద్యోగ మివ్వించగలిగిన భల్లా తననెందుకు ప్రాణం తీయాలి. పోనీ ఎం. డీ నే అడగరాదు. ఎందు కడుగుతాడు? తనలాంటి వాణ్ణి యిరుకున పెట్టి పని చేయించుకోగలిగినపుడు. తన తమ్ముడి కొడుకునెందుకు బాధించట మనుకొన్నాడేమో

ప్రసాదరావు ఇప్పుడే మళ్ళీ పునః పరిశీలన చేసుకొని భల్లాగారి అభ్యర్థి కివ్వక తప్పదనుకొన్నాడు. చిరాగ్గా ఇల్లు చేరుకొని బట్టలు మార్చుకొంటూ భార్య దగ్గర తన బాధంతా వెళ్ళబోసుకున్నాడు. ఆమె శర్మ బావమరిది కివ్వకపోతే బాగుండదన్న అభిప్రాయం వెలిబుచ్చింది. లాభనష్టాలు బేరీజు వేసుకొని విశదీకరించినా ఆమె శర్మగారిని తృప్తిపరచాలనే పట్టు పట్టింది. ఎక్కువ వాగ్వాదం పెట్టుకోకుండా పడుకొన్నాడు.

అర్ధరాత్రప్పుడు ఫోన్ మ్రోగింది. ప్రసాదరావుకి కంపెనీవారే, ఇంటికి ఫోన్ ఇచ్చారు. బొంబాయిలో వున్న హెడ్డాఫీసు నుండి రాత్రనక పగలనక ఫోన్ వస్తూనే వుంటుంది. ఫోన్ తీసుకొన్నాడు. ట్రంకాల్ ఫ్రం ఢిల్లీ అంది ఆపరేటర్.

ఢిల్లీ నుండి ఎవరు మాట్లాడుతారాఅని ఎలర్ట్ అయ్యాడు. అది ఇండస్ట్రీస్ మినిస్ట్రీ వారి సెక్రటేరియట్ నుండి. అండర్ సెక్రటరీ ఇండస్ట్రీస్ మినిష్టరు మాట్లాడాడు. జితేంద్ర ఏండు జితేంద్ర వారిస్తున్న అకౌంటెంట్ పోస్టు మినిష్టరుగారి అభ్యర్థి కివ్వా' అని, శ్రీవారి ఆజ్ఞ. అది ఫోన్ తెచ్చిన తాకీదు.

తల తిరిగిపోయింది ప్రసాదరావుకి. మరో మూడు రోజుల్లో ఇంటర్వ్యూలు జరపాలి. ఇంకెన్ని రానున్నాయో, ఉన్న ఆ ఒక్క ఖాళీకి అని భయపడ్డాడు. సెక్రటరీని పిలిచి తనకేదైన ఫోన్ వస్తే తనని పిలవొద్దని ఆజ్ఞ జారీ చేశాడు. "పర్సనల్" అని రాసుంది. తన వద్దకు తెచ్చిన ఉత్తరాల్ని కూడ చూడకుండా లోపల పడేశాడు. ఆఫీసులో కూర్చొని రొటీన్ వర్క్ చూసుకొంటుంటే నాయర్ స్వయంగా వచ్చాడు. నమిలి మింగేద్దామన్నంత కోపం వచ్చింది ప్రసాదరావుకి నాయర్ని చూడగానే. విరుచుకొనిపడి దులిపేశాడు, తన బాధలన్ని ఏకరువు పెట్టి. నాయరు ఫక్కున నవ్వాడు తన ఆవేశం చూసి.

"ఈ మాత్రానికే యింత హైరానపడితే ఎలాగయ్యా ప్రసాదరావు. నేను ప్రతిసారి ఈ బాధలన్ని పడలా, మా గతేమిటంటావ్ మరి?" అన్నాడు చిరునవ్వుతోనే.

"బాబ్బాబు. నన్నెలాగైనా గట్టెక్కించు ఈసారికి మరోసారి ఇలాటి ఎస్సైన్‌మెంటుకు ఒప్పుకోను బుద్ధుంటే!" అని బతిమలాడాడు.

"నేనేం చెయ్యలేను ప్రసాదరావ్. ఇటీజ్ టూలేట్ నౌ. నాకోసారిలాగే విషమ పరిస్థితి ఏర్పడి గుండెజబ్బు మొదలైంది. దాంతో హటాత్తుగా మెడికల్ లీవు పెట్టి నెలరోజులు రెస్టు తీసుకోవాల్సొచ్చింది. ఏంచేద్దాం మరి తప్పదు" అన్నాడు నాయర్ బయటికెళ్ళడానికి కుద్యుక్తుడౌతూ.

మరో అరగంటలో ప్రసాదరావుకు గుండె నొప్పి వచ్చి, ఆఫీసులోనే విరుచుకుపడి పోయాడని అంబులెన్స్‌లో నర్సింగ్‌హోముకు తీసికెళ్లబడుతున్న ప్రసాదరావుని చూసేందుకు స్టాఫంతా తరలి వచ్చింది కాని, నాయర్ మాత్రం నిశ్చింతగా కార్లో ఇంటికెళ్ళిపోయాడని చాలమంది హైరానపడ్డారా రోజు జితేంద్ర ఏండు జితేంద్రా కంపెనీలో.

హైదరాబాద్ నోట్‌బుక్

—తిరుమల రామచంద్ర

"సంగీత చతురానన" సాలూరి రాజేశ్వరరావు

వంశీ ఆర్ట్స్ థియేటర్ సెప్టెంబర్ 27,28,29 లలో రవీంద్రభారతిలో జరిపిన నాటకాలపోటీ సందర్భంగా మూడవరోజు ప్రముఖ చలనచిత్ర సంగీత దర్శకుడు శ్రీ సాలూరి రాజేశ్వరరావును "సంగీత చతురానన" బిరుదంతో సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని ప్రముఖ సినిమానటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు నిర్వహించారు. డాక్టర్ సి. నారాయణరెడ్డి అధ్యక్షతవహించారు. రాజేశ్వరరావు సంగీతం బాణీలు నిత్యనూతనాలని, రాష్ట్రస్థాయిలో ఆయనకు సన్మానం జరుగాలని, సీనియర్‌సినీహీరో అనినాగేశ్వరరావు, సి. నారాయణరెడ్డి, విద్యామంత్రి శ్రీ భవనం వెంకటరామ్ ప్రసంగించారు. శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి రాజేశ్వరరావును ప్రశంసిస్తూ పంచరత్నాలు చదివారు. శ్రీ టి. సుబ్బరామిరెడ్డి రాజేశ్వరరావుకు బంగారు ఉంగరం బహూకరించారు. వంశీ థియేటర్స్‌వారు శ్రీమతి మాదిరెడ్డి సులోచన రచించిన "దేవుని ఎదుట" నాటకం ప్రదర్శించారు. వెనుకటి రోజు వివిధ స్పర్థలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు.

విద్యార్థుల ఆందోళన :—

అధునిక శాస్త్రాభ్యాసం విస్తరించినకొద్దీ పట్టభద్రులసంఖ్య పెరుగుతున్నది. ఏటా వేలాదిగా పట్టభద్రులు, స్నాతకోత్తర బిరుదాంచితులు తయారవుతున్నారు. వారు ఆ శాస్త్రాలలో పరిశ్రమచేసి, కొత్త విషయాలు కనుగొనడానికి అవకాశాలు కల్పించకపోయినా, దినగండం నూరేళ్లాయుష్షుగా గడపడానికయినా, ప్రభుత్వం ఏదో పని చూపాలిగదా! అలాటిది లేనప్పుడు విద్యార్థులు ఆందోళన పడడం సబబే. ఈ ఆకులతతోనే సెప్టెంబర్ 25న వివిధ ఇంజనీరింగు కళాశాలల విద్యుచ్ఛక్తి విద్యార్థులు శాసనసభకు పూరేగింపుగా వెళ్ళి, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారామ్‌కు వినతి పత్రం అందజేశారు. కనీసం పదేళ్లయినా విద్యుదుత్పాదక కేంద్రాలలో పనిచేయడానికి ఒప్పుకుంటే, దాదాపు 700 మంది విద్యుచ్ఛక్తి ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉద్యోగాలు కల్పిస్తామని మంత్రివాగ్దానంచేశారు. కాని మరి మన పట్టభద్రుల దృష్టంతా విదేశాల మీదే. కనుక మంత్రి షరతూ సబబే. ఇది ఇలా వుండగా సెప్టెంబర్ 27న వందమంది సాంఘిక సంక్షేమ విద్యార్థి వసతిగృహాల విద్యార్థులు విధాన సభ ఆవరణ ముందు ప్రదర్శనలు జరిపి, లోపలికి దూసుకుపోయి ముఖ్యమంత్రి చేంబరు ముందు ప్రతిఘూల వినాదాలుచేశారు. పోలీసులు వారిని అరికట్టడానికి లాఠీ చార్జిచేసి, కొందరిని అరెస్టు చేశారు. లాఠీచార్జీ వల్ల శ్రీ జి. సుందర్ అనే ఎల్.ఎల్.బి. విద్యార్థి స్పృహ తప్పి పడిపోయాడు. ఈ సంఘటన ఫలితంగా సెప్టెంబర్ 28న అన్ని కళాశాలల విద్యార్థులూ తరగతులను బహిష్కరించారు.

అంతర్జాతీయ బాలల సంవత్సరంలో బాలల అకాడెమీ కార్యక్రమం :—

వచ్చే ఏడు అంతర్జాతీయ బాలల సంవత్సరం సందర్భంగా రాష్ట్రబాలలఅకాడెమీ 16 సంపుటాల బాలవిజ్ఞాన సర్వస్వానికి ప్రారంభోత్సవం జరుపనున్నది. పిల్లలకు ఉపయోగపడే 32 పుటల నూరు గ్రంథాలు ప్రచురించనున్నది. ఇందిరా పార్కులో బాలల అకాడెమీ భవన సముదాయానికి శంకుస్థాపన చేయనున్నది బాలల సంఘాలను అకాడెమీ అనుబంధసంస్థలుగా చేయదలచింది. ఈ విషయాలను రాష్ట్రసాంకేతిక విద్యాశాఖామంత్రి, బాలల అకాడెమీ అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచార్యులు, కార్యదర్శి శ్రీ తిరుమల రామచంద్ర, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. సుబ్బరాయన్ అక్టోబర్ 1వ తేదీన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో తెలిపారు.

ముఖ్యమంత్రి స్పష్టీకరణ :—

తెలంగాణా, జై ఆంధ్ర ఉద్యమాల్లో పాల్గొన్న వారికి రాజకీయ బాధితులకు ఇచ్చినట్టే పింఛను ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లువెలువడిన వార్తలను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సెప్టెంబర్ 14వ తేదీన విధాన పరిషత్తులో ఖండించారు. ఇలా పింఛను ఇస్తే రాష్ట్రసమైక్యం దెబ్బతినదా—అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ కె. రోశయ్య (కాంగ్రెస్) ప్రశ్నించగా, ముఖ్యమంత్రి పై సమాధానమిచ్చారు. వేర్పాటువాదాన్ని ప్రోత్సహించేవిధంగా ప్రభుత్వం ఎలాటి పనీ చేయదని ముఖ్యమంత్రి అన్నారు.

పచ్చల వ్యాస పీఠం :—

మనరాష్ట్రానికే కాక మనదేశానికే కలికితురాయి అయిన సాలార్‌జంగ్ మ్యూజియం పచ్చల విభాగాన్ని ఇటీవలపునర్నిర్మించారు. దానికి రాష్ట్రగవర్నర్ శ్రీ కె.సి. అబ్రహాం ప్రారంభోత్సవం చేశారు. పచ్చలవిభాగంలో అపూర్వమైన వస్తువు పచ్చలవ్యాసపీఠం. ఇది ఖురాన్ షరీఫ్ పెట్టుకుని చదవడానికి వినియుక్తమయిన ముస్లిం శిల్పం. 13వ శతాబ్దానికి చెందినట్టిది. మతం కొన్ని విషయాలలో మాదకమై కలహాలకు దారితీసినా, కళా విస్తరణకు ఎంతగానో ప్రయోజనకరమైందనడం చారిత్రకసత్యం. భారతదేశంలోను, ఆగ్నేయ ఆసియాలోను బౌద్ధ వైదిక ధర్మాలు వెలార్చిన కళా సామ్రాజ్యానికి నేటికీ మిగిలిన అమరావతీ, బోరోబుదూర్

మున్నగునవి సాక్షి. సాలార్‌జంగ్ మ్యూజియం తెలుగు సంస్కృతికి ప్రతిబింబం కాదని కొందరు విమర్శించినా, గవర్నర్ శ్రీ అబ్రహాం అన్నట్టు ఏకైక వ్యక్తి సేకరించిన ఈ మ్యూజియంలలో ఇది విశిష్టం, అత్యుత్తమం.

ఉపశ్రుతి :–

"భారతదేశ ఈశాన్య సరిహద్దులోని మెక్ మహోన్ రేఖ పేరును పంచశీల మార్గ్ అని చైనా వారు మార్చదలచారట, పత్రికలలో చదివారా?" అనడిగారు ఒకరు నన్ను. "పేరులోఏముందండీ. పులిపేరు పిల్లి అని మార్చండి. వెనుకటి గుణ మేలమాను? పేరుమరిస్తే తీరుమారుతుందా?" అన్నాడు మా మాటలు వింటున్న ఒక పెద్ద మనిషి.

మొద్దులూ! వజ్రాన్ని ముద్దుపెట్టుకోండి !!

ఇంగ్లండులోని కార్క్ పట్టణంలో ఒక మ్యూజియంలో ఓ వజ్రం వుందట. ఆ వజ్రాన్ని చుప్పున ముద్దెట్టుకుంటే అలా ముద్దెట్టుకున్న వారి బుద్ధి పాదరసమై వారి నాలుక పదునై వారికి వాక్చాతుర్యం వస్తుందని ఓ నమ్మకముందట. కందిలో బంగారు బల్లి, వెండి బల్లి ముట్టుకుంటే బల్లి మీదపడితే జరిగే నష్టాలు మనకి రావని నమ్మకం లేదూ!

మన గవర్నమెంట్ నయం!

ఇండోనీషియాలో ప్రభుత్వోద్యోగులు నైట్ క్లబ్బులకు, జూదాలాడే స్థలాలకూ వెళ్ళరాదని ఆ ప్రభుత్వం ఆంక్ష విధించిందట. అయితే యిహ రాన్రానూ ప్రభుత్వ కార్యాలలో ఉద్యోగాలు బోలెడు ఖాళీ అవుతాయన్నది ఖాయమేనా!

నైలునదికి మలుపులు!

సుమారు 20 కోట్ల డాలర్ల ఖర్చుతో ఈజిప్టు ప్రభుత్వం నైలునదిని దాని మార్గం మళ్ళించి, పొలాలు వగైరాలకు వుపయోగపడేలా దారి కల్పించి, ఆ నదిని, అటు ప్రక్కలకు మళ్ళించ ప్రయత్నాలు చేస్తోందట. భగీరథ యత్న మననేమి!

ఎమ్ జి.ఆర్. కి పోటీ!

ప్రఖ్యాత హాలీవుడ్ హీరో గ్రిగరీపెక్‌కు 71 ఏళ్ళట. అంత వయస్సులో కూడా ఆయన యౌవ్వనులతో సమానంగా హుషారుగా నటిస్తారట. అయితే ప్రేమ సీనులు, శృంగార చేష్టలూ కొంచెం తగ్గించమని, తాను మరీ ఆ సీనులలో నటిస్తే బాగుండదని ఆయన తన నిర్మాతల నడుగుతారట.

ఫైలెక్కని డైరి

మనలాంటి వాళ్లు

అమెరికాలో కూడా నూటికి సుమారు పది మందికి కూడా చదవడం, వ్రాయడం రాదట. ఈమాదిరి నిరక్షరాస్యులు అక్కడ సుమారు రెండున్నర కోట్ల మంది వున్నారట—సంతోషం.

కంటిపాపల వైశాల్యం!

ఫిలిప్పైన్సుకు చెందిన 16 ఏళ్ళ మరియా అనే ఆమె నిముషానికి 80 వేల పదాలను చదువుతుందట. సామాన్య మానవుడు ఒక నిముషానికి 250 మాటలు చదివితే మహా గొప్పట. అలాటి దీమె నిముషానికి 80 వేల పదాలెలా చదువుతుంది అని ఆమె కంటిపాపలను పరీక్షిస్తే ఆ కంటిపాపల వైశాల్యం అసాధారణంగావున్నదట. ఆమె దృష్టి వేగం అంతుపట్టలేనంతగా వున్నదట. "నేను చదివే అంత వేగంగా పుస్తకం పేజీలను నా చేతులు తిప్పలేకపోతున్నాయి" అన్నదటామె.

ఇద్దరు లేక ముగ్గురు చాలు కాని....

పిల్లలకు పాలిచ్చే తల్లులు గర్భ నిరోధక మాత్రలు వాడరాదని. ఆ విధంగా వాడితే తమ పాలు త్రాగే పిల్లలకు చిత్తభ్రమణం కలుగ వచ్చునని. అంతేగాక శరీరం ఎదుగుదల కూడా పాడయి మరగుజ్జుగాని, పిచ్చిగా గానీ అయ్యే ప్రమాదాలున్నాయని లండన్‌లో ఇద్దరు భారతీయ డాక్టర్లు అన్నారట. లండన్ వెళ్ళేకనే కదా!

సినిమాలు చూసి....

జాలౌన్ జిల్లాలో జమాల్‌పురా అనే గ్రామంలో ఓ వివాహిత ఒక అవివాహితునితో అక్రమ సంబంధం పెట్టుకున్నదట. అతడు ప్రక్క వూరివాడట. జమాల్‌పురా పెద్దమనుష్యులు యీ విషయం పసిగట్టి ఆ కుర్రాడిని అటకాయించారట. అయినా అతడు నిర్భయుడై యథేచ్ఛగా ఆమెను కలుసుకుంటూనే వున్నాడట. దాంతో ఆ వూరివారు మరింత కట్టుదిట్టం చేసి ఆమె యితన్ని చూడవీలు లేకుండా చేశారట. ఆ దెబ్బతో హీరోకి కోపం వచ్చి ఓ అరడజనుమంది స్నేహితులతో తన ప్రేయసి యింటికి వెళ్ళి, మీ అమ్మాయిని బయటకు రమ్మనండి అన్నాడట. దానికా పిల్లతండ్రి, అతని అనుచరులు వీల్లేదనే సరికి టపటం—టం అని పిస్టల్సుతో కాల్పులు సాగించాడట. తత్ఫలితంగా ఎనమండుగురు చనిపోవడం, ఓ యిద్దరికి ప్రమాదమైన గాయాలు తగలడం జరిగిందట—సినిమాలు సార్! మరి లేకపోతే వాళ్ళెవరు టీచ్ చేస్తున్నారు?

బాబోయ్! లాటరీ వద్దు !!

ఆస్ట్రేలియాలో లాటరీలో పెద్ద మొత్తం బహుమతిగా వచ్చినవారు టప్పు టప్పున చనిపోతున్నారట చెప్పా పెట్టక. ఈ విధంగా లక్షలు లాటరీలో వచ్చిన ఆరుగురు అప్పుడే చనిపోయారట.

టెలివిజన్ ఫలహారం!


మనిషి రాను రానూ ఏది చేయగలడు, ఏది చేయలేడు అని చెప్పడానికి వీల్లేకుండా వున్నది రాను రానూ. ఫ్రాన్సు దేశానికి చెందిన ఒకాయన ఒక టెలివిజను సెట్టో కొనుక్కుని సాంతం తినేశాడట. ఈ మహానుభావుడే లోగడ ఒక సైకిలు కూడా సాంతం నమిలి తినేశాడట.

పాతనగరం!

ప్రపంచ నగరాలలో అతి ప్రాచీనమైన నగరం డమాస్కస్సట. మెక్సికోలో నవంబరు రెండో తేదీ "మరణదినం"గా పరిగణించారట. ఆ రోజు బజారులలో పంచదారతో తయారు చేసిన బిస్కట్లూ మానవుని అస్థిపంజరాలను అమ్ముతారట. ఎంచక్కా పిల్లలు తినడానికి.

అక్రమమా? అంతఘోరమా?


ఇబ్రహీంపట్టణానికి చెందిన అమీర్ పేటలో యాదయ్య అనే ఒకతను నారాయణ అనే అతనింట్లో పాలేరుగా వుండే. అతని రెండో భార్యతో అక్రమ సంబంధం పెంచుకున్నాడట. సంబంధం సంగతులు తెలుసుకున్న నారాయణ అతన్ని తన్ని తగిలేశాడట. అయినా వారిరువురూ రహస్యంగా ఎంచక్కా కలుసుకు పలుకుతూండేవారట. ఈ విషయం తెలిసిన నారాయణ అతన్ని మరోసారి తన్నేసరికి యాదయ్యకు కోపంవచ్చి ఆ నారాయణను చంపి నూతిలో పారేశాడట.



కొత్తది
నల్లది
శక్తిగలది సూపర్

అమోఘమైన
టాప్-సీల్-వాడని
శక్తికి రుజువు.

'అందరికన్న
నేనే గొప్ప'!



20% అధిక శక్తి

అయినప్పుడికీ, మార్కెట్‌లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో గూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.

ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది. మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.

కొత్త
నిప్పో
సూపర్ బ్యాటరీ

National

సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

everest/78/INL/25-tl

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

టి. ఎస్. పి. — విజయవాడ.

నన్ను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి వేరొకతెను పెళ్ళిచేసుకొన్న మగవాడిని మరువ లేక నేను చిత్రహింస అనుభవిస్తుంటే అతను మగవాని నన్ను ధీమాతో నన్ను గుర్తించకుండా పెళ్ళాంతో షికార్లు కొడుతున్నాడు. వారిని ఏమనాలి?

★ మీది తెలుగుసినిమా అయితే—అలంకరణ మాని దేవుడి గదిలో గొంతెత్తి పాడేస్తూ గ్లిజరిన్ కన్నీళ్ళు ధారాపాతంగా వర్షించేస్తూ చుట్టూవున్న వారిని నానాహింసా పెట్టెయ్యాలి. ఇంత వ్యధ పొడుగుదాలు అనుకున్నాక అతగాడు కట్టుకున్న పెళ్ళాం కొత్త కళ్ళు తెరచి "ఎంత ఘోరం చేశారండీ అక్కయ్యని నాతో సమానంగా చూస్తేనే—మీతో నా కాపురం! లేదా...మీ మీదొట్టు—నన్ను తాకకండి" అనేస్తుంది. మరి చక్రధారా? చేతులు నరుక్కోడానికి—హాయిగా "రెండు పువ్వులూ రెమ్మ ఒకటే"గా హీరో ఇద్దరి భుజాలమీదా చేయి వేసేస్తాడు కాదు. మీది మళయాళమూ? అయితే సరి. తెలిక...అతగాడు సిగ్గుపడేలాగా..."అతనొక్కడే పెళ్ళాంతో తిరుగు తాడా? నేను—కనిపించిన ప్రతివాడితో తిరిగి కసి తీర్చుకుంటా" నని శపథం చేసేయాలి. యింకే ముంది సెన్సార్లకి దొరక్కుండా కథ ఎంత దూరమైనా నడిపించవచ్చు! (లేకపోతే ఏమిటి పిచ్చి! ప్రేమా పిచ్చీ తప్ప ఆంధ్రలో మీలాంటి వారికి జీవిత సమస్యలే లేవా!)

జి. ఎస్. — బొంబాయి.

నవదేవత అనే నవల చదివారా? తల బద్దలు కొట్టుకున్నా కథానాయకురాలి ప్రవర్తన అర్థం కాదు. రచయిత వెరైటీ కోసం రాశారా అనిపిస్తుంది మీరే మంటారు?

★ రచయిత నటీమణులు కదా? ఈ ఉత్తరం వారికే రాస్తే బదులు చెప్పేవారేమో!

కె. ఎస్. ఆర్. — జగ్గయ్యపేట.

సృష్టికి మూలం స్త్రీ అని కొన్నిపుస్తకాలలో చదివాను అలాగే కామం అని కొన్నిపుస్తకాలలో చదివాను?

★ సృష్టికి మూలమే కాదు పూర్తిగా ఆధారం కూడా స్త్రీ. ఆ స్త్రీని లొంగదీసుకొనేది కామం. ఆ కామానికి స్వేచ్ఛ, స్వచ్ఛత ప్రసాదించేది ప్రేమ—పెళ్ళి.

జె. బి. ఆర్. — కటక్.

ఇంతమంది కవులు రచయితలు రచయిత్రులు మన తెలుగునాట వున్నారని గర్వపడడానికి బదులు వాళ్ళపై వెకిలి కార్టూనులు గీసి వాళ్ళను అగౌరవ పరచడం ఎందుకు?

★ 1. కార్టూను వేయడం—గౌరవం లేక కాదు సరదాకి. 2. సరదాకి వెక్కిరించడం—కించ పరడడం కాదు. 3. కార్టూను ధ్యేయం వ్యంగ్యం—ఎంతమంది వున్నా—మంది బలమేగాని సరుకు బలం అంతంతమాత్రమే—నని కావచ్చు! అంత మంచి కవులే—చదివేవాళ్ళేరీ అని కావచ్చు. లేదా...అంతా కవులే రచయితలే రచయిత్రులే—కాని ఒక్కరూ ఒక్కరినీ మెచ్చుకోలేరని కావచ్చు. హాస్యం ఆరోగ్యకరంగా వున్నంత కాలం మరేం ఫరవాలేదు. అది వెగటు పుట్టించే తెలుగు సినిమాల్లో లాగా తయారవుతేనే—మనం బాధపడ్డం ప్రారంభించాలి!

వి. కె. ఎస్. — తిరుపతి.

ఆడవాళ్ళు స్వార్థపరులు. ప్రేమ అభిమానం ఆత్మీయత అని పేరు పెట్టుకుని మగవాళ్ళని ఆశ్రయిస్తారు. అందుకే ఆడవాళ్ళంటే అసహ్యం నాకు. వాళ్ళనుద్ధరించాలని మరికొంత రెచ్చ కొట్టి స్వార్థం మారిపోనే మీలాంటి వారంటే పరమ అసహ్యం

★ చిత్తం: స్వార్థంలేని జీవి యీ ప్రపంచంలో వుండదంటారు. స్వార్థానికి స్త్రీ పురుష విచక్షతే కాదు, వయస్సుతో కూడా పని లేదు. ఇంత చిన్న విషయం గ్రహించ కుండానే అస్యహాన్ని ఒక జాతి మీదే పెంచుకోడం—మానసిక రోగానికి—మొదటి లక్షణం—కాస్త జాగ్రత్తపడడం మంచిది—మునదరకుండ,

బి. బి. ఎస్. — భద్రాచలం.

మనిషి జీవించేది నూరేళ్ళనని తెలిసి కూడా వెయ్యేళ్ళకు కావలసినంత సంపాదించాలని చూస్తారు ఎందుకంటారు?

★ తన తరువాతి తరాలవారు కూడా సుఖ పడేలా చూడాలన్న తాపత్రయం.

ఉన్నమాట ముఖంమీద అంటే అహంకారం అంటారు. బాధపడతారని చెప్పకుండా వుంటే మంచీ మర్యాద తెలియదంటారు. ఈ లోకపు ప్రవృత్తి ఎప్పుడు మారుతుంది అంటారు?

★ అందుకే కుక్క తోకలాంటి లోకపు ధోరణికి దాసోహం పట్టడం కంటే మనస్సుకి తప్పుకాదని తోచిన పని చేయాలనడం.

ఆర్. ఆర్. — పాలమూరు.

జీవితం సమస్యల మయం అయినప్పుడు ఆ బారాన్ని ఏవిధంగా తట్టుకోవాలి? జీవితాన్ని ఎలా ముందుకు సాగనివ్వాలి?

★ సమస్యలకి పరిష్కారం అన్వేషిస్తూ ఒకదాని వెంట ఒకదాన్ని పరిష్కరిస్తూ పోతూంటే—సమస్యలూతీరుతూవుంటాయిజీవితమూ సాగుతూ వుంటుంది. ఎటొచ్చీ తీర్చిన వాటి స్థానంలో కొత్త సమస్యలు వస్తూనే వుంటాయి. సాగి పోతున్న జీవితం ఎక్కడో ఒక చోట ఆగిపోతుంది!

గులాబీ తోట ముళ్ల బాట!

ఈనాటి వనితాలోకం



ఏ. రేవతీ ప్రసాద్.

కాలేజీ జీవితం జీవితంలోనే ఒక అందమైన ఘట్టం! ఎంతో హాయిగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా ప్రతిరోజూ అందమైన ఊహలతో, జీవితమే ఒక గులాబి తోట అనే భ్రమలో పడి వెళ్ళిరావడంలోని థ్రిల్ ప్రతి కాలేజీ విద్యార్థికి అనుభవమే.

విద్యార్థి లేక విద్యార్థిని ఒక్కసారిగా డిగ్రీ పుచ్చుకుని బయటపడగానే జీవితం గులాబితోట కాదు ముళ్ళబాట అని తెలుసుకుంటుంది. కానీ తెలుసుకుని ప్రయోజనం శూన్యం.

ఈనాటి కాలంలో డిగ్రీ అనేది కనీసపు అర్హత అనేది అందరికీ తెలుసు. అందుకే ఈనాడు గ్రాడ్యుయేట్లు కోకొల్లలు. ఏ ఉద్యోగానికైనా డిగ్రీ అడుగుతున్నారు. ఒక డిగ్రీ ఉండగానే సరిపోదని కాలేజీలో ఒడివేవ్వాడే గ్రహించి చాలామంది టైపు, షార్టుహాండు మొదలైన టెక్నికల్ కోర్సులలో కూడా చేరి డిగ్రీతో పాటే అవీ కంప్లీట్ చేస్తున్నారు.

తాము ఎంతో వ్యయప్రయాసలకోర్చి, కాలాన్ని వెచ్చించి సంపాదించిన డిగ్రీని, టెక్నికల్ సర్టిఫికెట్సుని తీసుకుని ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజికి వెళ్ళి, ఉద్యోగం వెంటనే యిచ్చేస్తారన్న కొండంత ఆశతో రిజిస్టరు చేయించుకుంటారు.

ప్రతిరోజూ పోస్టుమన్ "కాల్ లెటర్" తెస్తాడని ఎదురు చూస్తారు. కానీ కాల్ లెటర్ కాదు కదా కనీసం మొహమైనా చూడకుండా వెళ్ళిపోతాడు పోస్టుమాన్. అంటే ఈ జన్మలో రిజిస్టరు చేస్తే వచ్చేజన్మకి వస్తుందని తృప్తిపడాలన్న మాట!!

ఇంకా ఆశ వదలనివాళ్ళు ప్రతిరోజూ పేపరులోని "వాంటెడ్ కాలమ్సు" చూసి అప్లై చేస్తుంటారు. పోస్టలు ఆర్డర్సు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు మొదలైన హంగామాతో అంతా కలిపి పదిరూపాయిలకి తేలుతుంది. ఇంతా పంపినందుకు వాళ్ళు ఏ మాత్రం నిరాశపరచకుండా ఇంటర్వ్యూకి పిలిచి పంపిస్తారు—తాము ముందే ఎన్నిక చేసుకున్న అభ్యర్థికి ఆ సీటు కేటాయిస్తారు. అంత మాత్రానికి వాంటెడు కాలమ్సు ప్రకటింపడం ఎందుకూ? మళ్ళీ నిరాశ పరచడం ఎందుకు? బహుశా వళ్ళ ఏ గమ ఎందుకూ పనికి రానివి అని నిరూపించడానికేమో?

పోనీ ఏదైనా ట్యూషన్సు చెప్పుకుని సంపాదిద్దామంటే ఈ కాలంలో ట్యూషన్లకి ఎసరుపెస్తాయి. ఈనాటి విద్యావిధానానికి సరిపోయే స్కూలు ఫీజులు కట్టి, యూనిఫారమ్సు కుట్టించి, పుస్తకాలు కొనివ్వడానికే తల్లప్రాణం తోకకి వస్తోంది. మరి అటువంటప్పుడు ట్యూషన్సు కూడా చెప్పించగలిగే నేటి మధ్య తరగతి కుటుంబకుడు. కాబట్టి ఆ ఆశకి పుల్‌స్టాప్.

ఈ మధ్య రిజర్వేషన్సు ఎక్కువైపోయేయి. షెడ్యూల్డు కులాల కంటేకూడా ఆర్థికంగా అధోగతిలో వున్న ఉన్నత "తరగతుల" వారికి ఉద్యోగాలెందుకు అని వారిని అస్సలు ముందుకి రానీయడం లేదు. మనది పేరుకి మాత్రమే 'సెక్యులర్ స్టేట్' ఆచరణలో మాత్రం కాదు అన్న అనుమానం బాధ పెడుతున్నది.

పోనీ ఏదైనా కుటీర పరిశ్రమ స్థాపించి కొంత లాభాలు పొందుదామంటే పెట్టుబడి ఎక్కడినుండి వస్తుంది? పెట్టుబడి పెట్టే స్తోమతు వుంటే అస్సలు ఉద్యోగమెందుకు? సరే ఏదైనా బ్యాంకు ఋణ సహాయం చేస్తుందంటే ఏ ఆస్తిని చూపించి వారికి నమ్మకం కలిగించి ఋణాన్ని పొందాలి. ఏ పెద్దమనిషి ద్వారానో ఋణాన్ని సంపాదించుదాం అనుకుంటే సామాన్యులకి ఏ పెద్దమనుషులు తెలుస్తారు?

కాబట్టి నేటి వనిత క్వాలిఫికేషన్లు ఏవరేజ్‌గా చూస్తే అది "ఉన్నత వంశం, డిగ్రీ చదువు, ఉద్యోగం లేకపోవడం, ట్యూషన్సు దొరక్కపోవడం, పెట్టుబడి లేకపోవడం, ఇంకా చెప్పాలంటే ఉన్నదంతా విద్యలకి ఖర్చుపెట్టడం వలన కట్నానికి డబ్బులేకపోవడంవలన పెళ్ళి కాకపోవడం"—యిదీ...

ఇవన్నీ పరిశీలిస్తే ఆధునిక వనితకి "కాలేజీ గులాబితోట—జీవితం ముళ్ళబాట" అంటే సబబే కదూ—ఇంట్లో వుండలేక, బయటికి వెళ్ళలేక అలమటించిపోయే ఈనాటి వనిత జీవితానికి పరిష్కారమేమిటి?



నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం"

ఒక్క కాంప్లాన్

మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.

ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తికోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్ళలో ఉన్నాయి.

గుర్తుంచుకోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!



సంపూర్ణ పానీయం

కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC-38-234 TEL

అదీ-ఇదీ-అన్నీ

'నెఫ్జా' నాటక కళాపరిషత్తు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యాన, 1979 జనవరి రెండవ వారంలో "నెఫ్జా" నాటక కళాపరిషత్తు పదిహేనవ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో, నెల్లూరు టౌన్‌హాలులో నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు రాష్ట్ర స్థాయిలో జరుపబడతాయి. ప్రవాసాంధ్రులు కైతము ఈ పోటీలలో పాల్గొనవచ్చును. సినిమా నిర్మాతల, దర్శకుల, నటీనటుల యితర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడును దరఖాస్తులు నవంబరు 7 తేదిలోగా చేరవలెను అని కార్యదర్శి, "నెఫ్జా" నాటక కళాపరిషత్తు, నెల్లూరు-1 నుంచి తెలుపుతున్నారు.

తుంగభద్ర తరంగాలు

కర్నూలు జిల్లా రచయితల సహకార సంఘం వారు ప్రచురించిన ఈ కథా సంకలనంలో కె.ఎస్.ఎస్. రాజు, చెరుకూరి కమలామణి, పద్మనాభాచార్లు, శివరామశర్మ, చక్కిలం విజయలక్ష్మి, యామినీ సరస్వతి, గౌరీశ్వరప్ప, నారపరాజు వేణుగోపాలరావు, శిష్ట్లా కృష్ణమూర్తి, గిరిరమణారావు, వెంకటేశ్వరరావు, గంగాపురం సీతారామశర్మ, రోశయ్య, చవాన్ సుదర్శనరావు, సముద్రవు శ్రీ మహావిష్ణు, వసంత, జనార్ధనరావు గార్ల కథలు మొత్తం పదిహేడు ఉన్నాయి. 204 పేజీలుగల ఈ పుస్తకం వెల ఎనిమిది రూపాయలు. ప్రతులకు : కర్నూలు జిల్లా రచయితల సహకార ప్రచురణసంఘం, కర్నూలు.

సాహితీ సుధాలహరి


వ్యాస సంపుటము రచన : శ్రీ గుత్తికొండ సీతారామయ్య. 78 పేజీలు, వెల 6 రూపాయలు. ప్రతులకు రచయిత పేర రిటైర్డ్ తెలుగు పండిట్, కొల్లూరు, తెనాలితాలూకా, గుంటూరు జిల్లాకు వ్రాయాలి.

విఘ్నరాజ శతకము


పద్యకృతి రచన : శ్రీ కోనంగి సిద్ధేశ్వర ప్రసాద్, 40 పేజీలు, వెల రూపాయిన్నర ప్రతులకు : శ్రీ కోనంగి శివగురు సిద్ధేంద్రం, మెయిన్ బజారు, రైల్వేకోడూరు. కడపజిల్లా.

గురుయామళం

శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీపరమహంస పరివ్రాజకాచార్య శ్రీ దక్షిణామూర్తిస్వామి విరచిత "గురుయామళం" మా కార్యాలయం చేరినది. 22 పేజీలు గల ఈ పుస్తకం వెల తెలియదు. ప్రతులకు : శ్రీశ్రీశ్రీ స్వామి అవ్యక్తానంద మహరాజ్, పీఠాధిపతి, లలితాశ్రమము, లలితానగరం, విశాఖపట్నం-530 016. ★



Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street. Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna


విజయ మాధవి పిక్చర్స్
దాసరి నారాయణరావు
కటకటాల
రుద్రయ్య
నిర్మాత: వడ్డే శోభనాద్రి
నిర్వహణ: వడ్డే రమేష్
అన్నపూర్ణ
ANNAPURNA